
# ఐక్య ఉపాధ్యాయ

UTF

సంపుటి 3 ★ సంచిక 3 మార్చి 1977




## టార్గెట్ల బెదిరింపు

'పెరిగి తీరాలి మరో పది శాతం
ఫలితా
లేకపోతే ఎదురవుతాయి
దుష్ఫలితా
చేరి తీరాలి ఖచ్చితంగా టార్గెట్
లేకపోతే నిలువునా మీ ఇంక్రిమె
క

ఇవేం బెదిరింపులు ?
ఇవేం అదిలింపులు ?

— సింగి నీళ్ళాడకుంటే
సింగడిదా
పసిగాయలు నెగ్గకుంటే
పంతుళ్ళపైనా

రూ. 1

ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక
The Largest ... Edu... Montely

# సంపాదకు లేఖలు

## ఎయిడెడ్ టీచర్ల దుస్థితి

YATT... ...య రంగంలో చీల్చి పాలించే పద్ధతి వివిధ మేనేజిమెంట్ల క్రింద పరిపాలన సాగించటం, ఎన్ని సోషలిజం కబుర్లు చెప్పినా ఇప్పటికీ కొనసాగుతూనే వుంది. జి. ఓ. లూ, లీవు రూల్సూ అమలు జరుపుటలో కూడ విపరీత విచక్షణ, పక్షపాతదృష్టి, సవతి తల్లి ప్రేమ అమలులో వున్నది.

ఎయిడెడ్ టీచర్లు ఒకటికక్కర్లేదా?

ఒక ప్రక్క ప్రభుత్వ, పంచాయతీరాజ్ మేనేజిమెంట క్రింద పనిచేసే వారికి ప్రతినెల జీతాలకు ఎలాట్మెంట్స్ రిలీజ్ చేయటం, మరో ప్రక్క ఎయిడెడ్ మేనేజిమెంట్లో పనిచేసేవారికి నెలలకు నెలలు జీతాలివ్వకపోవటం, ఏమిటీ దారుణం? వాళ్ళు మాత్రం జీతపురాళ్ళమీద ఆధారపడిన టీచర్లుకాదా? రోజు రోజుకీ చుక్కలంటుతున్న ధరలతో సతమతమౌతూ కుటుంబాల్ని పోషించుకోనక్కరలేదా? ఇప్పటికి మూడు నెలలనుండి ఆ టీచర్లకు జీతాలు లేవు. గ్రాంట్స్ రిలీజ్ అయ్యే లక్షణాలే కన్పించటంలేదు అధికారుల్నడిగితే ఆకుకు అందని పోకకు పొందని జవాబులు చెప్పటం తప్ప పొట్టగడిచేమార్గం చూపటంలేదు.

సంవత్సరానికి సరిపోవు బడ్జట్ ఒకేసారి కేటాయిస్తున్నప్పుడు కొందరు నెలకు బడ్జట్ కొరవడిందని చెప్పటం, ఆ కారణంగా 3 నెలలకుండి జీతాలు బట్వాడా కాకపోవటం, బడుగు బడి పంతుళ్ళ ప్రాణాలతో చెలగాటాలాడటం నేడు జరుగుతున్నది.

**జి. ఓ. లు అమలుజరుగు తీరు**

జి. ఓ. లు అమలుజరుపుటలోకూడ ఇట్టి విచక్షణే సాగుతున్నది. 1044 జి. ఓ. 1-11-58నాడు జరిగిన పే ఫిక్సేషన్లో ఎయిడెడ్ ఉపాధ్యాయులు 2 ఇంక్రిమెంట్లు నష్టపడ్డారు. పై జి. ఓ. మేరకు 59 వరకు ఎయిడెడ్ సర్వీసులోవుండి ఆ తర్వాత సమితి పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఫిక్సేషన్ చేసి 68 ఏప్రియల్నుండి నేటివరకు ఎరియర్సు యిచ్చారు. 68 కి పూర్వం ఎరియర్స్ ప్రపోజల్స్ రికమెండ్ చేయబడి డైరెక్టర్గారికి పంపబడ్డాయి ఎయిడెడ్ వారికి అదీ లేదు.

కుటుంబ సంక్షేమనిధి స్కీము

కుటుంబ సంక్షేమనిధి స్కీము పంచాయతీరాజ్లో పనిచేసే వారికి అమలుజరుపబడుతున్నది. పదివేల రక్షణనిధి వారి కందు...ది. కాని సాటి విద్యాశాఖలో పనిచేయు ఎయిడెడ్ టీచర్లకు మాత్రం యీ స్కీము ఇంతవరకు వర్తింపచేయలేదు. ఆందోళన చేయగా ప్రస్తుతం కమిటీపేరుతో బాగోతం నడుస్తున్నది.

హెచ్. ఆర్. ఎ.

పట్టణాల్లో (విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం, వరంగల్లు) నివసించు మునిసిపల్ టీచర్లకు 15 శాతం ఇంటి అద్దె లభిస్తూ వుండగా, ఎయిడెడ్ టీచర్లకుమాత్రం రు. 320 బేసిక్ లోపువారికి 7½ శాతం ఇంటిఅద్దె లభిస్తున్నది. రు. 320 దాటిన వారికి అదీలేదు. ప... ...ల్పులో ఎక్కువమంది రు. 320 బేసిక్ పే దాటనివారే. ఒకే పట్టణంలో నివసించేవారికి ఇలా విచక్షణ చూపడం పరమ దారుణంగావుంది.

విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తి పెంపుదల

పులిమీద పుట్రలా ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిపెంచుతూ 1:40 జి. ఓ. జారీ అయింది. ఒకప్రక్క మంత్రివర్యులు దాని వల్ల ఎవరికీ రిట్రెంచ్మెంట్ ఉండదనీ, నిరుద్యోగం ఉండదనీ, ఆర్థిక ఇబ్బందులుండవనీ హామీలిచ్చినా ఆచరణలో మాత్రం ఎయిడెడ్ పాఠశాలల్లో 68 జనవరి, ఫిబ్రవరి నెలలకు పై జి.ఓ. మేరకు హాజరు లేదని ఇచ్చిన జీతాలు రికవరీ చేసే ప్రయత్నాలు కూడా కొనసాగటం మరింత ఆందోళనకరంగా ఉన్నది.

కాన ఎయిడెడ్ టీచర్లను ఆందోళనలో ముంచుతున్న పై సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని, దానికి ఉపాధ్యాయ ఐక్య ఉద్యమం తీవ్ర యత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. గోపాలరాజు,
...పల్లి, గుంటూరుజిల్లా యు. టి. యఫ్.

---

## ప్రధాన సవరణ

ఈ సంచిక 18 వ పేజీ మొదటి కాలం, చివరి రెండు పంక్తులు యీ క్రింది విధంగా చదువుకోవాలి.

'సిద్ధాంతాలనే తుంగలోతొక్కి అరాచక చర్యలు చేపట్టిన సింగరాజు ఫెడరేషన్కు రాజీనామా ఇచ్చి, యు. టి. యఫ్. ప్రాథమిక సభ్యత్వం స్వీకరిస్తున్నాము.'

---

## స్కూళ్ళ డెప్యూటీ ఇనస్పెక్టరా? లేక పోటీ సంఘాల స్థాపకుడా?

సామర్లకోట సమితి రేంజి డెప్యూటీ ఇనస్పెక్టర్ శ్రీ జి. యన్. ప్రకాశరావుగారి చర్యలు శ్రుతిమించి రాగానపడుతున్నవి. యు.టి.యఫ్. సమితిశాఖ తన జేబుసంస్థగా లేదని, ఉపాధ్యాయ సమస్యలపై ప్రధానపాత్ర వహిస్తున్నదని, తన ఏజెంటు లెవ్వరికి సమన్వయ సమావేశాల్లో స్థానంలేకుండా పోతున్నదని, యుటిఎఫ్ ను దెబ్బతీయాలనే కక్షతో స్వయంగా ఏ రాష్ట్రసంఘానికీ సంబంధంలేని సమితిసంఘాన్ని స్థాపిస్తానని, సమస్యల్ని తానే పరిష్కరిస్తానని టి. ఎ. సెంటర్లలో యు. టి. యఫ్. పై దుష్ప్రచారం సాగిస్తూ తాను ఒక డిపార్టుమెంట్ అధికారిననే విషయం మరిచి అనవసర విషయాలలో జోక్యం కలుగజేసుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. తన సంఘంలో చేరమని సెంటర్లకు స్వయంగావెళ్ళి టీచర్లను నిర్బంధిస్తున్నారు. మరియు తనకు డైరెక్టరేట్ నుండి క్రిందివరకు పలుకుబడి కలదని, తనను ఎవ్వరూ ఏమీ చేయలేరని ఉపాధ్యాయుల్లో వర్గాలు సృష్టిస్తూ, ముఠాలు కూడ గట్టటం జరుగుతున్నది. కాన ఒక డిపార్టుమెంట్ అధికారి అయివుండి, వృత్తి సంఘాలలో బాహాటంగా జోక్యం కలుగజేసుకొంటూ తన అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్న యీ అధికారిపై బహిరంగ విచారణ జరుపవలసిందిగాను, దానికి తగుచర్యలు తీసుకోవలసిందిగా శ్రీ జిల్లావిద్యాశాఖాధికారిగార్ని కోరుతున్నాను.

వి. వి. సూర్యనారాయణరాజు,
ప్రధానకార్యదర్శి, సామర్లకోట సమితి యు.టి.యఫ్ శాఖ

IKYAUPADHYAYA | Regd No. H/VJ - 69

IKYA UPADHYAYA
Life Subscription 116-00
Yearly " 10-00
Single Copy 1-00
Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2.

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం :
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
గోదూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 3 | మార్చి 1977 | సంచిక 3

# ఎయిడెడ్ సిబ్బంది యెడ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

ఏ మేనేజిమెంటులో పనిచేస్తున్నా అందరూ ఉపాధ్యాయులే అందరూ జీవితాల్ని దొర్లింపవలసినవాళ్ళే. అందరూ కుటుంబాల్ని పోషించుకోవలసిన వాళ్ళే. వారందరి సంక్షేమంపైననే విద్యాభివృద్ధి ఆధారపడి ఉంది. కాని మన రాష్ట్రంలో తద్వ్యతిరేకంగా నడుస్తున్నది. ఒకే విద్యా వ్యవస్థలో ఎన్నో అంతరాలు.... మరెన్నో దొంతరులు! ఒకరికి అన్నం....మరొకరికి సున్నం. ప్రభుత్వోద్యోగులకున్న జి. ఓ. లు స్థానిక సంస్థలకు వర్తింపవు. వారికి వర్తించేవి ఎయిడెడ్ వారికి వర్తింపవు. అందరికీ వర్తించేవి ఉపాధ్యాయులకు వర్తింపవు. ఇదీ నడుస్తున ఉపాధ్యాయుల సంక్షేమపు బాట! పక్షపాత దృష్టితో గూడిన సవతి తల్లి ప్రేమ ఆట! జీవితాలతో చెలగాట్లాట!

ఎయిడెడ్ టీచర్లకు క్షణం క్షణం సమస్యలే! అడుగడుగునా ఆటంకాలే! జీతాలు ఏ తేదీకి వస్తాయో తెలియదు. ఏ తేదీకో కాదు....ఎన్ని నెలలకు వస్తాయో కూడా తెలియదు. మిన్నంటే ధరల్లో....ఆలుబిడ్డల్ని పోషించుకోవాల్సిన స్థితిలో....చదువు సంధ్యలు చెప్పించుకోవాల్సిన అవస్థలో డిశంబరునుండి యీనాటి వరకు జీతాలులేవు. తెనాలి, పెనుగొండల్లో గల కొందరు ఎయిడెడ్ టీచర్లకు 15 నెలలుగా జీతాలులేవు.

జీతాలొక్కటే కాదు....ఎన్నో ఇతరోద్యోగులకున్న సౌకర్యాలు ఎయిడెడ్ ఉద్యోగులకు లుప్తమౌతున్నాయి. పట్టణాలలో ప్రభుత్వోద్యోగు లనుభవిస్తున్న ఇంటి అద్దె అలవెన్సులు $7\frac{1}{2}$, 15 శాతం వీరికి అమలు జరుపబడటంలేదు. గుంటూరు, విజయవాడ మొదలగు పట్టణాలలో ఒక మునిసిపల్ టీచర్ పొందుతున్న 15 శాతం ఇంటిఅద్దె ప్రక్కనే నివసిస్తున్న ఎయిడెడ్ ఉపాధ్యాయుడు పొందటంలేదు. ఈ తేడా నెలకు రు. 75 ల నుంచి రు. 125 దాకా ఉంది.

ఇక కుటుంబ సంక్షేమ పథకం ఎయిడెడ్ వారికి తప్ప అందరికీ అమలు జరిపేరు. పెరిగిన డి. ఏ. లు అందరికీ అందిన ప్రాతి తక్షణంగాని వీరికి అంతలేదు. ప్రభుత్వం స్వాధీనం చేసు

## సంపాదకీయం

కొన్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 1958 నుండి జరుగవలసిన రీఫిక్సేషన్ చేశారుదప్ప, ఇతరఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఈనాటికీ వర్తింపజేయలేదు. మెడికల్ అలవెన్సులు, శలవు సౌకర్యాలు, విద్యా అలవెన్సులు వీరికి గగన కుసుమాలైనవి.

ఇక ఎయిడెడ్ నాన్ టీచింగ్ స్టాఫ్ సంగతి చెప్పనే అక్కరలేదు. వారికి ఇంతవరకు మెర్జర్ స్కేళ్ళులేవు. కుటుంబ సంక్షేమ పథకం, ఇతర సౌకర్యాలు వర్తింపజేయలేదు. పైగా అందరితోపాటు ఎన్నోసార్లు నూతన వేతనాలు అమలు జరుపబడిన వీరికి యీనాడు కమిటీని వేయవలసిన దుర్గతి పట్టింది.

ఈ దీనస్థితి యిలా వుంటే....ఆ వచ్చే జీతాలయినా ఓ పద్ధతి ప్రకారం వస్తాయా అంటే అదీలేదు. మేనేజర్ల దయాదాక్షిణ్యాలపైననే వారి జీతాలు, జీవితాలు ఆధారపడి వున్న పరిస్థితి ప్రభుత్వానికి వివరించగా, చెక్కులద్వారా జీతాలు అందజేస్తానన్న ప్రభుత్వం, ఎందుకు....ఎవరి ప్రయోజనాలకు ఆ నిర్ణయాన్ని దాచిపెట్టిందో దురూహ్యం.

ప్రభుత్వం వెంటనే తన యీ అస్తవ్యస్త విధానాలను ఆపుచేయాలని, ఎయిడెడ్ వారికి రెగ్యులర్‌గా జీతాలు చెల్లించాలని, అందరు ఉద్యోగులకు అన్నిహక్కులు సమానంగా వర్తింపజేయాలని, నాన్ ఎయిడెడ్ పాఠశాలల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అంతవరకు చెక్కులద్వారా జీతాలు చెల్లించాలని యీ సందర్భంలో డిమెండ్ చేస్తున్నాం. ఎయిడెడ్ సిబ్బంది న్యాయమైన కోర్కెలకు అండగా రాష్ట్రంలోని ఉపాధ్యాయవర్గమంతా నిలబడి [illegible]

# ఆంధ్రప్రదేశ్‌లో యు. టి. యఫ్. జైత్రయాత్ర

## 77 మార్చి 5, 6 తేదీల్లో విజయవాడలో జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశాలు విజయవాడలో 77 మార్చి 5, 6 తేదీల్లో శ్రీ నాదెళ్ళ సీతారామాచారిగారి అధ్యక్షతన ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగినయ్. మొదట శ్రీ జి. లక్ష్మయ్యగారు రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ అకాల మరణానికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పిదప శ్రీ ఎ. వెంకటస్వామి (ప్రధాన కార్యదర్శి) సంఘ కార్యకలాపాల నివేదిక ప్రవేశపెడుతూ 'యు. టి. యఫ్. 17 జిల్లాలలో 20 వేల సభ్యత్వంతో అప్రతిహతంగా పురోగమిస్తున్నదనీ, రంగంటల బిడిపినాల తగ్గింపుకు విద్యాగోష్ఠులద్వారా, జె. సి. టి. ఎ. కార్యక్రమాల్ని అమలుపరచటంద్వారా, ప్రభుత్వానికి 600 టెలిగ్రాములు 50 వేల కార్డులు తన శాఖలద్వారా పంపి సమస్యా పరిష్కార కృషిలో ముందుందనీ, రాయబారాలు జరుపుతూ, సర్క్యులర్లు కరపత్రాలద్వారా ఉపాధ్యాయుల్లో చైతన్యాన్ని, కర్తవ్య నిష్ఠను పెంపొందింపజేస్తూ, పోరాటశక్తిగా పురోగమిస్తున్న వివరాల్ని సభకు అందించారు. ఆర్థిక నివేదికల్నికూడా ప్రవేశపెట్టేరు.

తరువాత శ్రీ మైనేని వెంకటరత్నం (ప్రధాన సంపాదకుడు) పత్రికా నివేదిక ప్రవేశపెడుతూ 'ఐక్యోద్యమ నిర్మాణానికి చోదక శక్తిగా, ఉపాధ్యాయ సంక్షేమానికీ వృత్తి భద్రతకూ హక్కుల సాధనకూ ఆత్మగౌరవం నిలబెట్టుకోటానికీ అచంచలంగా నిలబడి పత్రిక పేరిత ఉపాధ్యాయుల మన్ననల్ని పొందిందనీ, ఉద్యమాశయాల కనుగుణంగా వివిధ శీర్షికలు నిర్వహించి చైతన్య స్ఫోరకంగా గణనీయ కృషి సాగించిందనీ, ఫలితంగా జీవిత చందాలు ఇబ్బడి ముబ్బడి అయినవనీ, ఆంధ్రప్రదేశ్‌లో గల విద్యా వైజ్ఞానిక పత్రికల్లో అత్యధిక ప్రచారం కలదిగా వర్ధిల్లుతున్నదనీ, అపారంగా పాఠకుల ఆదరాభిమానాల్ని పొందుతున్నదనీ' అన్నారు.

పిదప శ్రీయుతులు పి. బి. ముత్తారావు, వి. సూర్యనారాయణరాజు, వి. శ్రీరామమూర్తి, యం. ఏసురత్నం, టి. అంజిరెడ్డి, డి. రామిరెడ్డి, టి. కొండాచారి, సి. మహదేవరెడ్డి, జి. లక్ష్మయ్య, కె. భద్రయ్య, పి. సత్యనారాయణ, యం. నరహరి ప్రాంతీయ నివేదికలు ప్రవేశపెట్టేరు.

చర్చలలో శ్రీయుతులు పి. జానకిరాం, యన్. వి. బసవయ్య, యం. కోటయ్య, యం. పోతురాజు, వి. యల్. నరసింహారావు, పి. కృష్ణమూర్తి, యం. రామన్న, వై. యల్. నారాయణ, కె. చిన్నారావు, కోటేశ్వరరావు, పి. సత్యనారాయణ రాజు, కె. తిరుపాలు, ఎ. సుబ్బారావు, పి. శ్రీరాములు, పాల్గొని ఉద్యమాభివృద్ధికి తగు సూచనలు చేశారు. చర్చానంతరం నివేదికలు, జమాఖర్చులు ఆమోదింపబడ్డాయి.

నిర్మాణం, ఉద్యమ క్లాసుల పై శ్రీ డి. రామిరెడ్డి నివేదిక ప్రవేశపెడుతూ సరియైన నిర్మాణమే ఉద్యమాభివృద్ధికి తోడ్పడుతుందనీ, వేసవి శలవుల్లో ఉద్యమ క్లాసులు నిర్వహించి కార్యకర్తల చైతన్యాన్ని వృద్ధి చేయాలని ఉద్బోధించారు. దానితో మొదటిరోజు సమావేశం ముగిసింది.

రెండవరోజు శ్రీ కె. నారాయణరావు అధ్యక్షతన సభ ప్రారంభమయింది. వారు తమ తొలిపలుకుల్లో 5-3-77న హైదరాబాద్‌లో జరిగిన జె సి టి.ఎ. సమావేశవివరాల్ని, భవిష్యత్ కార్యక్రమాన్ని నివేదికరూపంలో సభకు అందించారు. ఆ చర్చల్లో దాదాపు 20 మంది పాల్గొని ఐక్యోద్యమ నిర్మాణంలో తమ అనుభవాల్ని దాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరాన్ని వివరించారు. సమస్యా పరిష్కారానికి వివిధ ఆందోళనా కార్యక్రమాల్ని సూచించారు.

పిదప శ్రీ జి. లక్ష్మయ్యగారు యీ క్రింది తీర్మానాలు ప్రవేశపెట్టగా చర్చానంతరం అవి ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

1) అనేకమంది నిరపరాధులు అక్రమంగా కంపల్సరి రిటైర్‌మెంట్‌కు గురిఅయ్యారు. వెంటనే వారందరికీ ఉద్యోగాలివ్వాలి. 2) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 76 డిశంబరునుండి యీనాటికి జీతాలులేవు. వారికి వెంటనే జీతాలు చెల్లించాలి. 3) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఇంటి అద్దె, కుటుంబ సంక్షేమ పథకం 1044కు చెందిన రీఫిక్సేషన్, ఎయిడెడ్ నాన్ టీచింగ్ స్టేఫ్‌కు మెర్జ్‌డ్ స్కేళ్ళు వెంటనే అమలుపరచాలి. 4) అన్‌క్వాలిఫైడ్ ఉపాధ్యాయుల కంటిన్యూ ఉత్తర్వులు వెంటనే యిస్తూ, వారికి ట్రయినింగ్ అవకాశాలు వెంటనే కల్పించాలి. 5) 7, 10 తరగతుల పబ్లిక్ పరీక్షల్లో టార్గెట్స్ ఫిక్స్‌చేసి, అంతకు తగిన ఉపాధ్యాయుల్ని శిక్షిస్తామనటం దారుణం. పరీక్షా ఫలితాలకు ఉపాధ్యాయ లొక్కరినే బాధ్యులుగా చేయటం మరింత అన్యాయం. ఇది విద్యారంగంలో అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుందిగాన వెంటనే ఆ బెదరింపు ఉత్తర్వుల్ని రద్దుచేయాలి. 6) ప్రభుత్వోద్యోగులకుగల సరెండర్‌లీవు, విద్యా అలవెన్సు, పెన్షన్ సౌకర్యాలు మొ॥ అనేకం అందరు ఉపాధ్యాయులకు వర్తింపజేయాలి. 7) అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు సెలక్షన్‌గ్రేడ్ సౌకర్యం కల్పించి, 1976 సం॥ పోస్టులు వెంటనే రిలీజ్‌చేయాలి. 8) ఆర్ట్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులకు 10వ తరగతి పరీక్ష కావాలనే నిబంధన వెంటనే తొలగించాలి. 9) 1968 పూర్వపు ఎరియర్స్ వెంటనే చెల్లించాలి. 10) కంపల్సరీ డిపాజిట్ చట్టం వెంటనే రద్దుచేసి మొత్తంసొమ్ము ఉద్యోగులకివ్వాలి. 11) ఉపాధ్యాయులు స్వగ్రామాలలో పనిచేయరాదనే నిబంధన వెంటనే రద్దుచేయాలి. 12) జూనియర్ కాలేజీ అధ్యాపకులసర్వీసు వెంటనే క్రమబద్ధంచేయాలి. 5 సం॥లు, ఆపైన సర్వీసు వున్నవారికి రివైజ్డ్‌స్కేలు 700-1600 వర్తింపజేయాలి. అంతకు తక్కువ సర్వీసుగలవారికి 530-1050 స్కేలు అమలుపరిచి ఇంతకుముందు పేకమిషన్లు చేసిన అన్యాయాల్ని సరిదిద్దాలి. డిగ్రీ కాలేజీ లెక్చరర్‌గా ప్రమోట్‌చేయటానికి టీచింగ్ ప్రొఫెషన్‌లోవున్న జూనియర్ లెక్చరర్‌కు ముందు ప్రిఫరెన్స్ యివ్వాలి. జూనియర్ కాలేజీల్ని యు.జి.సి. పరిధిలోకి చేర్చాలి. 13) హైస్కూల్ తరగతులను జూనియర్ కాలేజీల నుండి విడదీసి 6వ తరగతినుండి అన్ని తరగతులకు చెందిన సెకండరీ స్టేజినంతటినీ వెంటనే ప్రభుత్వ సర్వీసులోనికి విలీనం చేసుకోవాలి. 14) కొన్ని ఉద్యోగసంఘాల కార్యకర్తలకు కలిగించిన డెప్యుటేషన్, శలవులు, బదిలీల సౌకర్యం అన్ని సంఘాల కార్యకర్తలకు కలిగించాలి. 15) డి.ఎ. మెర్జ్‌డ్ స్కేళ్ళలోని అసంబద్ధాల్ని వెంటనే తొలగించాలి. (మిగతా 4వ పేజీలో)

# కథలు గేయాలు!

సీరియ(స్)ల్ కథలు

## (గుణ)పాఠాలు!

'రత్నం'

అది నేను హైస్కూల్లో చేరిన కొత్త.

ఆరోగ్యాన్ని గురించిన సైన్స్ పాఠం చెప్పేరు పంతులుగారు.

'శుభ్రమైన గాలి పీల్చాలట! ఇంటిచుట్టూ మురుగూ, చెత్తకుప్పలూ లేకుండా చూసుకోవాలట! రోజూ పాలు తాగాలట! గుడ్లూ, మాంసమూ, కూరలూ తినాలట!'

—అయితేనే ఆరోగ్యం బాగుపడుతుందట!

ఆరోగ్యాన్నిబట్టే గ్రహణ శక్తి పెరుగుతుందట!

పాఠం బాగానే ఉంది....కాని అనుభవమో?

మా స్కూలు రోడ్డుపక్కనే ఉంది. బస్సులూ లారీలు వెళ్ళినపుడల్లా ఆ దుమ్మంతా మా ముక్కుల్లోనే ఉంటుంది. మాలో చాలామంది ఇళ్ళు ఇరుకువి. మురుగుకాల్వల దుర్వాసనలో కుళ్ళులో మా గుడిసెలు తేలుతుంటాయి. ఎప్పుడూ దోమల సంగీతమే. ఈగల ముసుర్లే.

ఇక తిండి సంగతి. గమ్మత్తుకి ఓరోజు టిఫెన్లలోఅన్నాలు తినేప్పుడు తోటివాళ్ళని పరీక్షగా చూశాను.

ఎక్కువమందివి కారప్పిడసలు!

మజ్జిగ నీళ్ళుకూడా లేవు!

స్కూలుముందు చెట్టుకింద బఠానీలూ, వేరుసెనక్కాయలూ అమ్మే అమ్మి దగ్గర బిక్కు బిక్కుమంటూ ఆకలిగా చూస్తూ నిలబడి ఉన్నారు ఈరాసామీ, ఏసోబూ.

'మీరు తెచ్చుకోలేదా అన్నం?' అడిగేను వాళ్ళని.

'అన్నమా? ఓ పూట దొరికితే చాలు!' అన్నారు అదోలా ముఖంపెట్టి.

కొందరికి అన్నం లేదు.

మరి కొందరికి ఉత్త కారప్పిడసలు.

నూటికి....కోటికి ఎవరికో కూరా నారా.

—మరి యీ పిల్లలేనా ఆరోగ్యంగా ఉండేది?

వీళ్ళకేనా తెలివి అబ్బేది?

మరి పాఠానికీ జీవితానికీ సంబంధ మెక్కడ?

—ఇవీ నాకు తోచిన ప్రశ్నలు.

ఇప్పటికీ జవాబు రాని ప్రశ్నలు.

విచిత్రమేమిటంటే....బాలల దినోత్సవాల సమయంలో బల్లలు గుద్ది ఉపన్యాసాలిచ్చే పురానా పెద్దలకుకూడా ఆ సంగతి పట్టటంలేదు.

## క(ఖ)ర్మ భూమి

శ్రీ 'కవిరాజ్'

దిక్కు మొక్కులేని చరిత్రహీనులెందరో
ప్రతిరోజు, అసంఖ్యాకంగా
మట్టిలో కలిసిపోతుంటేనేంగాక,
సువర్ణాక్షరాల్లో లిఖించతగు
గత చరిత్ర యింకెంతో మిగిలివుంది మనదేశానికి.

కుల, మత, ప్రాంతీయ ప్రాతిపదికపై మాత్రమే
ప్రతి కార్యక్రమం జరుగుతుంటేనేం గాక
మన పవిత్ర దేశంలో,
మత ప్రమేయం మచ్చుకైనా లేని
మహోన్నత యేకైక మతరాహిత్య
రాజ్యం వర్ధిల్లుతోంది.

వున్నవాడు తిన్నది అరక్క, లేనివాడు
తినడానికి దొరక్క,
వ్యత్యాసాల విషవలయాల్లో
బక్కజనం తుక్కుతుక్కు అవుతుంటేనేం గాక
—సోషలిజం, సమానత్వం అనే
నినాదాల నాదాలు
మారుమూలల సహితం
మారుమ్రోగుతున్న దేశం మనదొక్కటే.

అన్ని స్థాయిల్లో అవినీతి అక్రమాలు,
దోపిడి దౌర్జన్యాలు, రకరకాల
రూపాల్లో అంటురోగంలా
వ్యాపించివుంటేనేం గాక
తరతరాలవరకు తరగని సంస్కృతి,
సంస్కారం నరనరాల జీర్ణించు
కున్న మహోన్నత జాతి మనది.

చేతల్లో చిన్న సత్కార్యంచేసి చూపించ
నప్పటికీ, ఘనతవహించిన
మన మహానేతలు,
మాటల్లో వేనవేల ఆదర్శాలు
గంటలతరబడి గ్రుక్కతిప్పుకోకుండ
వల్లెవేయగల ఘనాఘనత మనది!

అందుకే అందరికీ తిండి బట్ట దొరక్క
తల్లడిల్లిపోతుంటేనేంగాక,
క(ఖ)ర్మభూమి భారతంలో
జన్మించినందుకు గర్విస్తూ
జన్మంటూ వుంటే జన్మ జన్మలకూ
యిక్కడే జన్మించాలని కోరుకుంటున్నాను నేను!

---

అదీ నా విచారం!

నీతి: పెద్దలకు కావల్సింది ఉపన్యాసాలు తప్ప ఉపవాసాలు చేసే పిల్లలు గాదు!

# మనమూ- మన ఆరోగ్యం

## ఎపెండిసైటిస్

- డా॥ యమ్. రామారావు
ప్రజా వైద్యశాల, విజయవాడ.

'ఎపెండిసైటిస్' నే 24 గంటల కడుపునొప్పి అనికూడా అంటారు. ఎపెండిక్స్ చిన్న పేగూ పెద్ద పేగూ కలిసేచోట ఉంటుంది. ఇది సన్నగా ఒక అంగుళంనుంచి 3 అంగుళాలవరకు ఉంటుంది. శాఖాహారులైన జంతువుల్లో ఇది పెద్దదిగా ఉంటుంది. ఇది సెల్యులోజ్ అరగటానికి ఉపకరిస్తుంది. దీనిలోకి ప్రేగుల లోని పదార్థం చేరి గడ్డ కట్టటంవల్లగానీ, చిన్న చిన్న నులి పురుగులు చేరటంవల్లగానీ లేక బాక్టీరియా చేరటంవల్లగానీ ఈ నొప్పి ప్రారంభం కావచ్చు.

**వ్యాధి లక్షణాలు :** ఈ నొప్పి ముందుగా బొడ్డు చుట్టూతా వస్తుంది. నొప్పి వచ్చిన కొద్ది సేపట్లోనే ఒకటి లేక రెండు వాంతులుకూడా అవుతాయి. నొప్పి క్రమేణా హెచ్చుతుంది. కుడిప్రక్క డొక్కలోకి చేరుతుంది. జ్వరం 100°/F వరకూ ఉంటుంది. పొట్ట నొక్కి చూసినపుడు కుడిప్రక్క ఎపెండిక్స్ ఉండేచోట హెచ్చు నొప్పి ఉంటుంది. పొట్ట ఎడంపక్క నొక్కిన కుడిడొక్కలో నొప్పి హెచ్చుతుంది. రక్త పరీక్షచేస్తే రక్తంలో తెల్లకణాల సంఖ్య బాగా హెచ్చినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా Palymorphs అనే కణాల సంఖ్య బాగా పెరుగుతుంది.

**చికిత్స :** 24 గంటలలోపల రోగి డాక్టర్ దగ్గరకువస్తే, రోగ నిర్ణయంచేసి, ఆపరేషన్ ద్వారా ఎపెండిక్స్ తీసివేయటం ఉత్తమమైన పని.

24 గంటల్లో రోగి డాక్టరుదగ్గరకు రాలేకపోతే, లేక రోగ నిర్ధారణ జరగకపోతే ఎపెండిక్స్ చీముతో వుబ్బి పగిలిపోయే అవకాశం వుంది. అది ఎంత త్వరగా పగులుతుంది అన్నది జబ్బు తీవ్రతనుబట్టి ఈ చీము పేగుల్లోకి పోగుండా ఏదయినా అడ్డుపడటం Obstructive Type పైన ఆధారపడి వుంటుంది.

అలా జరగనప్పుడు 48 గంటల లోపల ఆపరేషన్ చేసే అవకాశంవుంటుంది. ఆపరేషన్ చేసే అవకాశంలేనప్పుడు మందులతోనే వైద్యం చేయవలసి వుంటుంది. కాని ఈ పద్ధతిలో రిస్కు హెచ్చు ఖర్చుకూడా హెచ్చు. రోగికి నోటిగుండా యేమీ ఇవ్వరాదు. రోజుకు 3 సీసాలయిన సెలైన్, గ్లూకోజు యివ్వవలసి వుంటుంది.

హెచ్చు మోతాదులో పెన్సిలిన్ ఇవ్వటంతోపాటు మరే దయినా Brod Spectrem Anntibiotic ఇవ్వవలసి వుంటుంది. Reverin, Acronycine, Terra mycin, Tetracycline మొదలైనవి.

(తీర్మానాలు....2 వ పేజీ తరువాయి)

16) అర్హతలుగల ఇన్ సర్వీసు టీచర్లను అప్‌గ్రేడ్ చేయటంద్వారా వెంటనే ప్రమోషన్ ఇవ్వాలి. 17) అదనపు అర్హతలు సంపాదించుకొన్న అధ్యాపకులకు క్రాస్ కేటగిరి పద్ధతిపై ప్రమోషన్లు ఇవ్వాలి. 18) నాన్ డి. యస్. సి. వారిని నియామకపు తేదీనుండి సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలి. 19) ప్రధానోపాధ్యాయులకు స్పెషన్ అలవెన్సులూ, ఉన్నతార్హతలు గలవారికి అదనపు ఇంక్రిమెంట్లు అమలు జరపాలి. 20) 1-11-56 కు పూర్వం నియామకం పొందిన వారికి, వారి నియామకపు తేదీనుండి ఆనాటి వారి విద్యార్హతలకు తగిన స్కేలులోనికి మార్చచేసి రీఫిక్సేషన్ చేయాలి. 21) బడిదినాలు, పనిగంటలు ప్రక్క రాష్ట్రాలలో వలె అన్ని పాఠశాలలకు సం॥నకు 200 రోజులు, వారానికి 5 రోజులు, రోజుకు 5 గం॥లుగా తగ్గిస్తూ వెంటనే ఉత్తర్వులివ్వాలి. 22) ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ప్రాథమిక దశలో 1:20, హైస్కూళ్ళలో 1:30 గా నిర్ణయించి ఇటీవల ఆ నిష్పత్తిని పెంచిన కారణంగా నిలుపుదల చేసిన ఉపాధ్యాయుల జీతాల్ని వెంటనే చెల్లించాలి.

---

## ఢిల్లీ కాన్ఫరెన్సుల పేరుతో మోసానికి గురయినవారు వివరాలు తెల్పండి!

ఇటీవల రాష్ట్రంలో ఉపాధ్యాయ యం. యల్. సి. ల పేరు ఉపయోగించుకొని, వారి లెటర్ హెడ్స్ సంపాదించి ఉపాధ్యాయులను మోసగించినట్లు రిపోర్టులు వచ్చాయి.

శాసనమండలి సభ్యులు శ్రీ పి. భుజంగరావుగారి పేరు ఉపయోగించుకొని చిత్తూరుజిల్లా, పీలేరు, ప్రభుత్వ జూనియర్ కాలేజి, ప్రిన్సిపాల్‌గారిని, నాపేరు ఉపయోగించుకొని రేణిగుంట, పి.యమ్.హెచ్. స్కూలు హెడ్మాస్టరుగారిని మోసగించి సొమ్ము కాజేసినట్లు తెలిసింది. 20-12-76న ఢిల్లీలో ఉపాధ్యాయ సభలున్నాయని, అందుకు డెలిగేట్సుగా మీ పేర్లు సూచించామని, రైల్వే టికెట్లు రిజర్వేషన్ చేయించాలని, యమ్. యల్. ఎ. క్వార్టర్ జవాను ప్రసాద్‌ను పంపుతున్నానని, అతనికి సదరు రిజర్వేషన్ సొమ్ము, ఖర్చులు యిచ్చి పంపమని, ఆ రూపేణా ప్రతిఒక్కరి నుండి రెండుమూడు వందలరూపాయలు వసూలు చేసుకొన్నట్లు తెలిసింది.

ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామందిని యీ ముఠా మోసగించి వుంటుంది. అట్లు మోసగింపబడినవారు, తమ వివరాలు వెంటనే నాకుతెల్పిన ఎంక్వయిరీ పెట్టించుటకు వీలుగా వుంటుంది.

ప్రభుత్వం వెంటనే ఎంక్వయిరీ జరిపి యీ ముఠా ఆటలు కట్టించాలని కోరుతున్నాను.

భవదీయుడు
యం. మాధవరావు, యం.యల్.సి.
39ఎ, ఓల్డు యం.యల్.ఎ. క్వార్టర్సు
హైదరాబాదు.

---

28-12-76 న ఉండూరు యు. పి. స్కూలులో శ్రీ జి. యస్. ప్రకాశరావుగారి అధ్యక్షతన స్టాఫ్ మీటింగు జరిగింది. శ్రీ వి. సూర్యనారాయణ రాజు U.T.F. కార్యక్రమాలను వివరించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఐ.బి. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

# గుసగుసలు

## అక్రమవసూళ్ళ విచ్చలవిడి దోపిడీ

నెల్లూరుజిల్లా, సూళ్ళూరుపేటతాలూకా అసలే తుపానుబాధిత ప్రాంతం. బాధలకు గురయిన టీచర్లకు ఎట్టి సహకారం అంద లేదు సరిగదా గోరుచుట్టుపై రోకటి పోటులా అక్రమ వసూళ్ళ బెడద దాపురించింది.

77 జనవరి నెలలో జరిగిద అక్రమ వసూళ్ళ లిస్టుచూస్తే అక్కడి ఉపాధ్యాయుల దీనపరిస్థితి కళ్ళకుగడుతుంది.

1) జీపు డ్రైవర్ కుటుంబ సహాయార్ధం ప్రతిటీచర్ ఒక రోజు జీతం యివ్వాలని అర్డరు రెండు వాయిదాలలో యివ్వాలని ఒక వాయిదా గోళ్ళూడగొట్టి పుచ్చుకోవటం జరిగింది!

2) టీచర్స్ డే నిధిక్రింద (తమ దినానికి) టీచరుకు రు. 4/- లు.

3) అధికారుల బదిలీల సందర్భంలో బహుమతులకైమరో రు. 3/- లు.

—ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ కరువురోజుల్లో అక్రమ వసూళ్ళకు గురిఅయి ఉపాధ్యాయులు అల్లాడిపోతున్నారు.

ఆపైన మూలిగే నక్కపై తాటిపళ్ళలా వచ్చే నెలలో తుపాను నిధి, పి. డి. సాధించేందుకు ఆడిట్ వారి ఖర్చులు వసూళ్ళుంటాయని ప్రకటనలు వెలువడినయ్.

• • •

ఇది ఇలా వుంటే హైదరాబాద్ జిల్లా, ఇబ్రహీంపట్టణం సమితిలో యింకా యీ దారుణం పెచ్చుపెరిగింది. ఆ సమితిలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి రావల్సిన బకాయీలపై 10, 15, 20 శాతంవరకు అక్రమవసూళ్ళు నిర్విఘ్నంగా సాగుతున్నయ్. దీనికి స్థానిక యస్ టి యు. బాధ్యులు, పే సెంటర్ ప్రధానోపాధ్యాయులు భాగస్వామ్యం వహిస్తూ పై అధికారులకు వంతబాడటంతో యిది శృతిమించి రాగానపడింది. జి. ఓ. నెం. 398 ఆర్థిక ప్రణాళికాశాఖ తేదీ 13-9-76 ప్రకారం పి. టి. యఫ్ లను స్వీపర్లకు 1-5-75నుండి రావలసిన బకాయీలపై 12 శాతం పైన అక్రమవసూళ్ళు చేశారు. ఇన్నాళ్ళుగా కేవలం రు. 11లతో వెట్టిచాకిరీ చేస్తున్న పి.టి.యఫ్. లు, స్వీపర్లు ఆర్థికలాభం పొంది నాలుగువేళ్ళు నోట్లోకి పోయేస్థితికి మారుగా నోటిదగ్గర కూడు ఈవిధంగా అడ్డంకొట్టి హరించటం జరుగుతున్నది.

ఎమర్జన్సీ పీరియడులోకూడా ఇలా విచ్చలవిడి దోపిడీ జరగటం పరమదారుణం!

---

### సామర్లకోట సమితిలో యు. టి. యఫ్. విస్తృతి

తూ. గో. జిల్లా సామర్లకోట సమితిలో డిశంబరు 28,29 తేదీలలో జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ రాజు, సమితిశాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఆర్. సూర్యారావు, శ్రీ వి. వి. సూర్యనారాయణరాజు శ్రీ ఎ. సూర్యారావుగార్లు వివిధ పాఠశాలలు తిరిగి U.T.F. సభ్యత్వం చేర్పించారు. ఫలితంగా సమితి సభ్యత్వం 200 కు పెరిగింది.

అధికారులతో రాయబారాలు: 5-1-77 న సమితి సంఘం అధికారుల్తో రాయబారం నడిపి, కంటిజ్ఞెన్సీలకు అరియర్లు చెల్లించాలని, టి.టి.ఎ లు చెల్లించాలని, ప్రధానోపాధ్యాయులకు డ్యూటీ అలవెన్స్ పేరో కల్పి ఎ.డి.ఎ. నిర్ణయించాలని, సీనియారిటీ లిష్టు ప్రకటించాలనీ వివిధ సమస్యలపై చర్చలు జరిపారు.

---

(ప్రశ్నోత్తరాలు....8 వ పేజీ తరువాయి)

బి వీరభద్రయ్య, బొల్లంపల్లి యం. నగర్ జిల్లా

ప్రశ్న : నేను 1963లో డి యస్.సి. సెలెక్టు చేయబడి రూ 100-135 స్కేలులో జూనియర్ హింది పండిట్ గా నియమించబడినాను. 1967లో యీ స్కేలులో ఒక యింక్రిమెంటు మంజూరై జీతం రూ 105/- లైనది. అన్ ట్రయిండు అను ఉద్దేశ్యముతో 1968లో యింక్రిమెంటు మంజూరు చేయలేదు. ట్రయినింగు యోగ్యత వచ్చినప్పటినుండి అనగా 1969 నుండి యింక్రిమెంట్లు మంటూరు చేస్తున్నారు. 1968లో అన్ ట్రయిండుగానున్న కాలములో నేనుయింక్రిమెంటునకు అర్హుడనుగానా? తెలుపగలరు.

జవాబు: 1968 సం॥లో అన్ట్రయిండుగానున్నకాలములో గూడ, మీరు యింక్రిమెంటు పొందుటకు జి.వి.యమ్.యస్. నెం. 1566 ఎడ్యుకేషన్ తేది 17-6-1961 లోని ఆదేశములమేరకు అర్హతను కలిగియున్నారు. అందులో 3-Bలో Lenguage pandits grade II(handling lower classes inHighschools and in middle schools) అనుశీర్షిక II క్రింద Oriental title holders without pandit traing రూ 100-5-135" అని ఆదేశించుటద్వారా అన్ ట్రయిండు గ్రేడు II పండితులకు ప్రైము స్కేలు మంజూరు చేసియున్నారు. పరిశీలించండి. ప్రైముస్కేలు మంటూరుచేయబడినప్పుడు, ఇంక్రిమెంట్లు రెగ్యులర్ గా మంజూరు చేయవలసిన విధిననుసరించి 1968 సం॥లోగూడ అధికారులు మీకు యింక్రిమెంటు మంజూరుచేయవలసి ఉంది. అందుకొరకు కృషిచేయండి.

---

## చందాదార్లకు విజ్ఞప్తి

1. చందాదార్ల చిరునామాలు స్పష్టంగా పిన్ కోడు నంబరులోసహా డూప్లికేట్ లో పంపాలి. చందా నెంబర్లు ఇవ్వగనే ఒక కాపీ తిరిగి పంపెదము.
2. పత్రిక చిరునామా మార్పు మొదలగు విషయముల పరిశీలనకు తప్పక చందా నెంబరువేసి పంపవలెను.

ఇట్లు

సంపాదకుడు

# జూనియర్ లెక్చరర్ల సమస్యలు

రాష్ట్రంలో జూనియర్ కాలేజీ వ్యవస్థ ప్రారంభమై ఏడు సంవత్సరాలయింది. దానిలో దాదాపు మూడువేలమంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. సంస్కరణలపేరుతో హైయర్ సెకండరీ స్థానే ఇంటర్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టటం తప్ప అందులో పనిచేసే అధ్యాపకుల వృత్తిభద్రత, సంక్షేమాల సంగతి ప్రభుత్వానికి పట్టటంలేదు. స్కేళ్ళు, ప్రమోషన్లు, ఇతర సౌకర్యాలన్నిట్లోనూ అడుగడుగునా సవతితల్లి ప్రేమ చూపబడుతున్నది. నిర్లక్ష్యం కొనసాగింపబడుతున్నది ఫలితంగా 7 సం॥ల నుండి వారి సమస్యలు అపరిష్కృతంగా నిల్చిపోయినయ్. ఈ స్థితిలో ఆంధ్రప్రదేశ్‌లోని జూనియర్ లెక్చరర్లంతా ప్రాంతీయ, మేనేజిమెంట్ భేదాలుమాని, ఇన్‌సర్వీస్, ప్రెషర్స్ వాదాలు విడిచి ఏకత్రాటికివచ్చి సంఘటితశక్తి ప్రదర్శించటమే సమస్యా పరిష్కారానికి ఏకైక మార్గమని యు. టి. యఫ్ అభిప్రాయపడుతూ దానికి సర్వవిధాలా తన అండదండల్ని ప్రకటిస్తున్నది. ఈక్రింది సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

జీతాలస్కేళ్ళు : జూనియర్‌లెక్చరర్లు జూనియర్ కాలేజీలో పనిచేసినా, డిగ్రీ కాలేజీలో పనిచేసినా 5 సం॥లు, ఆ పైన సర్వీసుగల వారందరికీ రివైజ్‌డ్ స్కేలు రు. 700–1600 వర్తింపజేయాలి. అంతకు తక్కువ సర్వీసుగలవారికి రు. 530–1050 స్కేలు అమలుచేయాలి.

ప్రమోషన్లు : డిగ్రీ కాలేజీలోకి లెక్చరర్స్‌గా ప్రమోట్ కావటానికి టీచింగ్ ప్రొఫెషన్‌లో ఉన్న జూనియర్ లెక్చరర్స్‌కు ముందు ప్రిఫరెన్స్ ఇవ్వాలి.

జూనియర్ కాలేజీ పథకంలో ఏర్పరచిన వైస్ ప్రిన్సిపాల్ పోస్టులగూర్చి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. స్కూల్ అసిస్టెంట్స్‌కు జూనియర్ లెక్చరర్లగా ప్రమోట్ కావటానికి అవకాశం ఉన్నట్లు జూనియర్ లెక్చరర్లుకు కూడా గెజిటెడ్ ఇనస్పెక్టర్ అఫ్ స్కూల్సు, గెజిటెడ్ హెడ్మాష్టర్స్‌గా ప్రమోషన్ పొందటానికి అవకాశాలు కల్పించాలి.

ఇతర సమస్యలు : (1) జూనియర్ లెక్చరర్లకు రీసర్చి అవకాశాలు యమ్. లిట్, యమ్. ఫిల్ చేసుకోటానికి అవకాశాలు కల్పించాలి.

(2) మూడోతరగతి పోస్టుగ్రాడ్యుయేట్ జూనియర్ లెక్చరర్లు తమ క్లాసను అభివృద్ధిచేసుకోవటానికి కనీసం 5 అవకాశాలైనా యివ్వాలి.

(3) వేతనాలు చెల్లింపులో అవకతవకల్ని సరిచేయటానికి జూనియర్ లెక్చరర్ల పోస్టు నాన్‌ప్లేన్ స్కీములో వెంటనే చేర్చాలి.

(4) సివిక్స్, హిస్టరీ పోస్టులను వేరువేసి ప్రత్యేక సిబ్బందిని నియమించాలి.

(5) జూనియర్ కాలేజీల్ని యు.జి.సి. పరిధిలో చేర్చాలి.

(6) సైన్స్‌శాఖల్లో ప్రతి విభాగానికి ఒక్కొక్క లేబ్ అసిస్టెంటును నియమించాలి.

(7) జూనియర్ కాలేజీలలో ఖాళీగావున్న ఉద్యోగాలన్నింటినీ వెంటనే భర్తీచేయాలి.

(8) హైస్కూల్ తరగతులను జూనియర్ కాలేజీ నుంచి విడదీయాలి. అట్లు విడదీసిన సెకండరీ స్టేప్‌నంతటినీ (6వ తరగతినుండి అన్ని తరగతులకు చెందినవారిని) వెంటనే ప్రభుత్వ సర్వీసులోనికి విలీనం చేసుకోవాలి.

(విజ్ఞప్తి: జూనియర్ కాలేజీ సమస్యలకు ప్రతినెలా పత్రికలో అవకాశం కల్పింపబడుతుంది. కాన ఆ యా అధ్యాపకులు సమస్యల్ని, వ్యాసాల్ని పంపగోరుతున్నాను. సం॥)

అన్నవరం సమితిశాఖ : తూ. గో జిల్లా అన్నవరం సమితి U.T.F. శాఖ పక్షాన 2-3-77 న వివిధ ఉపాధ్యాయ సమస్యల్ని శ్రీ బి.డి.ఓ గారి దృష్టికి తెచ్చి పరిష్కరింపవలసిందిగా కోరేరు. ఆ రాయబార వర్గంలో జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పి. బి. ముత్తారావు సమితిశాఖ అధ్యక్షులు శ్రీ వి. రామరాజు, ఉపాధ్యక్షులు శ్రీ కె. జాకబ్, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. డేనియల్ పాల్గొన్నారు.

---


## ఐక్య ఉపాధ్యాయ ప్రకటన రేట్లు

| | |
|---|---|
| 4వ కవరు పేజీ | రు. 300–00 |
| 2, 3 కవరు పేజీలు (ఒక్కొక్కటి) | రు. 250–00 |
| లోపలి పూర్తిపేజీ | రు. 200–00 |
| లోపలి (అర) ½ పేజీ | రు. 100–00 |
| లోపలి (పావు) ¼ పేజీ | రు. 50–00 |

## సాలుసరి ప్రశ్న పత్రములు

(ప్రభుత్వంవారియొక్క మాదిరి ననుసరించి) 1-4-1977 నుండి సప్లయి చేయబడును.

2 వ తరగతి సెట్టు 1 కి 0-20 పైసలు, 3, 4 వ తరగతుల సెట్టు 1 కి 0-25 పైసలు, 5 వ తరగతి సెట్టు 1 కి 0-30 పైసలు, (హిందీతో) 0-35 పైసలు, 6 వ తరగతి సెట్టు 1 కి 0-40 పైసలు.

N. B.
1) ఆర్డర్ మొత్తంపై 10 శాతం కమీషను ఇవ్వబడును.
2) సొమ్ము మొత్తం పంపిన వారికి పోస్టల్ ఛార్జీలు ఉచితము.
3) వి. పి. పి. ద్వారా కావల్సిన వారు 25 శాతం అడ్వాన్స్ పంపవలెను.
4) అడ్రసులు పిన్‌కోడుతో సహా స్పష్టంగా వ్రాయవలెను.
5) మా ప్రశ్న పత్రములకు 2, 3, 4 తరగతులకు తెల్లకాగితములు అవసరముండదు.

ఇట్లు,

గ్రంధి వరలక్ష్మి,

W/o గ్రంధి వెంకట్రావు M. A., సుంకర పద్దయ్యగారివీధి, భీమవరం, ప.గో.జిల్లా.

# పరీక్షా ఫలితాలు—టార్గెట్లు

శ్రీ కె. యస్. సాల్మన్‌రాజు
(ప్రధానకార్యదర్శి, రాజమండ్రి పట్టణశాఖ)

గత సంవత్సరం 7, 10 తరగతుల రిజల్ట్సు బాగా తగ్గడానికి ఉపాధ్యాయులే కారణం అన్నట్లు బాధ్యతలు సక్రమంగా నిర్వహించడంలేదు గనుక వారిని దేశద్రోహులుగా చిత్రిస్తూ మాట్లాడటం అందరికీ విదితమే. పులిమీద పుట్రలా టార్గెట్లబెదిరింపులు మళ్ళీ వచ్చాయి.

అసలు విద్యాప్రమాణాలు తగ్గడానికి కారణాలు తెలుసుకోవలసి వుంది. గత సంవత్సరం యస్. యస్. సి. విద్యార్థులు "నాన్ డిటెన్షన్ స్కీం" ప్రవేశపెట్టిన తరువాత పరీక్షకు హాజరయిన మొదటి బ్యాచివారు. నేటివరకు మన కొక జాతీయ విద్యావిధానం రూపొందించబడలేదు. నిర్బంధ విద్యా విధానానికి తగినట్లు పాఠశాలలను, ఉపాధ్యాయులను పెంచకుండా తరగతి గదులను 'Haman Cargos'గా తయారుచేస్తారు 60 మంది విద్యార్థులకు ఉపాధ్యాయు డేవిధమైన విద్యను బోధించగలడో గ్రహించగలరు. ఇంకా అనేక ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. అచ్చట ఉపాధ్యాయుడు అష్టావధానం చేయవలసి వస్తుంది. దానికితోడు విద్యార్థి వయసుకుమించిన భారాన్ని వారిపై పెట్టారు. పై విషయాలన్నింటినీ సంఘాలద్వారా యెన్నిసార్లు ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్ళినా ఆలోచిస్తా మనడమేగాని కార్యరూపం ధరించడంలేదు.

'నాన్‌డిటెన్షన్ స్కీం' ప్రకారం బడికి హాజరయితే పాస్ గ్యారంటీ. కనుక ఉపాధ్యాయుడు బోధించే విషయం శ్రద్ధతో వినవలసిన అవసరం, చెప్పినపని చేయవలసిన బాధ్యత విద్యార్థికి లేకుండా పోయింది. తల్లిదండ్రులు విద్యార్థి పాసవుతున్నాడు గనుక చదువు వస్తున్నట్లుగానే భావిస్తున్నారు. పబ్లిక్ పరీక్షల తరువాతగాని వారి పొరపాటు గ్రహించలేకపోతున్నారు. విద్యార్థి 7, 10వ తరగతి చివరిలోనే 'డిటెన్షన్'ను యెదుర్కోవలసి వస్తున్నది. కాని అప్పటికే మాతృభాషలోగాని, గణితంలోగాని, ఇతర విషయాలలోగాని సరయిన జ్ఞానం లేకుండా పోతున్నది. సరిగా చదవడం, వ్రాయడం రాదనడంలో అతిశయోక్తి లేదేమో. ఐతే ఇన్ని సంవత్సరాలు ఉపాధ్యాయు డేమిచేస్తున్నట్లనే ప్రశ్న రావచ్చు. గుర్రాన్ని నీటివద్దకు నడిపించగలమేగాని, బలవంతంగా నీరు త్రాగించలేముకదా!

పైగా మంత్రులు మారినప్పుడల్లా విద్యావిధానంలో ఏదో ఒక మార్పు వస్తున్నది. నేటివరకు యింకా విద్య ప్రయోగాత్మక దశలోనే వున్నది. యస్.సి.ఇ. ఆర్.టి. ద్వారా మంచి పరిశోధనలే సాగిస్తున్నారు. కాని వాటిని అమలుజరుపుట ఖర్చుతోకూడినది. పైగా వారికి, డిపార్టుమెంటుకి సమన్వయం వున్నట్లు కనుపించడంలేదు. మధ్య ఉపాధ్యాయుడు నలిగిపోతున్నాడు.

ఈమధ్య సర్క్యులర్లు చూస్తుంటే విద్యావిధానం తిరోగమిస్తున్నదో....పురోగమిస్తున్నదో అర్థంగాకుండావుంది. కంఠస్థం చేయించడం మొదలగువాటికి ప్రాధాన్యత నివ్వడంద్వారా, ఏదో విధంగా విద్యార్థులను చదివించండి అనడంద్వారా—విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినవి వినడంగాని, చెప్పినట్లు చదవడంగాని చేయడంలేదనే నగ్నసత్యాన్ని ప్రభుత్వం గ్రహించినట్లు విదితమవుతుంది.

ఏదైనా ఒక లక్ష్యాన్ని సాధించాలంటే ముందొక ప్రణాళికను రూపొందించి, దీనికి కాలనిర్ణయం చేయాలి. 7 వ తరగతి ప్రమాణాన్ని పెంచాలంటే 1 వ తరగతిలో దీని కనుగుణమైన విధానాన్ని ప్రవేశపెట్టి, దానికి తగిన వసతులను ఏర్పాటు చేయాలి. ప్రతీ తరగతిలో 20 మంది లేక 25 మించి విద్యార్థులుండరాదు. ఆ సంవత్సరాంతమున ఆ స్థాయికి తక్కువైన విద్యార్థిని డిటెయిన్ చేసే విధానం ఉండాలి. ఆ డిటెన్షన్ ఏవైనా అక్రమాలు జరిగినట్లు ఋజువైతే నేరస్థులను కఠినంగా శిక్షించాలి. ఈ విషయం సర్వసాధారణమే అయినా ఆచరణలో నుండకపోవుట శోచనీయం.

1 నుండి 3 వ తరగతి వరకు మాతృభాష, గణిత ప్రాథమిక సూత్రాలకు ప్రాధాన్యతనిచ్చి – చక్కగా చదవడం, వ్రాయడం, సామాన్య గణితసూత్రాలను ప్రయోగించడంలో ప్రావీణ్యం సంపాదించేటట్లు చేస్తే తరువాత అభివృద్ధి పెద్దసమస్య కానేరదు. పైగా ఫలితాలు నూటికి నూరుశాతం సాధించవచ్చు.

ప్రతీ ఉపాధ్యాయుడు తన సబ్జెక్టులో ఎక్కువమంది కృతార్థులు కావాలని కృషి చేస్తాడు. అలానే ప్రధానోపాధ్యాయులు పాఠశాల శాతం పెంచడానికి పాటుపడతారు. అసలు విద్యార్థి పైకివస్తే సంతోషపడే అల్పజీవి ఉపాధ్యాయుడేననే ప్రాథమిక విషయాన్ని విస్మరించి, ఉపాధ్యాయుణ్ణి నేరస్తునిగా చిత్రించడం ఉపాధ్యాయ లోకాన్ని కించపరచడమే అవుతుంది. ఉపాధ్యాయుణ్ణి కేవలం ఒక ఉద్యోగిగా మాత్రమే పరిగణిస్తూ–మాటల్లో మాత్రం అందలాల కెక్కించడం పరిపాటయింది. తరగతిలో ఏ కొద్దిమంది కృతార్థులైనా ఉపాధ్యాయుడు బోధించినట్లే గదా? మిగిలినవారు ఫెయిలగుటకు విద్యార్థి అశ్రద్ధ అనేది వేరే చెప్పనవసరంలేదు.

ఉపాధ్యాయులను వర్గాలుగా విభజించి, పెరిగిన జీతాలు, హెచ్.ఆర్.ఎ. లు ఒకరు పూర్తిగా అనుభవిస్తూండగా, మిగిలినవారు మీనమేషాలు లెక్కపెట్టుకుంటూ నిరాశ, నిస్పృహలతో జీవిస్తున్నారు. పెరుగుతున్న ధరల తాకిడికి తట్టుకోవడానికి పెంచిన కరువుభత్యాలుకూడా వెంటనే కొందరికి (ఎయిడెడ్) యివ్వకపోవడంలో మూల సిద్ధాంతమే దెబ్బ తింటుందనడంలో అతిశయోక్తి ఉండదు. కనుక ఈ జీత వ్యత్యాసాలను తగ్గించే ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

సెకండరీ స్థాయిలో నిర్ణయించబడిన యీ "టార్గెట్లు" ఇంటర్మీడియేట్ యూనివర్శిటీ స్థాయిలకు కూడా నిర్ణయిస్తారనుకోవడంలో అతిశయోక్తి ఉండదు. ఇది మొదటి ప్రయోగం మాత్రమే. పాఠశాలల్లో విద్యాబోధనాకాలం ఎక్కువ చేయుటేకాక, స్థాయిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధనచేసిఎంతో కష్టపడుతున్న ఉపాధ్యాయుణ్ణి శిక్షా పాత్రుడనడం బహు శోచనీయం.

కనుక ఉపాధ్యాయ లోకం ఐక్య సంఘటనద్వారా సమాజ సహకారాల నర్థిస్తూ, ప్రభుత్వ విధానాన్ని పునరాలోచించుకునేటట్లు చేయుటకు కృషి చేయవలసిన అవసరమెంతైనా వుంది. ఈ టార్గెట్లవల్ల ఏ ఒక్క ఉపాధ్యాయునికి నష్టం కలుగకుండా చూచుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని భావిస్తూ–పరీక్షా ఫలితాల తగ్గుదలకు ఉపాధ్యాయుడు బాధ్యుడు కాడని ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తూ అర్ధర్లను ఉపసంహరించవలసినదిగా కోరుతున్నాను.

# ప్రశ్నోత్తరాలు

**ఎ. ఆంజనేయులు, సంక్రాంతిపాడు, గుంటూరుజిల్లా.**

ప్రశ్న : నా భార్య "ప్రసూతి శలవు" పెట్టి ఒక సంవత్సరము అయినది. మంజూరై 10 నెలలు దాటింది. మంజూరు ఉత్తరువు మేరకు హెడ్మాస్టరు బిల్లుజేసి సమితి ఆఫీసునకు పంపారు. ఈనాటికిని ఆ బిల్లు ప్యాసుకాలేదు. ఎమర్జన్సీ అమలులోనున్న రోజులలో ఆ సమితి పని తీరు యిది. ఇందుపై ఎవరికీ మొరపెట్టుకోవాలో తెలియజేయండి. మొరపెట్టుకొన్నను బిల్లు మేరకు ఈ శలవు జీతం బట్వాడా కానియెడల ఏమిచేయాలి?

జవాబు : ఎమర్జన్సీ పేద ప్రజలకు మేలు చేయకపోగా, వారివాణిని అణగద్రొక్కి మంచిన్ని బాధలను కొనితెచ్చిందని మీ అనుభవము చాటుతూంది. మీ ప్రశ్నలో ఆ సమితిపేరు వెల్లడిచేస్తే బాగుండేది. ఈ పరిస్థితిని తెలియజేస్తూ, మీ శ్రీమతి ఆ పంచాయితీ సమితి స్పెషలాఫీసరుగారికి వెంటనే ఒక పిటీషను పంపునట్లుగా చూడండి. దాని కాపీని జిల్లాకలెక్టరుగారికిని, మీ జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శాఖకును తగు చర్యలకొరకు పంపు ఏర్పాటు చేయండి. జిల్లాశాఖ ఈ సమస్యను పరిష్కరించుటకు తోడ్పడగలదు.

**శ్రీ యు. వి. సుబ్బారావు, ముదునూరు, కృష్ణాజిల్లా.**

ప్రశ్న : జనవరి నెల "ఐక్య ఉపాధ్యాయలో, జె.సి.టి.ఎ. రాయబార ఫలితంగా పెంచిన బడిదినాలు, పనిగంటలు, 7వ తరగతివరకును రద్దుజేసి పూర్వపు విధంగా అమలు జరుపుటకు ప్రభుత్వం ఆమోదించినట్లుగా ప్రకటించారు. దీనినిబట్టి ఎలిమెంటరీ స్కూళ్ళు ప్రతిరోజూ 5 గంటలు మాత్రమే పనిచేయాలిగదా? మా స్కూళ్ళ ఇనస్పెక్టరుగారి ఆఫీసునుండి 5½ గంటలు పని చేయాలను ఉత్తరువు వచ్చినది. మేము యెన్నిగంటలు పని చేయాలో తెలియజేయండి.

జవాబు : ఎలిమెంటరీ పాఠశాలల పూర్వపు పనిగంటలు 5½ గంటలను పొరపాటు అవగాహనలోనుండి జి.ఓ.యం.యస్. నెం. 4 ఎడ్యుకేషన్ (యఫ్) డిపార్టుమెంటు తేది 5-1-77 ద్వారా రోజుకు 6 గంటలకు బదులుగా 5½ గంటలుగా సవరణ జేసినట్లును, 5 గంటలకు తగ్గిస్తూ తిరిగి ఉత్తర్వులు జారీచేయగలమని, ఇటీవల జరిగిన రాయబారములో, ప్రభుత్వ అధికారులు, యు.టి.యఫ్. నాయకత్వమునకు చెప్పారు. ఆ సవరణ ఉత్తర్వులు వచ్చువరకును, ఎలిమెంటరీ పాఠశాలలు ప్రతిదినము 5½ గంటలు పని చేయవలసివుంటుంది.

**జి. యస్. ప్రసాదరావు, పాలకొల్లు ప॥గో॥జిల్లా.**

ప్రశ్న : కుటుంబనియంత్రణ అపరేషను చేయించుకొన్న ఉద్యోగులకు యిచ్చు 6 రోజుల స్పెషల్ క్యాజువల్‌లీవు, అపరేషను చేయించుకొన్న నాటినుండి, పెట్టుకొనవలెనా? అపరేషను తదుపరి పాఠశాలకు శలవులు వచ్చిన యెడల ఆ శలవులనుగూడ స్పెషల్ క్యాజువల్ లీవుగా లెక్కించవలెనా? ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తరువులను వివరించండి.

జవాబు : అపరేషను చేయించుకొన్న తేదీనుండి యే యీ శలవను పెట్టుకొనవలసి యుంటుంది. జి. ఓ. యం. యస్. నెం. 2313 ఫైనాన్సు తే 10-1259 లో "When he undergoes sterilisation operation (Vasectomy or Salpingectomy) under the family Planning scheme. The grant of special casual leave in this case should not exceed six working days" అని జారీచేసిన ఆదేశము మేరకు, 6 పని దినములకు మించకుండా యీ శలవు మంజూరు చేయబడుటకు అవకాశముంది. అపరేషను చేయించుకొన్న పిమ్మట మధ్యలో వచ్చుబడి శలవు దినములు, పని దినములుగాదు గాబట్టి, వారిని యీ శలవులో లెక్కించవలసిన అవసరముండదు – పని దినములను మాత్రమే యీ శలవు క్రింద లెక్కించవలసి యుంటుంది.

**యల్. లక్ష్మీనారాయణరావు, గజ్జెలకొండ, కర్నూలుజిల్లా**

ప్రశ్న : సెకండరీ పాఠశాలలలో, ఫామిలీ ప్లానింగునకు సంబంధించిన ఆరు పనిదినముల స్పెషల్ క్యాజువల్ లీవు మంజూరుచేయు అధికారము హెడ్మాస్టరుగారికున్నదా? లేక యాజమాన్యమువారి కున్నదా?

జవాబు : అవును. హెడ్మాస్టరుగారికున్నది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇనస్ట్రక్షను ఆర్. సి. నెం 1789 సి 2/65 తేది 11-4-66 నాటి ప్రొసీడింగ్సులో "The Headmaster of the institution may grant special Casual leave to the staff working under him as in the case of ordinary casual leave" అని యిచ్చిన వివరణను పరిశీలించండి.

ప్రశ్న : అట్లు మంజూరుచేయబడు, స్పెషల్ క్యాజువల్ లీవుతోపాటు క్యాజువల్‌లీవు పెట్టుకొన్నచో దానిని యెవరు మంజూరుచేయాలి?

జవాబు : పాఠశాల హెడ్మాస్టరుగారే.

ప్రశ్న : ఫామిలీ ప్లానింగు జి.ఓ.లో యిచ్చిన "ప్రోత్సాహకర" యింక్రిమెంట్లు, పాఠశాల హెడ్మాస్టరుగారు మంజూరుచేయవచ్చునా? లేక జిల్లా పరిషత్ వారు మంజూరుచేయవలెనా?

జవాబు : జిల్లా పరిషత్తు సెకండరీ పాఠశాలల సిబ్బందికి, రెగ్యులరు యింక్రిమెంట్లు మంజూరు చేయగల అధికారమున్న, పాఠశాలల హెడ్మాస్టర్లే ఈ ప్రోత్సాహకర యింక్రిమెంట్లుగూడ మంజూరుచేయవచ్చును.

**డి. కోటయ్య, సింగనలతూరు, నెల్లూరు**

ప్రశ్న : ప్రాథమిక పాఠశాలలలోగాని, అప్పర్ ప్రైమరీ పాఠశాలలలోగాని బాలబాలికలను డైరక్టుగా ఏ ఏ తరగతులలో చేర్చుకొనవచ్చును. ఎప్పుడు చేర్చుకొనవలెను? అందుకు సంబంధించిన ఉత్తర్వులను తెలియజేయండి.

జవాబు : ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ రూల్సులోని 46 (యఫ్)లోని ప్రతి సంవత్సరము ఆగస్టు 31నాటికి 10,9,8,7,6,5 సంవత్సరముల వయస్సునిండిన బాలబాలికలను వరుసగా 6,5,4,3,2,1వ తరగతులలో డైరెక్టుగా చేర్చుకొనవచ్చును. ఈ రూలు (హెచ్) లోని ఆదేశముమేరకు 1వ తరగతిలో పరీక్షలేకుండా చేర్చుకొనుట జరుగవలెను. 2వ తరగతినుండి 6వ తరగతి వరకును, చేర్చుకొనవలసిన బిడ్డలకు పరీక్షలు జరిపి, వారు చేర్చుకోబడుటకు అర్హులని నిర్ణయించబడిన పిదప చేర్చుకో బడవలెను.

(మిగతా 6 వ పేజీలో)

# జాతి నిర్మాతలు !

శ్రీ 'సత్యం'

'ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉంటేనే, బిడ్డలకు సక్రమంగా విద్య బోధింపగలడు. వెలుగుతున్న దీపమే ఇంకొక దీపాన్ని వెలిగింపగలదు!'

—తన సబ్జక్టులో తనకు కొనసదాకా వచ్చుననిగాని, ఈ ఉన్నది చాల్లే ...యీ విద్యార్థికి బోధించటానికనిగాని, భావించే ఉపాధ్యాయుడు మూడు పూలు పూయక, ఆరుకాయలు కాయక పదిమందిని సేదదీర్చు చల్లని నీడలేని, ఎదుగుడు ఆగిపోయిన, గిడసబారిన చెట్టులాంటివాడు కాగలడు. తన సబ్జక్టులో తనకుగల విజ్ఞానాన్ని ఇతరులతో చర్చించటంద్వారా, రోజు రోజుకీ అందులో వస్తున్న అనేక గ్రంథాలను చదవటంద్వారా సబ్జక్టు లోతుపాతులు తెలుసుకొని తన విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు విస్తరింపజేసుకొని, తన సబ్జక్టులో కొంత అధికారాన్ని సమకూర్చుకోగల ఉపాధ్యాయుడే విద్యార్థుల మన్ననల్ని పొందగలడు. అంతేగాని నిరుడు చెప్పిందే యీ యేడు చెప్పి, ఈ యేడు చెప్పిందే వచ్చేఏడు చెప్పి, పాడిందే పాటగా ఉండే ఉపాధ్యాయుని బోధన చిలకపలుకుల్లాగ ఉంటుంది. అటువంటి ఉపాధ్యాయుడు విద్యార్థుల మనస్సులను ఆకర్షించలేడు. ఉత్తేజ పరచలేడు. ఉత్సాహంతో చలింపజేయలేడు. బోధనలో అసలైన కీలకం విద్యార్థికి సత్యం బోధించుటేగాదు. 'ఇంకా తెలుసుకోవాలి' అనే తపన.... జిజ్ఞాస వానిలో రేకెత్తించి ప్రజ్వలింపజేయాలి.

• • •

'విద్యకు సంబంధించినంతవరకు ఏవిషయాన్నైనా స్వల్పమైనదిగా భావించేవాడు మంచి ఉపాధ్యాయుడు కాడు.'

'క్రమమైన ఆలోచనా సరళి, శుభ్రమైన పనితనంలాంటివి ఏదో ఒక సబ్జక్టులో మాత్రమే నేర్పించి, మిగిలినవానిలో అశ్రద్ధ చేయవచ్చుకోవటం పొరపాటు.'

—పుస్తకాల్లోదొక్కటే విద్యకాదు. బయటకూడా నేర్చుకోవాల్సిందీ, నేర్పాల్సిందీ చాలా వుంటుంది. బిడ్డ భౌతికంగా ఎదగాలంటే, సర్వతోముఖవికాసం గలగాలంటే ఆటలు,పాటలు, వ్యాయామం, సాంఘికసేవ, లలితకళల్లో ప్రవేశం, శ్రమగౌరవం—అన్నీ అవసరం. తన తలిదండ్రులు ఎలా బ్రతుకుతున్నారో, తన కోసం ఎంత శ్రమపడుతున్నారో, వారిని కృంగదీస్తున్న సాంఘిక ఆర్థిక పరిస్థితులేమిటో, వాటినెలా సరిదిద్దాలో విద్యార్థి దశలోనే ఒక అవగాహన కలిగించాలి. అతనికి ప్రజల నిత్యజీవితంతో సంబంధం వుండాలి. అలా దిద్దితీర్చేదే సరయిన విద్య. అలా చెప్పేవాడే సరయిన బోధకుడు.

• • •

'మనం బెత్తాల యముళ్ళం గాగూడదు. 'దండం దశగుణం భవేత్' అనేది పాచిబట్టిన పాత పాట!'

—ప్రస్తుత వ్యవస్థలో విపరీత సాంఘిక,ఆర్థిక వ్యత్యాసాలు గల వివిధ కుటుంబాల్లోనుంచి బిడ్డలు బడుల్లోకి వస్తున్నారు. ఉన్న పూట తిని లేనిపూట పస్తుండి, రెక్కాడితేనే డొక్కాడని కుటుంబాల్లోంచి, కుంటో పెంటో వుండి తమలాంటి ఎద్దు మొద్దు బ్రతుకు బిడ్డలకు రాకూడదని, చదువు అబ్బి వాళ్ళయినా మనుషుల్లా బ్రతకాలని ఆశించే కుటుంబాల్లోంచి, చాలీచాలని జీతాలతో సతమతమౌతూ తమకంటె మంచి జీవితాన్ని బిడ్డలు అనుభవించాలని ఆశలు పెంచుకొనే మధ్యతరగతి వర్గాలనుంచి, వచ్చే పిల్లలే మన బళ్ళల్లో ఎక్కువ. కలవాళ్ళు ఎలాగూ కాన్వెంటుల్లోనో, స్పెషల్ స్కూళ్ళలోనో చేరతారు. దారిద్ర్య రేఖకు దిగువ అంచున బ్రతికే పల్లెలు, పట్టణాల జనమే దేశంలో ఎక్కువ గాబట్టి, బడియీడు గల పిల్లలు (అవి యెంత తక్కువ శాతమయినా) బళ్ళల్లోకి వస్తున్నారు.

బిడ్డలందరూ పుట్టినప్పుడు తెల్లకాగితాల్లాంటి మనసుల్తోనే ఏ పాప పంకిలం లేకుండానే పుడతారు. కాని పరిస్థితులు, పరిసరాలు వాళ్ళని జేబుదొంగలుగానో, బిచ్చగాళ్ళుగానో, బాలనేరస్తులుగానో మార్చివేస్తున్నాయి. వ్యవస్థ కల్పించే దుర్మార్గమిది.

పిచ్చుకలపై బ్రహ్మాస్త్రంలా అలావచ్చిన బిడ్డలమీద బెత్తాల్ని ఉపయోగించటం క్రూరం.ఆ బెత్తాలయముళ్ళురకరకాలుగా వుంటారు. పాఠాల్ని సరిగ్గా చెప్పలేక, ఆసక్తికరంగా బోధించలేక....అది కప్పిపుచ్చుకోటానికి విద్యార్థుల్ని చెడా మడా బాదుతారు కొందరు. దానితో కొంత సెన్సిటివ్‌గావున్న బిడ్డల మనస్సులు వికలమై, చెదిరి ఆ వుపాధ్యాయుణ్ణి ఒక యముడిగా ఆయన బోధించే సబ్జక్టు ఒక భూతంగా పరిగణించి, రాను రాను ఆయనకూ ఆయన సబ్జక్టుకూ దూరమై నానాటికీ దిగజారిపోతారు.

మరికొందరు ప్రస్తుత సాంఘిక వ్యవస్థ కల్పించే ఒడిదుడుకుల్లో నలిగిపోయి, బండబారి ఆ కోపాన్నీ, తాపాన్నీ బిడ్డలపై చూపుతారు. కుటుంబంలో వచ్చే బాధలకూ, వ్యధలకూ ప్రతీకారంగా బిడ్డల్ని బాదుతూ కసితీర్చుకుంటారు. ఆ విధంగా అత్తమీద కోపం దుత్తమీద జూపి రాక్షస ప్రకోపం ఉపశమించి తృప్తిపడతారు.

ఇంకా కొందరు సాంప్రదాయ పద్ధతిగా బెత్తాన్ని ఉపయోగిస్తారు. అసలు కొట్టకపోతే చదువు రాదని వాళ్ళ విశ్వాసం. ప్రశ్న అడిగితే బెదిరింపు, తెలియలేదంటే అదిలింపు, పుస్తకాలు లేవన్నా ఫీజులు కట్టలేదన్నా విరుచుకుపడటం కొందరికి పరిపాటి.

కాని ఆధునిక మనోవైజ్ఞానిక శాస్త్రానికి....బెత్తానికి ఆమడదూరం. బిడ్డలకు నచ్చేట్టు, ఆత్మీయ ధోరణిలో అలిస్తూ లాలిస్తూ 'ఇదేదో తెలుసుకోవాల'న్న ఆసక్తిని రేకెత్తించి ఆకర్షణీయంగా అహ్లాదకరంగా పాఠాలు చెప్పేవాళ్ళే సరియైన ఉపాధ్యాయులు. అలా చెప్పే టీచరు దొరికితే విద్యార్థులు చనువుగా అర్థంగాని విషయాల్ని అడిగి తెలుసుకొని, ఆ సబ్జక్టులో ప్రత్యేక శ్రద్ధచూపి పైకి వస్తారు. జీవితాంతం అటువంటి ఉపాధ్యాయుల్ని విద్యార్థులు మర్చిపోరు.

• • •

'అసమర్థులు ఏ కొద్దిమందో అన్ని రంగాల్లోనూ, అన్ని సంస్థల్లోనూ ఉంటారు. కాని ఒక భేదముంది. ఇతర సంస్థల్లో ఉన్న ఒకళ్ళిద్దరు అసమర్థుల వలన పెద్ద నష్టముండదు. కాని విద్యారంగంలో అసమర్థుడొక్కడున్నా వానివలన అంతులేని అనర్థం ఏర్పడుతుంది.'

—మన బళ్ళల్లో వంపు గొట్టాలు బిగించే వాడు పని

మంతుడు కాకపోతే నేలంతా జలమయమవుతుంది. కారు రిపేరు చేసిన మెకానిక్ తెలివితక్కువ వాడైతే ఆ కారును ఇంకొంచెం చెడగొడతాడు. కాని విద్యారంగంలో అసమర్థులుంటే వేలకొలది బిడ్డల విద్యాభివృద్ధి భావి చైతన్యం దెబ్బతింటుంది.

మరి మనకు అలాగ సమర్థులైన వారిని బిడ్డల విద్యాభివృద్ధి కొరకు మన ప్రభుత్వాలు ఎన్నిక చేస్తున్నాయా? ఏ ఉద్యోగం దొరక్కపోతేనే గదా ఉపాధ్యాయ వృత్తిలోకి ఎక్కువమంది వస్తున్నది! అందుకనే బ్రతకలేక బడిపంతులనే సామెత విద్యారంగంమీద ప్రభుత్వాలు చూపే నిర్లక్ష్యానికి ఒక ఆమెత అయింది.

బోధన అనేది ఒక కళ. దానిలో అభిరుచీ, వుత్సాహం గలవాళ్ళే ఆ వృత్తిలో అడుగుపెట్టాలి. అందుకే అభివృద్ధిఅయిన దేశాల్లో, ముఖ్యంగా సోషలిస్టుదేశాల్లో నిపుణులయినవాళ్ళనే బోధకులుగా ఎన్నికచేస్తారు. మారుతున్న కాలాని కనుగుణంగా, శరవేగంతో దూసుకుపోతున్న శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానం ఎప్పటికప్పుడు రిఫ్రెష్‌మెంటు కోర్సులద్వారా అలవరుస్తూ శిక్షణయిస్తూ ఆధునికోపాధ్యాయుణ్ణి తయారుకొంటున్నారు. తన జ్ఞానాన్ని పెంచుకోటానికి అవకాశాల్ని కల్పించి ప్రోత్సహిస్తున్నారు. ఇక ఇక్కడో....ఉపాధ్యాయ వృత్తికి తగినవాళ్ళని ఎన్నికచేయటం లేదు. స్వశక్తితో అర్హతలు పెంచుకొన్నా వారికి ప్రోత్సాహం లేదు. అందుకే యీ కుంటి నడక. ఎదుగూ బొదుగూ లేని నత్త నడక. దాని ప్రభావం జాతంతటిమీదా ప్రసరించి విషకలుషితం అవుతున్నది. అభివృద్ధి కుంటుబడుతున్నది. లక్ష్యశుద్ధిలేని విద్యావిధానం, వృత్తిమీద అభిరుచిలేని ఉపాధ్యాయ వర్గం, సాగినంత వరకు జాతికి విముక్తిలేదు. జాతి చైతన్యం ప్రజ్వలితం గాదు.

"మీరు భావిజాతి నిర్మాతలు! భావిపౌర శిక్షకులు! చైతన్యానికి మూలస్తంభాలు!"

—ఇవీ ఉపాధ్యాయ దినం రోజున (సెప్టెంబరు 5) ఊకదంపుడు రోకటి పాటలు. ఆ విధంగా మాటల్తో మనల్ని వుబ్బేయటం జరుగుతున్నది. ఆకాశానికి ఎత్తటం జరుగుతున్నది. కాని ఆచరణలోనో....అందరికంటె చిన్నచూపు....నిర్లక్ష్యం!

అమెరికాలో 20 ఏళ్ళనాడు భూమ్యాకర్షణశక్తిని నిరోధించి భూమిచుట్టూ పరిభ్రమించే పిల్లాడి పిడికలంతగోళాన్ని పంపటానికి కిందా మీదా పడుతున్న రోజుల్లో, రష్యన్ శాస్త్రజ్ఞులు గుట్టు చప్పుడు కాకుండా ఏకంగా టన్నున్నర బరువున్న స్పుట్నిక్‌ని పైకి పంపగలిగేరు. దానితో జానెడు వెడల్పున నోరు తెరిచి 'సబ్జక్టులో క్షుణ్ణంగా పరిజ్ఞానం కలిగి, విద్యార్థుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించి, పాఠశాలల్లో తమ బాధ్యతల్ని చిత్తశుద్ధితో స్వీకరింపగల్గిన ఉపాధ్యాయులు కావల్సిన సంఖ్యలో మన కున్నప్పుడే పాఠశాలల్లో మంచి విద్య లభ్యమవుతుంది. మంచి విద్య లేకపోతే మారుతున్న నేటి ప్రపంచంలో క్షణక్షణానికి ఎదురౌతున్న సవాళ్ళను ఎదుర్కోలేము'' అని ఆక్రోశించారు పాపం....అమెరికా జాతీయ సైన్సెస్ అకాడమీ వారు.

అమెరికాకూ రష్యాకూ అదే తేడా!

పెట్టుబడిదారీ ప్రపంచానికీ, సోషలిస్టు సమాజానికీ అదే భేదం!

మరి అలాంటి ఉపాధ్యాయులు మనకున్నారా?

ఏమీ చదువులేని రైల్వే గేట్ కీపర్‌కంటే (అట్లని ఆ కార్మికుణ్ణి కించపరుస్తున్నాననికాదు) ఓ పదో ఇరవయ్యో తక్కువ జీతభత్యాలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు అలాంటి ఉపాధ్యాయులు దొరుకుతారా?

మన విద్యా విధానం భావదాస్యంనుండి, పాతగాడిలోనుండి బయటపడాలంటే దాన్నొక కుదుపు కుదిపి, కొత్తబాటలో నడిపించవలదా?

స్వతంత్రం వచ్చి ముప్ఫైయేళ్ళు కావస్తున్నా దానికోసం చిత్తశుద్ధితో కృషి జరిగిందా?

• • •

చివరి కొకమాట!

"అసలు ప్రశ్న మనమెంత బోధిస్తున్నామని కాదు, ఆ బోధించేది ఎలా బోధించాలనేది ముఖ్యం. ఎక్కువ బోధించటం ముఖ్యంగాదు. బాగా బోధించటం ముఖ్యం!"

—ఈ సూత్రాన్ని సాంతం మరిచిపోయి కట్టుబరువు మోయగల బిడ్డలనెత్తిన పుస్తెకు బరువుపెట్టి, పావు క్వింటాలు బరువు కూడ మోయలేని బక్కపంతులి బోడితలమీద టన్ను బరువెత్తి, వీళ్ళిద్దరెలా డ్యాన్స్‌చేస్తారో చూడాలన్న నేటి మన రాజకీయవిద్యావేత్తల చిలిపి ఊహలు, అపమార్గ సంస్కరణలు, వ్యర్థ ప్రయోగాల ఫలితాలే ఈనాడు మన విద్యారంగంలో మనక్కన పడుతున్న విపరీతాలకు విషపరిణామాలకు మూలం.

బ్రతుకు తెరువును బాగుపరచుకొంటూనే....ప్రతి ఉపాధ్యాయుడూ దేశాని కుపయోగించే విద్యా విధానంకోసం స్థిర దీక్షతో....ఉన్నతాశయంతో పాటుపడటం నేటి తక్షణ కర్తవ్యం.

దానికై ఉపాధ్యాయ సంఘాలు నడుం కట్టాలి!

నూతన చైతన్య ప్రదీప్తి కల్గించి ఉపాధ్యాయుల్ని జాగృత పరచాలి.

జాతీయ పోరాటాలతోబాటు జరిగిన ప్రబోధాలవే!

చిన్న దేశాలుకూడా మహాశక్తితో లేస్తున్నది ఆ ఊపుతోనే!

కోట్లకొలది జనాభాగల దేశాన్ని దిద్దితీరుస్తున్నదదే!

నిజమైన 'సోషలిస్టు' ఆశయాన్ని అమలుపరిస్తే మన దేశంకూడా క్యూబాలాగా రెండేళ్ళలో నిరక్షరాస్యత నిర్మూలించగలదు.

వియత్నాంలాగా యుద్ధ ప్రాతిపదికలో విజ్ఞానాన్ని వెదజల్లగలదు.

చైనాలాగా నల్లమందు భాయీలను మేరు నగధీరుల్నిగా తయారు చేయగలదు.

సోషలిస్టు దేశాల్లాగా అజ్ఞానాన్నీ....అవిద్యనూ....అష్ట దారిద్ర్యాల్నీ తరిమి తరిమి కొట్టగలదు.

కాని ఎప్పుడు....ఎప్పుడు?

ఎలా....ఎలా....?

—ఇదే నా ఆవేదన!

ఓ బడిపంతులిగా నా వేదన!

• • •

తుఫాను నిధి: ముఖ్యమంత్రి తుఫాను బాధితులనిధికి కృష్ణాజిల్లా వీరవల్లి పరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు రు. 116 పంపేరు.

# తూర్పు జర్మనీలో వృత్తి విద్యలు

శ్రీ వై. వి. సుబ్బారావు
ప్రధాన కార్యదర్శి, AIFEPSTA

(ఇటీవల మన రాజ్యాంగ లక్ష్యాలతో 'సోషలిజం' కూడా ఒకటిగా పొందుపరుపబడింది. ఆ లక్ష్యానికి అనుగుణంగా విద్యా వ్యవస్థనుకూడా రూపొందించాలనీ, జీవిత వాస్తవాలను అది ప్రతిబింబించాలనీ, దేశప్రగతికి తోడ్పడేదిగా ఉండాలనీ, ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా దాన్ని మల్చాలనీ, పాఠశాలల్లో విద్యకూ పనికీ దగ్గర సంబంధం ఉండాలనీ దేశంతో ఆందోళన జరుగుతున్నది. నిజమైన సోషలిస్టు వ్యవస్థలో విద్యా స్వరూపం, వృత్తి విద్యల ప్రాధాన్యత గ్రహించేందుకు మచ్చుతునకగా పాఠకులకు యీ వ్యాసం అందిస్తున్నాము. సం॥)

తూర్పుజర్మనీ 3 కోట్ల జనాభాగల అధునాతన సోషలిస్టు దేశం. అది తన ప్రజల సర్వతో ముఖాభివృద్ధికి అనుగుణంగా శరవేగంతో పెరుగుతున్న విజ్ఞాన, సాంకేతికాభివృద్ధిని జోడించి విద్యా విధానాన్ని రూపొందించుకొని పురోగమిస్తున్నది. పది సంవత్సరాల పాఠశాల విద్య పూర్తి చేసిన వారికి దాదాపు 300 రకాల వృత్తి విద్యలలో శిక్షణ ఈయటానికి అక్కడ అనేక వృత్తి విద్యాలయాలు నెలకొల్పబడ్డవి. వాటి నిర్వహణకు నిపుణులతోపాటు, ఆ వృత్తి విద్యల బోధించు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, తలిదండ్రుల సంఘాల ప్రతినిధులు కమిటీగా సంయుక్త కృషి సాగిస్తున్నారు.

ఈ వృత్తి విద్యాకేంద్రాలలో శిక్షణయిచ్చే వృత్తుల్లో తరతమ భేదాలుగాని, లింగభేదాలుగాని లేవు. ప్రతి వృత్తి విద్యా గౌరవప్రదంగా భావింపబడుతున్నది. అభిరుచుల కనుగుణంగా అందింపబడుతున్నది. ఆ విద్యాలయాల్లో వృత్తి విషయ పరిజ్ఞానంతో యితర విషయ పరిజ్ఞానాభివృద్ధి కల్గించుటచే, ఆ తర్వాత కళాశాలల్లోచేరి చదువు అవకాశం కల్పింపబడింది. అందువలన యీ కేంద్రాలలో తర్ఫీదు ముగించిన వారిలో 90 శాతం ఉన్నత విద్య వెంటనే పొందగలుగుతున్నారు. అంగవైకల్యం పొందగలిగినవారికి తగిన వృత్తులలో ప్రత్యేక శిక్షణ యిచ్చే కేంద్రాలు కూడా అక్కడ అనేకం నెలకొల్పబడ్డాయి. ఆ విధంగా శక్తి, నైపుణ్యం వున్న ప్రతిమనిషీ తమదేశ పురోభివృద్ధికి తమవంతు కర్తవ్యాన్ని పూర్తిచేస్తూ ఉత్సాహ ఉత్తేజాన్ని పొందే అవకాశాలు అక్కడి విద్యా విధానంలో కోకొల్లలుగా వున్నవి.

దేశావసరాలు, బాలబాలికల శక్తిసామర్థ్యాలు, అభిరుచి, విషయ పరిజ్ఞానాల నాధారంగా తీసుకొని తలిదండ్రుల సంఘాలలో సంప్రదించి, ఏ ఏ వృత్తులలో ఎక్కడెక్కడ ఎవరెవరికి తర్ఫీదు యివ్వాలో వృత్తివిద్యా నిర్వహణ కమిటీలు నిర్ణయిస్తాయి. ప్రతియువకునికి, యువతికి సాధారణ విద్యతోపాటు వృత్తివిద్యా నైపుణ్యం అలవరచటం అక్కడి ప్రభుత్వం తన బాధ్యతగా ఎంచుతున్నది. ఆ తర్వాత ఉద్యోగావకాశాలు కల్పించి దేశ ప్రయోజనాలకు ఉపయోగించుకొంటున్నది. అనగా అక్కడ విద్యాహక్కు, పనిహక్కు అక్షరాలా అమల్లో వున్నవి. పెట్టుబడిదారీ దేశాల్లో వున్నట్లు అక్కడ నిరుద్యోగం మచ్చుకైనా కన్పించదు.

## పనిచేసుకొంటూ వృత్తివిద్యాభ్యాసం

కొన్ని వృత్తివిద్యలలో తర్ఫీదు పొందటానికి 8వ తరగతి, మరికొన్ని వృత్తివిద్యలలో తర్ఫీదు పొందటానికి 10వ తరగతి అక్కడ సాధారణ ప్రవేశార్హతలు. ఈ యోగ్యతలు లేకుండా కూడా పనులలోచేరి అనుభవం పొందినవారు కూడా వయస్సుతో నిమిత్తం లేకుండా వృత్తివిద్యా కేంద్రాలలోచేరి శిక్షణపొందే అవకాశాలు అక్కడ వున్నాయి. ప్రత్యేక తరగతులద్వారా వారి విషయ పరిజ్ఞానం, నైపుణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కృషి సాగింపబడుతున్నది. ఇతర విద్యలతోపాటు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వృత్తివిద్యలలో తర్ఫీదు పొందేవారికి 2సం॥లు, కేవలం వృత్తివిద్యలలో తర్ఫీదు పొందేవారికి 1½ సం॥కాలం అక్కడ శిక్షణ ఇవ్వబడుతున్నది.

ఈ వృత్తివిద్యాకేంద్రాలలో వారానికి రెండురోజులు పాఠ్యబోధన, మూడురోజులు ప్రాక్టికల్స్ వుంటాయి. అయితే రసాయనిక, సాంకేతిక, విద్యుచ్ఛక్తి విజ్ఞానాలతో గూడిన వృత్తి విద్యలకు అధికకాలం పాఠ్యబోధనకు ఉపయోగిస్తున్నారు. మిగతా వృత్తులలో తర్ఫీదుపొందేవారికి ఉదా: గడియారాల తయారీ, రిపేరింగు, ఉక్కుకర్మాగార వృత్తులు మొదలగువాటిల్లో అధికకాలం తర్ఫీదుకు ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా వృత్తులకు తగినట్లు కాలాన్ని విభజించి ఉపాధ్యాయులు తమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వ్యవసాయం, పండ్లతోటల పెంపకం, పశుగణాభివృద్ధి మొదలయిన వృత్తివిద్యలుకూడ మిగిలినవాటితో సమంగా పరిగణింపబడుతూ ప్రోత్సహింపబడుతున్నాయి.

## ప్రభుత్వ ప్రోత్సాహం

తర్ఫీదు పొందేకాలంలో బాలబాలికలు 100 నుండి 150 మార్కుల (జర్మన్ నాణెలు) వరకు స్కాలర్ షిప్ పొందుతున్నారు. ప్రత్యేక హాస్టల్ సౌకర్యాల్ని లక్ష పదివేలమంది ఏటేటా పొందుతున్నారు. హాస్టల్ ఖర్చులలో దాదాపు 75 శాతం ప్రభుత్వం లేదా ఆయా వృత్తి సంస్థలు భరిస్తున్నవి. ఇతర పాఠశాలలలో వలెగాక యీ హాస్టళ్ళలో భోజనానికి రోజుకు 1-10 మార్కులే చెల్లింపవలసి ఉంటుంది.

ఈ తర్ఫీదు కాలంలో సం॥నకు 30 బడిదినాలు శలవు తీసుకొని విరామ కేంద్రాలలోను, ఆట పాటలలోను, వేడుకలలోను కాలంగడిపే సదవకాశం వారికి కలిగింపబడుతున్నది. విదేశాల పర్యటన కూడా ఏర్పాటు చేయబడుతున్నది.

## ఉపాధ్యాయులు

ఆయా వృత్తులలో అనుభవజ్ఞులైన వారి పర్యవేక్షణలో, ఆయా వృత్తులలో తర్ఫీదుతోపాటు కళాశాలలలో 4 సం. కాలం బోధనా తర్ఫీదు పొందినవారే అక్కడ ఉపాధ్యాయులుగ నియమింపబడుతున్నారు. తగినంత విషయ పరిజ్ఞానం, తర్ఫీదు, బోధనా నైపుణ్యంగల వారే యీ కేంద్రాలలో ఉపాధ్యాయులుగ పని చేస్తున్నారు.

శిక్షణ కాలం ఇంకా 6 వారాలకు ముగుస్తుందనగానే వారి వారి వృత్తి నైపుణ్యాల ననుసరించి శిక్షణ పూర్తియైన పిదప ఏ కర్మాగారంలో చేరి పనిచేయాలో ఏ సహకార వ్యవసాయ క్షేత్రంలో ఉద్యోగంచేయాలో తెలియజేయటంతో పాటు ఆయా

కేంద్రాల విశిష్టతను గురించి,వారు చేయాల్సిన పనులను గురించి సవిస్తరంగా ముందుగానే అక్కడ తెలియజేయబడుతుంది.

## మహిళలకు ప్రోత్సాహం

విద్యుచ్ఛక్తి కేంద్రాలలోను, టెలిగ్రాం, టెలిఫోను, ఇన్స్యూరెన్స్, మొదలగు వృత్తులలోను ఉపాధ్యాయ వృత్తుల లోను 80 శాతం మహిళలే పని చేస్తున్నారు. అంతేగాక ఇంజన్ డ్రైవర్లుగా, యంత్రచోదకులుగా, నూలు జవుళి మిల్లులలో ఉక్కు కర్మాగారాలలో మహిళలు గణనీయంగా పని చేస్తున్నారు. శిక్షణా కాలంలోను, ఉద్యోగ కాలంలోను ప్రత్యేక సదుపాయా లెన్నో కలిగించి మహిళల్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారు.

ఈ విధంగా విద్యా హక్కు పని హక్కు గ్యారంటీ చేయటం, పని చేసుకొంటూనే విద్యాభ్యాసం సాగించే అవకాశాలు కల్పించటం, అన్ని వృత్తి విద్యలకూ సమాన గౌరవ మివ్వటం, బాలబాలికలు సర్వతోముఖాభివృద్ధిని సాధించటం, మహిళలకు ప్రత్యేక ప్రోత్సాహాన్నివ్వటం, యువతీ యువకులకు ఆశావహ భవిష్యత్తు కల్పించటం, విద్యా విధానాన్ని దేశాభివృద్ధికి అను గుణంగా రూపొందించటం అక్కడి విశిష్టతలు. సోషలిస్టు సమా జంలో మాత్రమే సాధ్యమయ్యే ప్రత్యేక విశిష్టతలు.

ఇది సోషలిజాన్ని రాజ్యాంగ లక్ష్యంగా నిర్దేశించుకొన్న మన దేశ పాలకవర్గం సాధించగలదా? ఇదీ మనముందున్న మౌలికమైన ప్రశ్న.

## కర్నూలులో విద్యాగోష్ఠి

కర్నూలు: ఫిబ్రవరి 28న ఆదివారము కర్నూలు టౌన్ హాలులో పట్టణ యస్.యఫ్.ఐ. ఆధ్వర్యమున ఉత్సాహపూరిత మైన వాతావరణంలో "విద్యాగోష్ఠి" జరిగింది. ఈ గోష్ఠికి స్థానిక ఉస్మానియా కళాశాల ఇంగ్లీషు ప్రొఫెసర్ శ్రీ కె. యస్. యస్. శర్మ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు, ఐక్యఉపాధ్యాయ పత్రికా సంపాదకులు శ్రీ మైనేని వెంకట రత్నం ప్రధాన ఉపన్యాసకులుగా విచ్చేశారు.

శ్రీ మైనేని తన ఉపన్యాసంలో నేటి మన విద్యావిధానం లోని లోపాలను సోదాహరణంగా వివరించారు. నేడు మనంనేర్చు కుంటున్న విద్యయొక్క వర్గస్వభావాన్ని వివరిస్తూ, సమాజ అవస రాలు తీర్చలేని ఈ విద్యావిధానం మారాలన్నారు. మనవిద్య పాత సంప్రదాయాలతో, మూఢనమ్మకాలతో నిండి వుండి విద్యార్థిని విజ్ఞానపు వెలుగులోకి కాక అజ్ఞానపు చీకటిలోకి నడిపేదిగా వుందన్నారు. అశాస్త్రీయమైన సిలబస్‌ను విమర్శించారు. సోషలిస్టు దేశాలలో విద్య మానవ మేధస్సును పెంచేదిగా, జిజ్ఞాసను కలిగిం చేదిగా సమాజాభివృద్ధికి తోడ్పడేదిగా వుందన్నారు. ఈ గోష్ఠిలో శ్రీ పాలూరు యల్లప్ప అడ్వకేట్, శ్రీ కె. యస్. సుబ్బరాయుడు అడ్వకేట్, శ్రీ శ్రీనివాసులు పాల్గొని నేటి మన విద్యావిధానంపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

లోపభూయిష్టమైన, అశాస్త్రీయమైన యీ విద్యావిధానానికి ప్రత్యామ్నాయంగా శాస్త్రీయ విద్యావిధానం కావాలని గోష్ఠిలో యస్.యఫ్.ఐ. పట్టణ కార్యదర్శి శ్రీ యం. బాబూరావు తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాన్ని "విద్యాగోష్ఠి" ఏకగ్రీవంగా ఆమోదించింది.

గోష్ఠిని అధ్యక్షులు సమీక్షిస్తూమనవిద్య ఈసమాజ అవసరా లకు సరిపోదన్నారు. విద్యార్థిలోకం అనేక అవలక్షణాలతో ప్రక్క దోవలుపట్టి బాధ్యతారహితులుగా తయారు కావడానికి మన విద్యా విధానం కారణం అన్నారు. ఈ అవలక్షణాలన్నీ పెట్టుబడిదారీ సమాజంయొక్క అవలక్షణాని, కాబట్టి శాస్త్రీయ సోషలిజం సాధన కొరకు విద్యార్థి ఉపాధ్యాయ ఉద్యమాలు పాటుపడా లన్నారు.

విద్యాగోష్ఠికి పట్టణంలోని వివిధ కళాశాలలనుంచి, స్కూళ్ళనుంచీ విస్తృత సంఖ్యలో విద్యార్థులు, పురప్రజలు హాజరయ్యారు. ఈ గోష్ఠి జరపడానికి ముందు పట్టణంలో ప్రచా రానికి మాత్రం పోలీసువారు అనుమతించలేదు. హాలులో మైకు పర్మిషన్ మాత్రమే మంజూరు చేశారు. యస్. యఫ్. ఐ పట్టణ అధ్యక్షులు శ్రీ టి. రవి వందన సమర్పణతో విద్యాగోష్ఠి జయ ప్రదంగా ముగిసింది.

## తెనాలి తాలూకాలో శ్రీ యం.జె.యమ్ పర్యటన

24 2-77 నుండి మూడురోజులపాటు శ్రీ యమ్. జె. మాణిక్యారావు (యమ్. యల్. సి.) తాలూకాలోని వివిధ విద్యా లయాలను సందర్శించి తమ శాసన మండలి కృషిని, వివిధ సమస్యల్ని ఉపాధ్యాయుల దృష్టికి తెచ్చారు. వారితోపాటు పర్య టనలో శ్రీ వై. యల్ నారాయణ (జిల్లా యు.టి.యఫ్ కార్యదర్శి) శ్రీ కె. నారాయణరావు(అమృతలూరు సమితి ప్రధాన కార్యదర్శి) ఇంకా ఇతర సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. చివరికి తెనాలి మునిసిపల్ హైస్కూలులో పట్టణోపాధ్యాయుల సమావేశంలో కూడ పాల్గొన్నారు. జె. సి. టి. ఎ. పక్షాన వేలాది కార్డులు, టెలి గ్రామ్‌లు పని గంటలు పని దినాల తగ్గింపుకై కార్యక్రమం నడిచిన తర్వాతనే అవి తగ్గించుటకు ముఖ్యమంత్రి వాగ్దానం చేశారనీ, ఉద్యమం లేనిదే యమ్.యల్.సి. ఒక్కరే ఏమీ చేయ లేరని ఉద్బోధించారు. ప్రతి స్కూలులోను అన్ని సమస్యల పరిష్కారానికి జె.సి.టి.ఎ ను బలపరిచి ముందుకు తీసుకు వెళ్ళ వలసిందిగా శ్రీ యమ్.యల్.సి. గారిని కోరుతూ దానికి తమ సంపూర్ణ సహకారాన్ని టీచర్లు తెలియజేశారు.

గుంటూరులో ఎయిడెడ్ సమస్యలపై ప్రదర్శన

రాష్ట్రంలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల ఉపాధ్యా యేతర సిబ్బంది సమస్యలపై గుంటూరులో యన్.జి.ఓ. హోమ్ నుండి ప్రదర్శనతో హెచ్.ఆర్.ఎ. యివ్వాలని ఫ్యామిలీ బెనిఫిట్ స్కీము యివ్వాలని, డి. ఎ. మెర్జడ్ స్కేలు ఉపాధ్యాయేతర సిబ్బందికి వెంటనే యివ్వాలని, లిబరలైజ్డు పెన్షన్ యివ్వాలని కోరుతూ నినాదాలతో కలెక్టరు పి. ఎ. గారికి, డి.యి.వో గారికి మెమోరాండము యివ్వడమైనది.వారుదాన్ని ప్రభుత్వానికిపంపుటకు, అంగీకరించారు.ప్రదర్శనకు శ్రీయం.జె.మాణిక్యారావు నాయకత్వం వహించారు. జిల్లాలోని U.T.F. తో సహా అన్ని సంఘాల నాయ కులు దానిలోపాల్గొన్నారు.సమావేశములో-అన్నిసంఘాలతో సంప్ర దించి భవిష్యత్ కార్యక్రమం నిర్ణయించుటకు తీర్మానించారు.

సన్మానం: ప.గో. జిల్లా సమిశ్రగూడెం సమితి U.T.F. శాఖ అధ్యక్షుడు, దొమ్మేరు సమితి ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులునైన శ్రీ పి. ఆర్. వి. కృష్ణారావుగారిని ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి శ్రీ జిల్లా కలెక్టర్‌గారు రు. 100/- లు బహుమతిగా ఇచ్చి, దుశ్శాలువాలు కప్పి సన్మానించారు.

# పాఠ్యగ్రంథాలూ—తీరుతెన్నులూ

## పనికిమాలిన తెలుగు పాఠ్యగ్రంథాలు

శ్రీ టి. యస్., తెలుగు పండిట్

మన పాఠ్యగ్రంథాలు......ముఖ్యంగా తెలుగు పాఠ్యగ్రంథాలు పుక్కిటిపురాణాలతో, గుడ్డినమ్మకాల్ని ప్రోత్సహించే అశాస్త్రీయ విషయాలతో, సంఘ పురోభివృద్ధి నాటంకపరిచే మూఢభావాలతో నిండిఉన్నయ్. ఓ ప్రక్క మానవ ప్రయత్నాన్ని ప్రోత్సహించే 'సోషలిజా'న్ని రాజ్యాంగ లక్ష్యంగా స్వీకరించటం, మరో ప్రక్క దాన్ని దిగజార్చే పాఠ్యగ్రంథాల్ని రూపొందించటం!

## వీళ్ళా ఆదర్శప్రాయులు

పిల్లల్లో అనుకరణ స్వభావం అధికంగా వుంటుందని మానసిక శాస్త్రం చెప్తున్నది. విద్యార్థి తాను నేర్చుకొన్నది ఒకప్పుడు లేకున్నా ఒకప్పుడు అనుకరింపజూస్తాడు. అట్టి విద్యార్థిమీద పూర్వసంప్రదాయాల పేరుతో, ప్రాచీన సంస్కృతిపేరుతో చెత్తను నెత్తిన రుద్దటం, కుట్రలు కుతంత్రాలు పన్నేవారిని, నిరంకుశుల్ని ఆదర్శంగా చూపటం దారుణం.

6 వ తరగతి తెలుగులో 'నాయకురాలు నాగమ్మ' 7 వ తరగతి ఉపవాచకం 'విప్లవ వీరుల్లో' నెపోలియన్ అటువంటి పాఠాలే. నాయకురాలి పాఠంనిండా ఆమె చేసిన కుట్రలూ కూహకాలే ఎక్కువగా ఉన్నయ్. స్త్రీ యొక్క ఆధిక్యత ఉగ్గడించాలనుకొంటే కుట్రలూ కుతంత్రాలూ పన్ని స్వార్థానికై చేయరాని పనులు చేసిన నాగమ్మ పాఠాన్నే పెట్టాలా? అంతకంటె ఆదర్శ మహిళలు దొరకరా? నిజంగా నాగమ్మ తెలివి తేటలు పిల్లలకు వంటబడితే అచ్చం శకునుల్లా తయారవుతారు.

అలాగే నెపోలియన్ ఎంత విప్లవ కారుడని చెప్పుకొన్నా చివరిదశలో నియంతగా మారేడు. అలాంటప్పుడు జాతిపితలని చెప్పుకోబడే గాంధీ, లెనిన్‌ల సరసన కూర్చోబెట్టటం పాఠానికిచ్చిన శీర్షికకు అపార్థం చెప్పినట్టే అవుతుంది.

## మూఢనమ్మకాల ప్రోత్సాహం

గ్రహపాటులు, శకునాలు పాతకాలపు అజ్ఞాన అవశేషాలు పాఠాలనిండా వాటి ప్రోత్సాహమే. 6 వ తరగతి తెలుగు గ్రంథకర్తలు తమ తొలిపలుకుల్లో 'విజ్ఞాన తృష్ణగల చిత్తవృత్తి విద్యార్థుల కేర్పడుట మా లక్ష్యాలలో నొకటి' అని పేర్కొన్నారు. కాని పాఠాల్లో అన్నీ అజ్ఞాన జనిత మూఢభావాలే. చంద్రహాసుని పాఠంలో 'అతడు మూలా నక్షత్రంలో పుట్టేడనీ....ఆ గండదోషంతో తండ్రి మరణించాడ'ని వ్రాశారు. మానవ జీవితంమీద చెడునక్షత్రాల ప్రభావం ఉంటుందనే మాట అశాస్త్రీయం. నక్షత్రాల్లో చెడువికూడా ఉంటాయని విద్యార్థికి బోధించటం వైజ్ఞానిక దారిద్ర్యమే కారణం. అలానే 6 వ తరగతి తెలుగులో 'వరాహ మిహిరుని' పాఠంలో 'అతనికి పందివల్ల గండమున్నదనీ, పందిబొమ్మతో ఆడుతూ అది మీదబడి మరణించాడ'ని చెప్పబడింది. బొమ్మలు ప్రాణాలు తీస్తాయా? 'పృష్ఠతాడనాత్ దంతభంగః' అన్నట్లుంది కారణం.

## దివినుండి భువికి....భువినుండి దివికి

6వ త. తెలుగులో "కుంతి నోము" పాఠంలో అర్జునుడు ఇంద్రునికి లేఖ పంపుతూ "ఐరావతాన్నీ, కామధేనువునూ, కల్పతరువునూ, అప్సరసన్నీ పంపా"లంటాడు. అవి పైనుండి కిందికి దిగుటకు "బాణాల మెట్లదారి నిర్మిస్తాడు.

అలానే "ఆకాశయాన" పాఠంలో "పూర్వము తపస్సుచేత సాధించిన శక్తుల (పక్షిలా ఎగురుట,గాలిలో తేలిపోవుట)ను మనుష్యుడు యంత్రము మూలమున నేడు ప్రదర్శించుచున్నాడు" అని ప్రారంభిస్తాడు.

ఇటువంటి పుక్కిటిపురాణాలతో పాఠ్య గ్రంథకర్తలు బిడ్డల "వైజ్ఞానిక చిత్తవృత్తి"ని సాధింపగలరా? వైజ్ఞానిక పరిణామ చరిత్ర అంతా ఉత్తదే అనుకోవాలా? ఇప్పటికీ ఏయంత్రం కనిపెట్టినా "అది ఫలానా పురాణంలో వుంది, ఇది ఫలానా శాస్త్రంలో వుంది" అని చెప్పుకోవటం, తృప్తిపడటం కొందరికి రివాజయిపోయింది. బహుశా యీ గ్రంథకర్తలుకూడా ఆ శ్రేణికి చెందుతారేమో! ఎంతసేపటికీ "మా తాతలు నేతులు తాగేరు, కాదంటే మా మూతులు వాసన చూడండి!" అనే మన సత్వం తప్ప వైజ్ఞానిక దృష్టి కలిగించటంగాని, బిడ్డల మానసిక వికాసాన్ని పెంపొందించటంగాని యీ పాఠ్య లక్ష్యాలుగాలేవు.

## ధర్మాధర్మాలు


6వ త. తెలుగు ఉపవాచకంలో "ఆనాడు ఎదురెదురుగా నిల్చి యుద్ధము చేయుట ధర్మ పద్ధతి. ఈనాడు చాటున నక్కి మారణాయుధాలు గుప్పి మానవ నాశనముచేయుట కాల స్వభావము!" అంటారు పాఠ్యగ్రంథకర్తలు.

ఆ పాఠంలోనే "భీష్ముని కెదురుగా శిఖండిని నిల్పి కిరీటి అధర్మమార్గంలో భీష్ముణ్ని వధించటం" వర్ణిస్తాడు. ఇవి పరస్పర విరుద్ధంగా లేవా?

అదే పాఠంలో గంగా శంతనుల శృంగార సన్నివేశాలు (ఎ. సర్టిఫికెట్ ఇవ్వదగినవి) ఇష్టానిష్టాలతో నిమిత్తం లేకుండా కన్నెపిల్లల నెత్తుకురావటం మొదలయిన విషయాలు ఉన్నాయి. ఇవి బాలుని ధర్మప్రవృత్తిని, సౌశీల్యాన్ని పెంపొందిస్తాయా? ఉపవాచకమంటే కాకమ్మ కథలేనా?

ఈ విధంగా పాఠ్యగ్రంథాలనిండా "దేవుడితో అప్పులిప్పించటం, దివికీ భువికీ వంతెనలు కట్టటం, గ్రహాల ప్రభావాలు, శకునాల విడ్డూరాలు, అంతా మన పూర్వులే సాధించారనే మనస్తత్వం, అదృష్టాన్ని జాతకాన్ని పైకి తేవటం....ఎన్నో అభూత కల్పనలలో అశాస్త్రీయ విషయాలు నిండివున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే తెలుగు పాఠ్యగ్రంథాలు పనికిమాలిన చెత్తకుప్పలు!

వైజ్ఞానిక దృక్పథాన్నీ, తార్కికశక్తినీ పెంపొందించాల్సిన పాఠ్యగ్రంథాలు యీవిధంగా రూపొందించటం మాటలకీ చేతలకీ ఎంతదూరం ఉందో మనకు నిరూపణ చేస్తున్నాయి. మనతాత తవ్విన బావిగాఇట్టి ఉప్పునీరైనా తాగుదాం! అనుకొంటే మన గతి ఇంతే!




# పుట్టిన తేదీ, పేరు మార్చుకోవటం

శ్రీ బి. నరసింహారావు

"నా సర్టిఫికెట్‌లో పుట్టినతేదీ మార్చుకోవాలి. దానిని ఎట్లా మార్చుకోవాలో తెలియజేయండి"-అనీ, "నా పేరు సర్టిఫికెట్‌లోది మార్చుకోవాలి, పద్ధతి తెలియజేయండి" అనీ తరచు మా కార్యాలయానికి ఉత్తరాలు వస్తున్నాయి. అందువల్ల దానికిసంబంధించిన నియమాలు యిస్తున్నాం.

• • •

పుట్టినతేదీ, పేరు మార్పులకు సంబంధించిన నియమాలను మన రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.యం.యస్. నెం. 1263 (ఎడ్యుకేషన్) తేదీ 6-5-1951లో పొందుపరచింది.

ఇందులో మూడుభాగాలున్నాయి. "ఎ" భాగంలో యస్.యస్.యల్.సి., యస్.యస్ సి. మొదలయిన సర్టిఫికెట్లలో పుట్టిన తేదీ మార్చే విధానం, "బి" భాగంలో పాఠశాలకు సంబంధించిన రికార్డులలో పుట్టినతేదీ మార్చే విధానం, "సి" భాగంలో పేరు, ఇంటిపేరు, తండ్రిపేరు మొ॥ మార్చే విధానాలు పొందుపరుపబడ్డాయి.

## 1) సెకండరీ సర్టిఫికెట్‌లో పుట్టినతేదీ మార్పు:

ఈ మార్పుకు ప్రభుత్వానికి మాత్రమే అధికారం వుంది. అభ్యర్థిగాని, తల్లిగాని, తండ్రిగాని, ఇద్దరూలేనపుడు సంరక్షకులు దీనికి దరఖాస్తు పెట్టుకోవాలి. ఆ దరఖాస్తును విద్యార్థి పబ్లిక్ పరీక్షకు కూర్చున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుని ద్వారా పంపుకోవాలి.

దరఖాస్తుతోపాటు పాఠశాల రికార్డులలో పుట్టినతేదీ మార్పును పంపవలసిన 5 పత్రాలు (ఆ వివరాలు తర్వాతి అంశంలో వివరిస్తున్నాం) విద్యార్థి యస్. యస్. యల్. సి. లేక యస్.యస్.సి. అసలు ప్రతి పంపించాలి. అందులో యేవయినా జతపరచకపోతే అందుకు కారణాలు వివరించాలి.

ప్రధానోపాధ్యాయుడు దరఖాస్తును డి. యి. ఓ గారిద్వారా పాఠశాలల విద్యా డైరెక్టర్‌గారికి పంపుతారు. డి.యస్.ఇ గారు దానిని విద్యార్థి జన్మించిన జిల్లా కలెక్టర్‌గారికి పంపుతారు. ఆయన దరఖాస్తులో ఇచ్చిన వివరాలపై పూర్తి విచారణ జరిపించి, తన అభిప్రాయాలతో విచారణ అసలు ప్రతిని మరల డి. యస్. ఇ కి పంపుతారు. ఆయన కలెక్టర్ పంపిన రిపోర్టు ప్రతిని, దరఖాస్తును, తన అభిప్రాయాలతో విద్యాశాఖకు పంపుతారు. విద్యాశాఖ తుది ఉత్తరువు లిస్తుంది.

## 2) పాఠశాలా రికార్డులలో పుట్టిన తేదీ మార్పు

ప్రాథమిక తరగతులలోను, అప్పర్ ప్రైమరీ తరగతులలోను చదివే విద్యార్థుల పుట్టిన తేదీ మార్చే అధికారం డి.యి.ఓ గారికి ఉన్నది. ఉన్నత తరగతులలో (8, 9, 10) చదివే విద్యార్థుల పుట్టిన తేదీ మార్చే అధికారం విద్యాశాఖ డైరెక్టర్(డైరెక్టర్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) గారి కున్నది.

పాఠశాల హెడ్మాస్టర్‌ద్వారా తగు అధికారికి తండ్రిగాని, తల్లిగాని ఇద్దరూ లేనప్పుడు సంరక్షకులుగాని విద్యార్థి పుట్టినతేదీ మార్పును దరఖాస్తు పెట్టుకోవాలి. దానితోపాటు యీ క్రిందివి పంపాలి.

(1) విద్యార్థి జన్మించిన గ్రామం లేక మునిసిపాలిటీ యొక్క జనన రిజిస్టరులో విద్యార్థికి సంబంధించిన ఎంట్రీ యొక్క నకలు.

(2) పై ప్రతిలోని పుట్టినతేదీ విద్యార్థిదేనని దరఖాస్తుదారు యిచ్చే ప్రమాణపత్రం (* దీని నమూనా జి. ఓ. అనుబంధం I లో ఈయబడింది) అది ఒక గజిటెడ్ ఆఫీసర్‌తో ధృవీకరింపబడాలి.

(3) విద్యార్థి తలిదండ్రులకు కలిగిన మొత్తం (బ్రతికివున్న, చనిపోయిన) సంతానం, వారి పుట్టిన తేదీలు తెలియజేస్తూ దరఖాస్తుదారుచేత యింకో ప్రమాణపత్రం(* దాని నమూనా జి.ఓ. అనుబంధం II లో ఈయబడింది) ఇదికూడా ఒక గజిటెడ్ ఆఫీసర్‌తో ధృవీకరింపబడాలి.

(4) పాఠశాల ఎడ్మిషన్ రిజిష్టర్‌లో విద్యార్థి ప్రవేశించినపుడు వ్రాసిన వివరాల ధృవీకరణ ప్రతి.

(5) పాఠశాలలో ప్రవేశించినపుడు విద్యార్థి సమర్పించిన టి. సి. లేక రికార్డుషీట్ యొక్క అసలుప్రతి. (ప్రైవేటుగాచేరిన విద్యార్థులకు ఇది వర్తించదు).

—యీ ఐదు దరఖాస్తులతోపాటు పంపాలి.

పై 1,4,5 లలో ఏవైనా దరఖాస్తుకు జతపరచలేకపోతే దానికి కారణాలు వివరిస్తూ అర్జీదారు దరఖాస్తు పంపుకోవచ్చు.

డి.యి.ఓ గాని డి. యస్. ఇ గాని తగు విచారణ జరిపిన అనంతరం విద్యార్థి పుట్టిన తేదీ మార్పును తగు ఉత్తర్వులిస్తారు.

పాఠశాలలో ప్రవేశించిన తర్వాత రెండు సంవత్సరాలు దాటితే పుట్టిన తేదీ మార్పుకు అవకాశంలేదు.

## 3) పేరు, ఇంటిపేరు మార్పు

పాఠశాలలోగాని, విద్యాశాఖకు సంబంధించిన కార్యాలయాలలోగాని జరిగిన పొరపాట్లు లేక గుమాస్తాలు చేసిన పొరపాట్లు మాత్రమే సెకండరీ సర్టిఫికెట్‌లో అభ్యర్థి ఇంటిపేరు, పేరు, తండ్రి పేర్లకు సంబంధించినవి మార్చబడతాయి. ఇతరమైన మార్పులు చేయబడవు.

తన పేరుగాని, ఇంటిపేరుగాని, తండ్రి పేరుగాని మారినపుడు అభ్యర్థి తన స్వంతఖర్చుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెజెట్‌లో ఆ మార్పును ప్రకటించుకొని దాని ప్రతిని సర్టిఫికెట్‌కు జతపరచుకొని ఉంచుకోవాలి.

అంతేగాని సర్టిఫికెట్‌లో మార్పు జరుగదు.

* (జి. ఓ. అనుబంధం I, II లు 25 వ పేజీలో వున్నవి.)

# జీవిత చందాలు



నెం. 106
శ్రీ పి. వెంకటరెడ్డి
నడిగూడెం, నల్గొండజిల్లా



నెం. 107
శ్రీ గ్రంధి వెంకటరావు
భీమవరం, ప. గో. జిల్లా



నెం. 112
శ్రీ పి. యస్. సూర్యనారాయణ మూర్తి
భీమవరం ప. గో. జిల్లా

108
శ్రీ వై. నరసింహమూర్తి
వేండ్ర, ప. గో. జిల్లా

109
శ్రీ యస్. రామకృష్ణ
మొగల్లు, ప. గో. జిల్లా

110
శ్రీ వి. వెంకటపతిరాజు
బలుసుమూడి, ప. గో. జిల్లా

113
శ్రీ కల్లూరి దుర్గాప్రసాదరావు
వేండ్ర అగ్రహారం, ప.గో.జిల్లా

114
శ్రీ పి. సూర్యనారాయణరాజు
ప. గో. జిల్లా



శ్రీ కటకంశెట్టి ఆదినారాయణ
మామిడికుదురు తూ. గో. జిల్లా

—అందరికీ మా అభివందనాలు

## వివాహ కానుక

చి॥ లక్ష్మీకాంతారావు (అమలాపురం తాలూకా, రాయగుంట చెరువు, శ్రీ బి. మాధవరావుగారి సోదరుడు) చి॥ సౌ॥ అన్నపూర్ణ (కొత్తపేట సమితి యు టి యఫ్ అధ్యక్షులు శ్రీ ఎ. సుబ్బారావుగారి కుమార్తె)ల వివాహ సందర్భాన 29-1-77న చెరొక రు. 29 మొత్తం రు. 58 లు కానుకగా ఇచ్చారు. —వధూవరులకు మా శుభాకాంక్షలు

## సన్మానం

బిక్కవోలు సెంటర్: 22-1-77న రామచంద్రపురం తాలూకా బిక్కవోలు సెంటర్‌లో స్థానిక ప్రైమరీ స్కూలు హెడ్మాష్టరు శ్రీ కె. బలరామమూర్తిగారి అధ్యక్షతన పదవీ విరమణ చేసిన శ్రీ పి. నరసింహంగార్కి నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంలో శ్రీ పి. అప్పారావు, శ్రీ యమ్. రామచంద్రరావు, శ్రీ ఎల్. సన్యాసిరావు, శ్రీ పి. జానకిరాం సన్మానితుని కొనియాడుతూ ప్రసంగించారు.

తిరుమలాయ పాలెం సమితి: ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం సమితిలో సభ్యత్వం పూర్తి చేయటమేగాక పాతర్లపాడు, తెట్టెలపాడు, తీర్థాల, యం. వెంకటాయపాలెం, గోళ్ళపాడు, మల్లెమడుగు, బోదులబండ, గోపాలరావుపేట, మంచుకొండబచ్చోడు, పైనంపల్లి, బీరోలు, తెల్దారుపల్లి, పాలేరు సెంటర్లలో సంఘ నూతన నిర్మాణంకూడ జరిగింది. ఉద్యమ చైతన్యంతో సహకరించిన కార్యకర్తలందరికి సమితి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. పురుషోత్తంరావుగారు తమ అభివందనాలను తెలియజేశారు.

# 5, 4, 3, 2, తరగతులకు పరీక్షా పత్రములు సిద్ధముగా నున్నవి

ఉపాధ్యాయ సోదరీ, సోదరులారా !

యు. టి. యఫ్. తూర్పు గోదావరిజిల్లా శాఖ పక్షాన తయారు చేసిన అర్ధ సంవత్సర ప్రశ్నా పత్రములు తీసుకొని ప్రోత్సహించిన మీ అందరికి అభివందనములు.

1977 సంవత్సరాంతపు పరీక్షా పత్రములు మీ సూచనలు, సలహాల మేరకు యస్. ఇ. ఆర్. టి. మోడలులో తయారయినవి.

వీటిద్వారా మిగిలిన ప్రతి పైసా యు. టి. యఫ్. కే చెందుతుంది. కావున కార్యకర్తలు, అభిమానులు మరింత ప్రోత్సాహంతో సహకరించ ప్రార్థన. సొమ్ము ముందుగా పంపిన వారికి పోస్టలు ఖర్చులు ఉచితము.

రేట్లు : 5 త. 0-35, (హిందీతో) 4 త. 0-25, 3 త. 0-15, 2 త. 0-15.

ఇట్లు,

ఎ. లెనోర, కరస్పాండెంటు,

యు. టి. యఫ్. ఎగ్జామినేషన్ సెంటర్, ఎంప్లాయీస్ హోమ్, అమలాపురం - 533220.



# JAYA PRAKASH TAILORS

*Raja Ram Mohanroy Road, KAKINADA - 1.*

**H/o Prakash Tailors Amalapuram**

**Up - To - Date For Moderate And The Punctual.**



# VINAR TAILORS

Krishna Emporium Buildings

KAKINADA - 1.


## గుంటూరు జిల్లాలో యు. టి. యఫ్. నూతన శాఖలు

బాపట్ల తాలూకా : గుం. జిల్లా బాపట్ల తాలూకా యు.టి.యఫ్. శాఖ కన్వీనింగ్ బాడీ యీ క్రింది వారితో ఏర్పడింది. కన్వీనర్ శ్రీ అళ్ళ వెంకటేశ్వరరావు, సభ్యులు సర్వశ్రీ కె. శివరామకృష్ణ, యమ్. రామకోటేశ్వరరావు, ఆర్. అమ్మారావు, పి. సత్యానందం, యమ్. కృష్ణమూర్తి, టి. విష్ణువర్ధనరావుగార్లు.

నర్సరావుపేట సమితి : సమితి యు. టి. యఫ్ శాఖ కన్వీనర్ శ్రీ షేక్ ఖాసింసాహెబ్, ఇతర సభ్యులు, యమ్. శామ్యూల్, పి. బాలరాజు, కె. బాలిరెడ్డి, జి. వీరయ్య, యస్. లక్ష్మీనారాయణ, ఆర్. ఆశీర్వాదం, సి హెచ్. కోటేశ్వరరావుగార్లు.

ఏజన్సీ సమితులలో పర్యటన: తూర్పుగోదావరిజిల్లా ఏజన్సీ సమితులలో శ్రీ పి.బి ముత్తారావు U.T.F. జిల్లాశాఖ అధ్యక్షులు 5-2-77 తేదీని అడ్డతీగల, 12-2-77 తేదీని మారేడుమిల్లి సెంటరులోను, 19-2-77 తేదీని ఆర్. చోడవరం సమితి, దేవిపట్నం సెంటరులోను, ఉపాధ్యాయ సంఘ సమావేశములలో పాల్గొని ఆయా సమితులలో ఉపాధ్యాయుల సమస్యలమీద బి.డి.ఒ లకు మెమోరాండాలు సమర్పించిరి.

19-2-77న చోడవరం బి.డి.ఒ. గార్కి శ్రీ ముత్యాలరావు గారి నాయకత్వమున శ్రీ జి. ముత్యాలు, యస్. యస్. శివరావు గార్లతో ఏజన్సీ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలు సమర్పించిరి. శ్రీ బి. డి. ఒ. సావధానముగా విని, సాధ్యమైనంత త్వరలో పరిష్కారము చేస్తామని తెలియజేశారు. ఏజన్సీ 4 సమితులలోగల ఉపాధ్యాయులు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాసభ ఏజన్సీ ఆర్. చోడవరంలో వచ్చే ఏప్రిల్ నెలలో జరుపుటకు నిర్ణయించి ఆహ్వానసంఘమును ఏర్పాటుచేసిరి.




## పరీక్షా ఫలితాల టార్గెట్ నిర్ణయించి ఉపాధ్యాయుల్ని శిక్షిస్తామనటం దారుణం

### ఎయిడెడ్ టీచర్ల గ్రాంట్లు వెంటనే రిలీజ్ చేయాలి యు.టి.యఫ్ సబ్ కమిటీ సమావేశం డిమాండ్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సబ్ కమిటీ సమావేశం విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో ఫిబ్రవరి 12న శ్రీ కె. నారాయణరావుగారి అధ్యక్షతన జరిగింది. ముందుగా రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ మరణానికి సమావేశం సంతాపం తెలిపింది. పిదప శ్రీ ఎ. వెంకటస్వామి. శ్రీ మైనేని వెంకటరత్నంగార్లు కార్యదర్శి నివేదిక, పత్రికా నివేదికలు సమర్పించారు. దాని పై చర్చలలో పాల్గొంటూ శ్రీయుతులు యం.నరహరి, యన్. సీతారామాచారి, కె. తిరుపాలు, యస్. ఆర్. పోలిశెట్టి, జి. లక్ష్మయ్య, టి. అంజిరెడ్డి ప్రభృతులు తమ తమ ప్రాంతీయ రిపోర్టులు యిచ్చి తగు సూచనల్ని చేశారు.

తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల్ని కలవరపెడుతున్న సమస్యల్ని చర్చించి యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

పాఠశాలలలో పరీక్ష ఫలితాలపై టార్గెట్ ఫిక్స్ చేయటం- ఆ మేరకు రాకపోతే ఉపాధ్యాయుల్ని శిక్షిస్తామనటం విద్యారంగంలో అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుందని, పరీక్ష ఫలితాలు ఉపాధ్యాయ లొక్కరిపై నే ఆధారపడి లేవుగాన, ప్రభుత్వం వెంటనే అట్టి ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని కోరారు.

ఎయిడెడ్ టీచర్లకు డిశంబరునుండి చెల్లింపవలసిన జీతాల గ్రాంట్లు వెంటనే రిలీజ్ చేయాలని, వారికి కుటుంబ సంక్షేమ పథకం వెంటనే అమలు పరచాలని, ఎయిడెడ్ పాఠశాలల్లోని నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు మెర్జ్‌డ్‌స్కేళ్ళు యివ్వాలని, లిబరలైజ్‌డ్ పెన్షన్ పథకం అమలుపరచాలని, ఎయిడెడ్ సిబ్బందికి ప్రభుత్వ స్థానిక సంస్థలలోని తోటివారితో సమానంగా హెచ్. ఆర్. ఎ. అమలుపరచాలని డిమాండ్ చేశారు.

అన్‌ట్రయిన్డ్ ఉపాధ్యాయుల్ని కంటిన్యూచేస్తూ ఉత్తర్వులివ్వాలని, అన్ని కేడర్ల ఉపాధ్యాయులకు సెలక్షన్‌గ్రేడ్ సౌకర్యం కలుగజేస్తూ 76సం॥ పోస్టులు విడుదలచేయాలనీ, కంపల్సరీ డిపాజిట్ స్కీము రద్దుచేయాలనీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్లకు 10వ తరగతి కావాలనే నిబంధన తొలగించాలనీ నేటివిటీ ఉత్తర్వు నిర్బంధ రిటైర్‌మెంట్ ఉత్తర్వులు తొలగించాలనీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలలోని టీచర్ల సర్వీసును క్రమబద్ధం చేయాలనీ, ప్రభుత్వోద్యోగులు పొందుతున్న సౌకర్యాలను ఉపాధ్యాయు లందరికీ వర్తింపజేయాలనీ సమావేశం కోరింది.

సంఘ ఆఫీసు బేరర్లను హెడ్‌క్వార్టర్స్‌లో ఉంచాలనే నిబంధనను, వారికి స్పెషల్ సి. యల్. ఇచ్చే సౌకర్యాన్ని అన్ని సంఘాల కార్యకర్తలకు అమలుపరచాలని ఆ సమావేశం కోరింది.

## చిత్తూరు జిల్లాలో యమ్. యల్. సి. పర్యటన సమస్యలపై అధికారులతో రాయబారాలు

25-2-77 న శ్రీ యమ్. మాధవరావు (యమ్.యల్.సి.) గారు జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ యమ్. కృష్ణంనాయుడు, ప్రధాన కార్యదర్శి సి. మహదేవరెడ్డి, తిరుపతి పట్టణశాఖ కార్యదర్శి శ్రీ సేతు మాధవరావుగార్లతో కలసి తిరుపతి మునిసిపల్ కమిషనర్‌తో వివిధ సమస్యలపై రాయబారాలు జరిపేరు. 1970 పంచాయత్ ఎన్నికల సందర్భంగా రావలసిన 30 రోజుల ఎరెన్డ్ లీవు త్వరలో క్రెడిట్ చేస్తామని, ఇతర సమస్యలుకూడ సత్వరంగా పరిష్కరిస్తామని కమిషనర్‌గారు హామీ యిచ్చారు.

తరువాత జిల్లాశాఖ అధ్యక్ష కార్యదర్శులతో కలిసివెళ్ళి 26-2-77 న చిత్తూరు పట్టణంలోని విద్యాలయాల్ని సందర్శించారు. ఉపాధ్యాయులు విరివిగా యు.టి.యఫ్. లో చేరి అపూర్వ సహకారం తెలిపేరు. 26 సాయంత్రం జిల్లా పరిషత్ డిప్యూటీ సెక్రటరీగారిని కలిసి ప్రధానోపాధ్యాయుల ప్యానల్ లిష్టు ప్రకటించాలని, 1964, 1970 పంచాయితీ ఎన్నికల లీవు, 1973 సమ్మర్ ఎరెండ్ లీవు టీచర్లందరికి క్రెడిట్ చేయాలని, పి.యఫ్. స్లిప్పులు సక్రమంగా జారీ చేయాలని, సెలక్షన్ గ్రేడ్ అమలు చేయాలని, ఇంక్రిమెంట్ల ఎరియర్లు టి.టి.ఎ. బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, జి. ఓ. 180 ని అమలు చేయాలని, అన్ని కేడర్ల వారి సీనియారిటీ లిష్టులు తయారు చేయాలనీ, 1-4-68 పూర్వపు ఎరియర్స్ ఇవ్వాలనీ, జూనియర్ తెలుగు పండితుల, యల్. టి. ల ప్రొబేషన్ పీరియడ్ డిక్లేర్ చేయాలని మొదలగు వివిధ వ్యక్తిగత, జనరల్ సమస్యల్ని గురించి మెమోరాండం ఇచ్చారు. శ్రీ డి. యస్. గారు సావధానంగా విని అన్ని సమస్యల్ని త్వరితంగా పరిష్కరింపగలమని హామీ యిచ్చారు.

చిత్తూరు పట్టణ క్యాంపెయిన్‌లో జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతోపాటు ఉపాధ్యక్షులు శ్రీమతి యమ్. పుష్పానాయుడు, కార్యదర్శి శ్రీ పి. నరసింహులరాజు, కార్యవర్గ సభ్యులు శ్రీ టి. కృష్ణమనాయుడు, శ్రీ వి. చెంగల్‌రెడ్డి ఇతర పట్టణ కార్యకర్తలు సహకరించి జయప్రదం చేశారు.

### యునైటెడ్ స్కూలు ఆర్గనైజేషన్ కమీషనరుగా యు.టి.యఫ్. కార్యకర్త ఎన్నిక

ఇటీవల (సెప్టెంబరు) ఢిల్లీలో జరిగిన యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషను సమావేశాలలో రెండవ కమీషను చైర్మనుగా యు.టి.యఫ్ నల్లగొండజిల్లాశాఖ కార్యదర్శి శ్రీ జయప్రతాపరెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక విద్య-దాని లక్ష్యాలు అన్న అంశాన్ని చర్చించింది. అదే జిల్లాకుచెందిన మరొక కార్యకర్త శ్రీ వెంకటకిషన్ ఈ కమీషనుకు రిపోర్టరుగా యెన్నికయ్యారు.

# అనంతపురంజిల్లాలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావం

## సింగరాజు ఫెడరేషన్‌కు పలువురు సీనియర్ కార్యకర్తల మూకఉమ్మడి రాజీనామాలు

అనంతపురంజిల్లా ఉపాధ్యాయ ఉద్యమ కార్యకర్తల సమావేశం 21-2-77న అనంతపురం యన్. జి. ఓ. హోమ్‌లో జరిగింది. జిల్లాలో ఉద్యమ నిర్మాతలు, సీనియర్ కార్యకర్తలు అనేకులు దానికి హాజరయ్యారు. ఆ సమావేశానికి రాష్ట్రపతి జాతీయ బహుమతి గ్రహీత, ఉత్తమ ఉపాధ్యాయులు అగు శ్రీ యస్. ఓబిశేషుగారు అధ్యక్షత వహించారు. కార్యకర్తలు తమ రిపోర్టుల్లో శ్రీ సింగరాజుముఠాయొక్క విచ్ఛిన్నకర చర్యలను సోదాహరణంగా వివరిస్తూ జిల్లాలో చిరకాలంనుండి ఉపాధ్యాయులకు సేవచేస్తూ ఉత్తమ త్యాగ సాంప్రదాయాలను నెలకొల్పి ఉద్యమ నిర్మాతగా గణుతికెక్కిన శ్రీ బి. వెంకటసుబ్బయ్యగారిపై అపప్రచారాలు సాగించిన ఘటనల్ని గర్హించారు. అరాచకముఠాలకు నాయకత్వం వహించి త్యాగులైన కార్యకర్తల్ని దెబ్బకొట్టే శ్రీ సింగరాజు చర్యల్ని ఖండించారు. ముఠాతత్వాలను ప్రేరేపిస్తున్న శ్రీ సింగరాజువలన జిల్లాలో ఉద్యమ ఉత్తమ సాంప్రదాయాలు నశించిపోయాయని, ఉపాధ్యాయ సమస్యా పరిష్కారం వెనుకబడుతున్నదని అందువలన శ్రీ సింగరాజుముఠా ఫెడరేషన్‌కు రాజీనామా యిచ్చి తామంతా కేటగిరీ, ప్రాంతీయ పరిధుల్ని దాటి పోరాట సంస్థగా ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరిస్తున్న యు. టి. యఫ్. లో సభ్యులుగా చేరుతున్నామని సభలో ప్రకటించారు.

శ్రీ బి. వెంకటసుబ్బయ్యగారు జిల్లా ఉద్యమాన్ని సమీక్షిస్తూ పేరుకుపోయిన ఉపాధ్యాయ సమస్యల్ని పరిష్కరించే పద్ధతుల్ని వివరించారు. 1975లో రాష్ట్ర మహాసభలకు పనూలైన వేలాది రూపాయలకు శ్రీ సింగరాజు, వారి ప్రతినిధి శ్రీ యోహాన్ 2 సం॥లు కావచ్చినా అకౌంట్లు చెప్పక నిబంధనావళికే కళంకం తెచ్చారనీ, యమ్.యల్.సి. అభ్యర్థి నిర్ణయం విషయంలో ప్రజాస్వామ్య సాంప్రదాయాలను మంటగలిపి, పాలసీ నిబంధనావళి సూత్రాలకు తిలోదకాలిచ్చి, 28-12-75నాటి జిల్లా కౌన్సిల్ తీర్మానాలను చెత్తబుట్టలోతొక్కి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిరకాలం నుండి సేవజేస్తున్న తనపై నీలాపనిందలు ప్రచారంచేస్తూ, ముఠా తత్వాలు రేగగొట్టి నియంతగా వ్యవహరించిన శ్రీ సింగరాజు, వారి అనుచరుల చర్యల్ని సోదాహరణంగా వివరించారు. ఎన్నికల తర్వాత వచ్చిన గుణపాఠాన్నికూడా గ్రహించకుండా రహస్యంగా నిబంధనావళికి వ్యతిరేకంగా 19-9-76న తన ముఠావారిచే జిల్లా ఎన్నికలు జరిపించి అదేమని ప్రశ్నించిన సీనియర్ కార్యకర్తల్ని బయటికి పొమ్మనే దశకు తెచ్చిన వివరాల్ని సభికుల ముందుంచారు.

పిదప 'ముఠాచర్యల్ని రెచ్చగొడుతూ, ఉద్యమ మూల సిద్ధాంతాలనే తుంగలోతొక్కి, అరాచక చర్యలు చేపట్టిన ఫెడరేషన్‌లో ప్రాథమిక సభ్యత్వం స్వీకరిస్తున్నామ'ని కార్యకర్తలంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అట్లు రాజీనామా ఇచ్చిన వారిలో మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి, పలువురు మాజీ జిల్లా కౌన్సిలర్లు ఉన్నారు.

తరువాత యీ క్రింది జిల్లా ఆర్గనైజింగ్ బాడీని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా శ్రీ కె. గోవిందరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు యస్. ఓబిశేషు, కె. నారాయణప్ప, సి. నరసింహమూర్తి, జె. నాగరత్నంగార్లు ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి.వెంకటసుబ్బయ్య, కార్యదర్శులుగా శ్రీయుతులు బి నరసప్ప, యస్. మస్తాన్, యస్. సిద్ధరామప్ప, బి. నీలకంఠేశ్వర్లుగార్లను ఎన్నుకొన్నారు.

కార్యవర్గ సభ్యుల్ని కొందరిని కో ఆప్ట్ చేసికోవాలని, కార్యకర్తలు ఉమ్మడిగా జిల్లాలో పర్యటించి, యు. టి. యఫ్. సభ్యత్వం చేర్పించి శాఖల నిర్మాణంచేసి జిల్లా ఉద్యమంలో తొలి నూతనోత్తేజం కల్గించాలని, ఐక్య ఉపాధ్యాయ చందాలు విరివిగా చేర్పించాలని కార్యక్రమం తీసుకొన్నారు.

# మెదక్ జిల్లాకు యు. టి. యఫ్. విస్తరణ

మెదక్ జిల్లా, జహీరాబాదు, మెథడిస్టు రూరల్ హైస్కూలు యు.టి.యఫ్. శాఖ సర్వసభ్య సమావేశం 5-2-77న జరిగింది. పలువురు కార్యకర్తలు జిల్లాలో ఉద్యమ వ్యాప్తికి సూచనలు చేశారు. ఆ సమావేశంలో కన్వీనర్‌గా శ్రీ యన్. రామాచారి ఎన్నుకోబడ్డారు. తదనంతరం జహీరాబాద్ మెథడిస్ట్ మిషన్ మేనేజిమెంటువారు ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి చేయుచున్న అన్యాయాలు రద్దుగావాలని, అధికారులు వెంటనే జోక్యం కలుగజేసుకొని విచారణ జరిపి న్యాయం కలుగజేయాలని 11 అంశాలుగల తీర్మానాలు చేసి తగు చర్యలకు రాష్ట్ర సంఘానికి ఆ కాపీలు పంపేరు.

**మహబూబ్ నగర్ జిల్లాశాఖ:** జిల్లా యు. టి. యఫ్. కన్వీనింగు బాడీ విస్తృత సమావేశం 11-2-77న బిజినేపల్లిలో జరిగింది. జిల్లా నలుమూలలనుండి పలువురు కార్యకర్తలు దానికి హాజరయ్యారు. కన్వీనర్ శ్రీ కె. రాంరెడ్డి నిర్మాణానికి చెందిన నివేదిక సమర్పించారు. జిల్లా ఉద్యమాన్ని సమీక్షిస్తూ శ్రీయుతులు మోహన్‌సింగ్, కె. హన్మంతరెడ్డి, ఎస్. విజయకుమార్, ఆర్. రామిరెడ్డి, జానకిరాంరెడ్డిగార్లు పటిష్ఠ ఉద్యమావసరాన్ని ప్రబోధించారు. పిదప క్రింది అడ్‌హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ కె. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ జి. వెంకటరెడ్డి, జానకిరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. విజయకుమార్, కార్యదర్శులు శ్రీ యల్. నాగిశెట్టి, శ్రీ కె. హన్మంతరెడ్డి, శ్రీ యస్ జగపతిరావు, శ్రీ ఆర్. రాంరెడ్డి. కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు అబ్దుల్లాఖాన్, కె. రాందాసు, స్వామిరెడ్డి, సంజీవరెడ్డి, రామకృష్ణారెడ్డిగార్లు ఎన్నికయ్యారు. జిల్లాలో పేరుకొనిపోయిన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తీవ్రకృషి సాగించాలని, ప్రతి సమితిలో శాఖలు ఏర్పాటు చేయాలని కార్యకర్తలు పని విభజన చేసుకొన్నారు. సమావేశం అత్యుత్సాహ పూరిత వాతావరణంలో జరిగింది. దానితో జిల్లాలో ఐక్య ఉద్యమానికి కొత్త ఊపు వచ్చింది.

## జె. సి. టి. ఎ. శాఖల నిర్మాణం

ఖమ్మం : ఖమ్మం జిల్లా జె. సి. టి. ఎ. ఏర్పాటుకై యు. టి. యఫ్. ఖమ్మంజిల్లా యూనిట్ అనేక పర్యాయములు, ఎస్. టి. యు, పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్‌లతో ప్రయత్నించింది. ఎస్. టి. యు. కలసిరాలేదు. 3-2-77 సాయంత్రము 5 గంటలకు ఖమ్మంలోని బాలికోన్నత పాఠశాలలో యు. టి. యఫ్. పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ జిల్లా యూనిట్స్, ఆ సంఘ అధ్యక్షులైన శ్రీ యల్. సత్యనారాయణ రెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనది. పంచాయత్ రాజ్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. శంకరయ్యగారిని జె.సి.టి ఎ. కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోనైనది. జె.సి టి.ఎ. లోని ఇతర సభ్యులు, శ్రీయుతులు జి. లక్ష్మయ్య, ఆర్. రాఘవయ్య, పి. గంగాధరరావు, ఎల్. సత్యనారాయణరెడ్డిగార్లు ఎన్నికయ్యారు. భవిష్యత్ కార్యక్రమంగూర్చి చర్చించి వివిధ నిర్ణయాలు తీసికొన్నారు. చర్చలలో యు. టి. యఫ్ తరపున శ్రీయుతులు జి. లక్ష్మయ్య, ఆర్. రాఘవయ్య, వి. మల్లిఖార్జున రావు, ఆర్. పురుషోత్తంరావు, వి. నర్సయ్య, సి హెచ్. రాజా రావుగారలు, పి. ఆర్. టి. యు. తరపున శ్రీయుతులు ఎస్. హిమవంతరావు, ఎల్. సత్యనారాయణరెడ్డి, జి. శంకరయ్య, కాసింగార్లు పాల్గొన్నారు.

నల్లగొండ : నల్లగొండజిల్లా జె. సి. టి. ఎ. నిర్మాణం 9-1-77 న నల్లగొండ యన్. జి. ఓ. హోమ్‌లో శ్రీ పి. కృష్ణమూర్తి (యు.టి.యఫ్.)అధ్యక్షతన యు.టియఫ్,పి.ఆర్.టి.యు. ప్రతినిధుల సమావేశం జరిగింది. జె. సి. టి. ఎ. జిల్లాశాఖ కన్వీనర్‌గా శ్రీ బి. ధర్మారెడ్డి (అధ్యక్షులు, పి. ఆర్. టి. యు, జిల్లా శాఖ) కన్వీనర్‌గా శ్రీ పి. సత్యనారాయణ శ్రీ పి. కృష్ణమూర్తి (యు. టి. యఫ్.) శ్రీ కె. మధుసూదనరావు, శ్రీ సిహెచ్. మోహనరెడ్డి (పి.ఆర్.టి.యు.) కార్యవర్గ సభ్యులుగా ఆ సమావేశంలో ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంవారు ఎట్టి ప్రత్యుత్తరం ఇవ్వలేదు. కలిసిరాని సోదర సంఘాలవారు ఈ మహోద్యమంలో పాల్గొనాలనీ, సమితి స్థాయిలోకూడ జె.సి.టి.ఎ. నిర్మాణం చేయాలని సమావేశం తీర్మానించింది.

## హైదరాబాద్ జిల్లా

జనవరి 8, 9 తేదీలలో యు. టి. యఫ్, పి.ఆర్.టి.యు. గిల్డ్‌ల ప్రతినిధుల సమావేశాలు గిల్డ్, పి. ఆర్. టి. యు. కార్యాలయంలో జరిగాయి.ప్రాథమిక చర్చలఅనంతరం శ్రీ రామచందర్ వాగ్మారే అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీయుతులు జి. శ్రీహరి, యం. నందూరి (యు. టి. యఫ్) సుదర్శనాచారి, రాజయ్య (పి ఆర్ టి యు) పరిశీలకులుగా శ్రీ రామకిషన్, శ్రీకాంతి రాజ్, శ్రీ వాస్తవ, శ్రీ యం.జి.కె.మూర్తి పాల్గొన్నారు. చర్చల్లో పాల్గొన్నవారంతా జె.సి.టి.ఎ. నిర్మాణంపట్ల తమ హర్షామోదాల్ని వ్యక్తపరిచారు. తదనంతరం యు. టి. యఫ్ ప్రతినిధి శ్రీ యం. వరహరి తాత్కాలిక కన్వీనర్‌గా మిగిలిన ప్రతినిధులు కార్యవర్గంగాను జిల్లా జె.సి.టి.ఎ నిర్మింపబడింది. గిల్డ్ ప్రతినిధుల పేర్లు మత్వరలో ఇస్తామని గిల్డ్ రాష్ట్రశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ రామచందర్ వాగ్మారే అన్నారు. పిదప 1) రాష్ట్రస్థాయిలో జె.సి.టి.ఎ. పనిదినాల పనిగంటల పెంపుదల రద్దు, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తుల రద్దు అనే సమస్యలకే పరిమితంగాక విశాల ప్రాతిపదిక పై నిర్మింపబడి అన్ని సమస్యలపై సజీవంగా పని చేయాలని, 2) ఉన్నతపాఠశాలలలోగూడ పనిదినాలు,పనిగంటలు తగ్గింపాలని సమావేశం తీర్మానించింది. జిల్లాస్థాయిలో జె.సి.టి ఎ నిర్మాణంలో రాష్ట్రఉపాధ్యాయ సంఘం పాల్గొకపోవటంపట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తంజేసి, భవిష్యత్తులోనైనా వారు కలిసి రావాలని సమావేశం కోరింది.

## వివిధ శాఖల సమావేశాలు

## తుంగతుర్తి ప్రాంతీయ సమావేశం

ది 13-2-77న నల్గొండజిల్లా తుంగతుర్తిసమితి ప్రాంతీయ సమావేశం అర్వపల్లిలో ప్రాథమిక పాఠశాలలో శ్రీ కె. కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్రకార్యదర్శి, జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. శ్రీ పి. కృష్ణమూర్తిగారు యుటి.ఎఫ్‌ను బలపరచవలసిన అవసరాన్ని శ్రీ జయప్రతాపరెడ్డి (జిల్లాకార్యదర్శి), తమ సమితిలో యు టి ఎఫ్. ఎడల ఉపాధ్యాయుల ఆదరాభిమానాలను వివరించారు. శ్రీయుతులు భాస్కరరాజు, నారాయణ హరిసూదన్‌రెడ్డి, జానయ్య, సత్యనారాయణరెడ్డిగారలు వివిధ సమస్యలపై మాట్లాడుతూ యు. టి. యఫ్ కృషినిగురించి, రాష్ట్రస్థాయిలో ఒకేసంఘంగా వుండాల్సిన అవసరాన్ని, ఆ కొరత యు.టి.యఫ్ తీర్చిందని కొనియాడారు.తదుపరి ప్రధానకార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ వివిధ సమస్యలపై ఈ నాటికి, రాష్ట్రజిల్లా స్థాయిలో సంఘం చేపట్టిన సమస్యలపై రిపోర్టు యిచ్చారు. రాష్ట్రకార్యదర్శి, పత్రికా సంపాదకులు, శ్రీ నరహరి ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులను కలచి వేస్తున్న సమస్యలు, దాని పరిష్కారానికి మరియు రాష్ట్ర జె.సి.టి.ఎ నిర్మాణానికి సంఘంచేసిన కృషి, ప్రస్తుతం జె.సి.టి.ఎ ఎదుర్కొంటున్న సమస్యలు వివరిస్తూ. ఉపాధ్యాయులంతా దానిని బలపరచవల్సినదిగా కోరారు. తదుపరి తుంగతుర్తిసమితి ప్రాంతానికి కన్వీనరుగా శ్రీ హరిసూదన్‌రెడ్డి, సభ్యులుగా శ్రీయుతులు, కె. కృష్ణారెడ్డి, కృష్ణమూర్తిగారలతో అడ్‌హాక్ కమిటీ నిర్మాణం జరిగింది.

నల్లగొండజిల్లాశాఖ:- గత 3, 4 సం॥నుండి నల్గొండ జిల్లా పరిషత్తులో అనేక బదిలీలు జరుపబడ్డాయి. కాని టీచర్లకు చాలామందికి టి.టి.ఎ లు మాత్రం యింతవరకు చెల్లింపబడలేదు. చెల్లింపబడిన వాటిల్లోకూడా అనేక అసమానతలు చూపబడ్డాయి. ఒకప్రక్క చాలీచాలని జీతాలతో సతమతమౌతూ మరోప్రక్క బదిలీలకు గురయి టి.టి.ఎ లు మంజూరుగాక టీచర్లు పలుఇబ్బందులకు గురవుతున్నారు. కాన చెల్లింపవలసిన టి. టి. ఎ లను వెంటనే చెల్లింపవలసిందిగాను, మంజూరయినవాటిల్లో అవకతవకలు సరిజేయవలసిందిగాను జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ అధికారుల్ని కోరుతున్నారు.

మోత్కూరుసమితి: నల్లగొండజిల్లా, మోత్కూరు సమితి యు.టి.యఫ్ శాఖా సమావేశం 2-1-77 శ్రీ జి. రాజిరెడ్డిగారి అధ్యక్షతన బుజలాపురం పాఠశాలలో జరిగింది. జిల్లా శాఖా కార్యదర్శి

శ్రీ జి. జయప్రతాపరెడ్డి దానికి హాజరయ్యారు. శ్రీ సంజీవరెడ్డి (సమితిసంఘ ప్రధానకార్యదర్శి) శ్రీ కె. కృష్ణమూర్తిశర్మ(కార్యదర్శి) శ్రీ యం. మధుసూదన్‌రెడ్డి (ఉపాధ్యక్షుడు) శ్రీయుతులు పిచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, శ్రీరాములు, వీరాచారి మరి యితర కార్యవర్గ సభ్యులు చర్చల్లో పాల్గొని సభ్యత్వ, పత్రికా క్యాంపెయిన్లు సాగించటానికి నిర్ణయించుకొన్నారు పిదప 4రోజుల పాటు దళంగా కంచనపల్లి, కుదెళ్ళ, పాండుగురాఘవపురం, బ్రాహ్మణపల్లి, సూవల, అనంతారం, గుండాల, దుప్పల్లి మొదలగు పాఠశాలల్లో పర్యటన జరిపి పై కార్యక్రమాలు జయప్రదం చేశారు. ఆ యా పాఠశాలల హెడ్మాస్టర్లు, కార్యకర్తలు సహకరించి విశేషావరణచూపేరు సమితిలో ఎల్.ఐ సి కేసుల పరిష్కారము, అశాస్త్రీయమైన పనిగంటల పనిదినాలరద్దు, నేటివిటీ ఉత్తర్వురద్దు, ఇన్‌సర్వీసు టీచర్ల ప్రమోషన్, శిక్షణ పొందని టీచర్లకు ట్రయినింగు మొదలగు సమస్యలపై ఆయా సభల్లో కార్యకర్తలు వివరించి ఉత్తేజపరచటం జరిగింది.

నకిరేకల్లు సమితిలో యు టి.యఫ్. కార్యకర్తలదీక్ష

నల్లగొండజిల్లా నకిరేకల్లు సమితిలో యువకులైన యు. టి. యఫ్ కార్యకర్తలు ఉద్యమ విస్తరణకు దీక్షతో కృషిసాగించారు. జనవరి 4, 5 తేదీలలో జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ పి. కృష్ణమూర్తి, రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ యం. నరహరి సమితి కార్యకర్త శ్రీ వీరయ్యగార్లు దళంగా చెరువు మాధవరం, వంగమర్తి గ్రామాలలో పర్యటించి ఉపాధ్యాయులలో యు. టి. యఫ్ ఆశయాలు కార్యక్రమం వివరించారు. ఫలితంగా యుటి.ఫ్ విస్తరణ కృషివల్ల ఆ యా గ్రామాల ఉపాధ్యాయులు సంతృప్తి వ్యక్తంజేసి ఉద్యమ విస్తరణకు తోడ్పడ్డారు. అప్పటికప్పుడు పత్రిక చందాలు చెల్లించారు. భువనగిరి సమితికిచెందిన శ్రీ అనంతరామశర్మగారు జీవిత చందా వాగ్దానంచేశారు. త్వరలో సమితి స్థాయిలో సదస్సు నిర్వహించాలని కార్యకర్తలు కృషిసాగిస్తున్నారు.

కోవూరు తాలూకా : నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకాలో జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ టి. కొండాచారి, శ్రీ వి. పరబ్రహ్మచారి, శ్రీ రసూల్, శ్రీ రామచంద్రయ్య, శ్రీ మునలయ్యగార్లు దళంగా పర్యటించి సభ్యత్వ పత్రికా క్యాంపెయన్లు జయప్రదం చేశారు. ఫలితంగా 250 సభ్యత్వం, 30 పత్రిక చందాలు పూర్తయినయ్. ఉపాధ్యాయులు అపూర్వంగా సహకరించినందుకు శ్రీ వి. పరబ్రహ్మచారి, హెడ్మాష్టర్, జడ్. పి. హెచ్. యస్, గండవరం (తాలూకా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి) అభినందనలు తెలియజేస్తున్నారు.

* * *

అమృతలూరు సమితి యు. టి. యఫ్. శాఖకు చెందిన శ్రీమతి టి. వి. వి. లీల (చినపులివర్రు) శ్రీమతి యమ్. సూర్యకాంతమ్మ (వేమూరు) అకాల మరణం పాలయినందుకు సమితి శాఖ తరఫున ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణరావు తమ గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబాలకు తమ సానుభూతి తెలియజేస్తున్నారు.

# సమన్వయ సమావేశాలు

తెనాలి సమితి : గుంటూరుజిల్లా, తెనాలిసమితి సమన్వయ సమావేశం స్పెషల్ ఆఫీసర్‌గారి అధ్యక్షతన తెనాలిలో 4-2-77 న జరిగింది. అధికారుల తరఫున బి. డి. ఓ, విద్యా విస్తరణాధికారి, సమితి ఆఫీసు సిబ్బంది, సంఘ పక్షాన యు.టి.యఫ్. అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పి. యేసురత్నం, శ్రీ యి అప్పారావు, సహాయ కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వరరావు, జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ వై. యస్. నారాయణ చర్చలలో పాల్గొన్నారు. సంఘం ప్రతిపాదించిన ఎజెండాపై యీ క్రింది జవాబు లిచ్చారు.

(1) పే ఫిక్సేషన్‌లో జి. ఓ. 180 ప్రకారం సీనియర్ ఇంక్రిమెంట్ తేదీని జూనియర్ ఇంక్రిమెంట్ తేదీకి సవరించే విషయంలో దరఖాస్తు పెట్టుకొన్నవారికి సరిజేశామనీ, మిగిలిన వారుకూడ దరఖాస్తు పెట్టుకొంటే సరిజేస్తామని అన్నారు. ఎవరు సీనియరో, ఎవరు జూనియరో టీచరుకు తెలుసుకొనే అవకాశం లేదని, కనుక ఆఫీసువారే అన్నిటిని సరిజేయాలని సంఘ ప్రతినిధులు సూచించారు. దానికి అధికారులు అంగీకరించారు. (2) సి. డి. ప్రపోజల్స్ పైకి పంపేమని రాగానే యిస్తామన్నారు. (3) తెలంగాణానుండి బదిలీ అయివచ్చిన శ్రీ ఎ. అహరన్, శ్రీ యం. విద్యాసాగరరావుగార్ల రెగ్యులరైజేషన్ పూర్తి అయినదని చెప్పేరు. (4) అందరికీ ప్రొబేషన్ డిక్లేర్ చేశామన్నారు. (5) 044 జి. ఓ. ప్రకారం రావలసిన ఎరియర్లు, సమ్మెకాలపు ఎరియర్లు, ఇంక్రిమెంటు ఎరియర్లు యల్. యఫ్. ఎ. వారికి గ్రాంటుకొరకు పంపేమని రాగానే చెల్లిస్తామన్నారు. ఆ జి. ఓ. ప్రకారం అందరికీ పేఫిక్సేషన్ చేస్తామన్నారు. (6) అందరికీ ఇంక్రిమెంట్లు శాంక్షన్ చేశామని, గ్రాంటు రాగానే ఆర్డర్లు పంపుతూ ఇస్తామన్నారు. (7) హైయర్‌గ్రేడ్ సీనియారిటీ లిష్టు తయారు చేస్తామన్నారు. (8) హెడ్మాష్టర్లు పంపిన పే బిల్లులకు భిన్నంగా ఉన్నవారికి మాత్రమే జీతాల వివరాలు (ఇన్‌వాయిస్) తెలుపుతామన్నారు. (9) కంటింజెన్సీ పెంచటానికి ఎంతవరకు అవకాశముందో పరిశీలిస్తామని, ప్రతి బ్లాక్ బోర్డుకు రంగుకై రు. 2-50 ఇస్తామన్నారు. (10) 50 శాతం మినహాయించిన డి. ఏ.ను పి. యఫ్. ఉన్నవారికి జమ చేశామని, లేనివారికి నంబరు రాగానే జమ వేస్తామన్నారు. చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగినయ్. శ్రీ స్పెషల్ ఆఫీసర్‌గారు సమస్యా పరిష్కారానికి ప్రయోజనకరమైన, నిర్దుష్టమైన మార్గాలు చేపట్టి అపూర్వంగా సహకరించినందుకు, శ్రీ బి. డి. ఓ, విద్యా విస్తరణాధికారిగార్లు సంతృప్తికరంగా తోడ్పడినందుకు వారందరిని చివరికి శ్రీ వై. యల్. నారాయణ సంఘం తరఫున అభినందించారు.

గూడూరు సమితి : 26-1-77 న జిల్లా కలెక్టర్‌ద్వారా గూడూరు సమితి యు టి.యఫ్. శాఖ కార్యదర్శి గారయిన శ్రీ కె. జోసఫ్, బి. ఏ. బి. యిడి. గార్కి రాష్ట్ర అవార్డు అందజేయబడినది. ఆ సందర్భాన వారికి సమితి సంఘం తరఫున ప్రధాన కార్యదర్శి శ్రీ యన్. ప్రభుదాస్ అభినందనలు తెలియజేస్తున్నారు.

అశ్వారావుపేట సమితి : 25-1-77 న అశ్వారావు పేట సమితి ఆఫీసులో బి డి ఓ, శ్రీ హేమచందర్‌గారి అధ్యక్షతన కో ఆర్డినేషన్ సమావేశం జరిగింది. విద్యా విస్తరణశాఖాధికారి శ్రీ కామేశ్వరశాస్త్రిగారు, యు. టి. ఎఫ్. తరపున శ్రీ సి. సుదర్శనశాస్త్రి, యస్. టి. యు. తరపున శ్రీయుతులు కె. వి. నర్సింహాచారి, వై. ఛార్లెస్ పంచాయతీరాజ్ యూనియన్ తరపున శ్రీయుతులు పుల్లయ్య, జి. వి. కృష్ణమూర్తిగార్లు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్, సి. డి. మొదటివాయిదా చెల్లింపు, స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు ఏజన్సీ ఎలవెన్సు మంజూరు గురించి చర్చించారు. బి. డి. ఓ. గారు అతిశ్రద్ధతో సమస్యలను విని అతిత్వరలో పరిష్కరించుటకు వాగ్దానంచేశారు. ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించుటకై కృషి చేయుచున్న బి. డి. ఓ. విద్యా విస్తరణ శాఖాధికారిగార్లను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరపున శ్రీ సి. సుదర్శశాస్త్రిగారు అభినందిస్తున్నారు.

అమృతలూరు సమితి : 22-2-75 న సమితి సమన్వయ సమావేశం జరిగింది. అధికారుల తరపున శ్రీ బి. డి. ఓ, సీనియర్ ఇన్‌స్పెక్టర్, విద్యా విస్తరాధికారిణి, సమితి మేనేజరు దానిలో పాల్గొన్నారు. యు. టి. యఫ్. తరపున సమితి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణరావు, అధ్యక్షుడు శ్రీ యం. బాలగంగాధరరావు, ఇతర సంఘ కార్యకర్తలు హాజరయ్యారు. యు.టి.యఫ్. తరపున 12 సమస్యలు ఎజెండాను సమర్పింపబడి చర్చింపబడినవి. సమస్యల పరిష్కారానికి తప్పక పూనుకొంటామని అధికారులు వివరమైన సమాధానా లిచ్చారు.

పత్తికొండ సమితి : కర్నూలుజిల్లా, పత్తికొండ సమితిలో 3-2-77 న జరిగిన సమన్వయ సమావేశానికి యు.టి.యఫ్. తరపున ప్రధాన కార్యదర్శి శ్రీ యం. నరసప్ప హాజరై 11 సమస్యల్ని ఎజెండాకు సమర్పించారు. త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని బి. డి. ఓ. గారు హామీయిచ్చారు. పత్తికొండ టీచర్స్ ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సంఘ కృషివలన రిజిష్టర్ కాబడినది. త్వరలో ప్రతీ టీచర్‌కు రు. 1500/- అప్పు మంజూరు కాగలదని శ్రీ నరసప్ప గారు తెలియజేస్తున్నారు.

ఉదయగిరి సమితి : నెల్లూరు జిల్లా ఉదయగిరి సమితిలో 18-2-77 న సమితి కో ఆర్డినేషను మీటింగు శ్రీయుతులు మేనేజరు, ఇ. ఓ. (ఎడ్యుకేషను) గార్ల ఆధ్వర్యమున నిర్వహింపబడినది. శ్రీ బి.డి.ఓ. గారు ఎన్నికల సమావేశమునకు హాజరైనందున, మేనేజరుగారు అధ్యక్షత వహించిరి. యు. టి. యఫ్. పక్షాన శ్రీయుతులు జి. వెంకటేశ్వర్లు, కె. బక్కయ్య, యమ్. వి. నారాయణరెడ్డి, కె. నారాయణరెడ్డి, బి. నారాయణగార్లు హాజరైరి. ఈ క్రింది సమస్యలపై చర్చించి తగు నిర్ణయములు తీసికొనబడినవి. 1) సంఘములద్వారా సమర్పింపబడిన మెమోరాండములకు సమాధానము లిచ్చుటకును. 2) సి. డి. మొదటి వాయిదా చెల్లింపు మార్చి నెలాఖరులోగా తెప్పించి యిచ్చుటకును. 3) 68 పం॥నకు పూర్వపు బకాయీలు చెల్లించుటకును. 4) కుటుంబ సంక్షేమ పథకము క్రింద జీతములో మినహాయించు పైకమునకు ఉపాధ్యాయులకు 1 నెలలోగా నామినేషను చేయించుటకును. 5) టీచర్ల జీతములనుండి చేయు రికవరీలకు కారణములు తెలుపుటకు, మరియు ఇతర వ్యక్తిగత సమస్యలు పరిష్కరించుటకు, ఇకమీదట సమావేశములు రెగ్యులర్‌గా జరుపుటకును, మినిట్సు రికార్డు చేయుటకును పై అధికారులు అంగీకరించిరి. అభినందనల అనంతరము సమావేశము ముగిసినది.

## ఉపాధ్యాయులందరికి పదవీ విరమణ వయస్సు పెంపుకై విజ్ఞప్తి

సత్తెనపల్లి : ఓరియంటల్ పాఠశాలల ఉపాధ్యాయుల పదవీ విరమణ కాలాన్ని 55 ఏండ్లనుండి 65 ఏండ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం గైకొన్నందుకు ఆం. ప్ర. ప్రధానోపాధ్యాయుల సంఘాధ్యక్షులు యమ్. ఆదినారాయణ, ఆం. ప్ర. ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు టీచర్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. పి. మస్తానయ్యగారలు ప్రభుత్వాన్ని అభినందించారు. ఇంతకు పూర్వం ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా వుండేదని వీరు తెలిపారు. ఇప్పటి పెంపుదలను ఉపాధ్యాయులందరికీ వర్తింపచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రకాశం జిల్లాశాఖ పురోగతి

ప్రకాశం జిల్లాశాఖ తన సభ్యత్వ, పత్రిక కోటాల నధిగమించటానికి తీవ్ర కృషిచేస్తున్నది. గిద్దలూరు, అద్దంకి, కందుకూరు, చీరాల, ఒంగోలు తాలూకాలలోని పరిషత్ హైస్కూళ్ళలో సభ్యత్వం చేర్పించడమైనది. ఉలవపాడు, కొండపి, ఒంగోలు, కొరిశపాడు, పరుచూరు సమితులలో క్యాంపెయిన్లు ఉత్సాహంగా సాగుతున్నవి. రాష్ట్రం యిచ్చిన సభ్యత్వ కోటా 1500 అయినా ఉపాధ్యాయుల ఆదరణనుబట్టి 2 వేలదాకా చేర్చుటకు కృషిసాగుతున్నది.

జిల్లా కౌన్సిల్ : జిల్లా యు. టి. యఫ్. శాఖ కౌన్సిల్ విస్తృత సమావేశం ఒంగోలు మునిసిపల్ హైస్కూలులో 13-2-77న జరిగింది. 90 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. ప్రధాన కార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి కార్యదర్శి నివేదిన ప్రవేశపెట్టేరు శ్రీయుతులు యం. కోటయ్య, బి. వి. సుబ్బయ్య, కె. ఆశీర్వాదం, యన్. శాంసన్, డి. సుబ్బారావు, కె. రామచంద్రప్రసాద్‌గార్లు ప్రాంతీయ రిపోర్టులు సమర్పించారు. చర్చల్లో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. మద్దిపాడు సమితి యూనియన్ అధ్యక్షులు శ్రీ యల్. రాధాకృష్ణమూర్తి సందేశమిచ్చారు. రిటైరవుతున్న స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సుదర్శనంగారిని సభలో సన్మానించారు.

రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు కార్యదర్శి కె. తిరుపాలు రాష్ట్ర ఉద్యమ రిపోర్టునిచ్చి ఉద్యమ పురోగతి వివరించారు. జిల్లా వేసవి ఉద్యమ తరగతులు పొందూరులో జరుపుటకు శ్రీ కె. నరసింహంగారు ఆహ్వానించారు. జిల్లాలో యు. టి. యఫ్. పురోగమనం యెడ, కృషియెడ తమ ఆనందాన్ని వెల్లడించారు. పిదప నేటివిటీ జి. ఓ. రద్దుచేయాలని,

పని గంటలు పనిదినాలు జె. సి. టి. ఎ కోరిన ప్రకారం తగ్గించాలని, నిర్బంధ డిపాజిట్ పథకం పొడిగించరాదని, ప్రభుత్వ ఉత్తర్వులన్నీ ఉపాధ్యాయులందరికీ వర్తింపజేయాలనీ వివిధ తీర్మానాలు ఆమోదించారు.

అధికారులతో రాయబారాలు : శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ యమ్. మాధవరావు (యమ్. యల్. సి.) గార్ల నాయకత్వాన శ్రీయుతులు యం. కోటయ్య, కె. నరసింహం, ఏకా నరసింహం, కె. బలరామిరెడ్డిగార్లు ప్రతినిధివర్గంగా 17-2-77న ఒంగోలులో జిల్లా కలెక్టర్‌గారిని, అసిస్టెంట్ యల్. యఫ్. ఎగ్జామినర్ గారిని, ఒంగోలు బి. డి. ఓ. కొండపి స్పెషల్ ఆఫీసర్‌గార్లను గార్లను కలిసి వినతి పత్రాలిచ్చారు. ప్రావిడెంట్ ఫండు లోనుకై ఫేమిలీ ప్లానింగ్ సర్టిఫికెట్ నిర్బంధం తొలగించుటకు, సమితి పాఠశాలల కంటింజెంటు రేట్లు పెంచుటకు, ట్రయినింగు పొందుతున్న తెలుగు పండితులకు జీతాలిచ్చుటకు, పరిషత్ సమస్యలు పరిష్కరించుటకు జిల్లాకలెక్టర్‌గారు హామీలిచ్చారు. ఏకోపాధ్యాయులు శలవు పెట్టినపుడు నిర్బంధ డెప్యుటేషన్ పద్ధతి సడలించుటకు, యు. పి. స్కూళ్ళ హెడ్మాష్టర్లకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయుటకు, ఎయిడెడ్‌ఫికేషన్ మిగిలినవారికి చేయుటకు, 1968-70లో పట్టుకొనిన 50 శాతం డి. ఏ, పి. యఫ్ లేని వార్కి వాపస్ ఇచ్చుటకు ఒంగోలు బి. డి. ఓ. గారు అంగీకరించారు.

ఒంగోలు సమితి శాఖ : 13-2-77న ఒంగోలు సమితి యు. టి. యఫ్. శాఖ జనరల్‌బాడీ సమావేశం శ్రీ డి. రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. దానిలో అధ్యక్షులుగా శ్రీ పూసల సుబ్బయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ యన్. యల్. కాంతారావు, శ్రీ యం. శేషయ్య, శ్రీ కె. నరసింహంగార్లు ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఏకా నరసింహం, కార్యదర్శులుగా శ్రీ కె. బలరామిరెడ్డి, శ్రీ బి. రమణయ్య, శ్రీ కె. ఆదినారాయణ, కార్యవర్గ సభ్యులుగా శ్రీ పి. రాధాకృష్ణమూర్తి, శ్రీ కె. కోటిరెడ్డి, శ్రీ బి. శ్రీరామమూర్తి, శ్రీ పి. వెంకటేశ్వర్లు అడ్‌హాక్‌బాడీ ఎన్నుకోబడింది. పిదప ఏకోపాధ్యాయులు శలవు పెట్టినపుడు ఇతర పాఠశాలల నుండి నిర్బంధపు డెప్యుటేటన్ రద్దుపరచాలని, ఎయిడెడ్ రీఫికేషన్ మిగిలిన వారికి చేయాలని, బి.యిడి. టీచర్లకు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సెలక్షన్ గ్రేడ్ అమలు పరచాలని తీర్మానాలు ఆమోదించారు.

## 7, 10 తరగతుల టార్గెట్ల సమస్యపై రాజమండ్రిలో విద్యాగోష్ఠి

రాజమండ్రి పట్టణశాఖ ఆధ్వర్యాన 7, 10 తరగతుల పరీక్ష ఫలితాలపై విధింపనున్న టార్గెట్ల సమస్యపై విద్యాగోష్ఠి జరిగింది. ఆ సభలో ప్రముఖ లాయరు శ్రీ పోతుకూటి సూర్యనారాయణ మూర్తిగారు ప్రసంగిస్తూ పరీక్ష ఫలితాలపై టార్గెట్లు విధించటం అశాస్త్రీయమైనదనీ అవాంఛనీయ పరిణామాలకు దారితీసే విధానమని చెప్తూ, ఇది కర్మాగారాల్లోని కార్మికులకు కనీస ఉత్పత్తిని నిర్ణయించినట్లు, విద్యాలయాల్లోని ఫలితాలకు కొలబద్దలు నిర్ణయించటం, దానిపై ఉపాధ్యాయుల్ని శిక్షింపబూనడం అవివేకమైన చర్యగా అభివర్ణించారు. ఈ విధానాన్ని అందరూ గర్హించాలని ఉద్బోధించారు.

సభను ప్రారంభిస్తూ డా॥ ఎ. బి. నాగేశ్వరరావుగారు విద్యా ప్రమాణాలు పడిపోటానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేగాని అధ్యాపకులది కాదనీ, ఉపాధ్యాయ సమస్యల్ని సత్వరం పరిష్కరించటం-జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టటం-నిరుద్యోగ సమస్యని తీర్చటం తద్వారా అటు విద్యార్థుల్లోను, ఇటు ఉపాధ్యాయుల్లోను జాతీయోత్సాహం కలిగించటంద్వారా మాత్రమే విద్యారంగం ఉత్తేజం పొందుతుందనీ అన్నారు.

శ్రీ యన్. వి యస్. వి. ప్రసాదరాజుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇకముందు 7, 10 తరగతులు బోధించుటకు అధ్యాపకులు ముందుకు రారని, ఈ అవకతవక విధానాలకు ఉపాధ్యాయుల్ని బలిచేయటం భావ్యంగాదనీ కనుక యీ టార్గెట్ల బెదిరింపుల్ని ఉపసంహరించాలనీ కోరేరు.

శ్రీ కె యఫ్. సాల్మన్‌రాజు కార్యదర్శి నివేదిక సమర్పించిన పిదప శ్రీయుతులు యన్. డేవిడ్, ఆర్. వి. చలపతి, యన్. బి. సుందరరావు, పి. బి. ముత్తారావుగార్లు వివిధ సమస్యలపై మాట్లాడేరు. తొలుదొల్త రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అకాల మరణానికి సంతాప సూచకంగా మౌనం పాటించి సభ శ్రద్ధాంజలి ఘటించింది.

చివరికి టార్గెట్ల విధానం రద్దుగావాలనీ, ఎయిడెడ్ టీచర్లకు హెచ్. ఆర్. వి. ఫేమిలీ బెనిఫిట్ స్కీము అమలు పరచాలనీ, ఎయిడెడ్ నాన్ టీచింగ్‌స్టేఫ్‌కు మెక్షడ్ స్కేళ్ళు ఇవ్వాలని, రాజమండ్రి మునిసిపల్ టేకెనోవర్ పాఠశాలల టీచర్ల పేఫిక్సేషన్ వెంటన్ జరిపి అరియర్స్ ఇవ్వాలని వివిధ తీర్మానాలు ఆమోదించారు.

## పిఠాపురం పట్టణ ఉపాధ్యాయుల ఆదర్శం

పిఠాపురం మునిసిపల్ ఉపాధ్యాయులు గతంలో యూనియన్ సభ్యులుగా వుండేవారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయులకు చేయుచున్న సేవను గుర్తించి 24-1-77వ తేదీన చాలామంది యు. టి యఫ్‌లో సభ్యులుగాచేరి, పట్టణ కమిటీని ఎన్నుకొని, కమీషనరుతో సమస్యలపై రాయబారం జరిపారు. ఇది చూసి సహించలేని కొందరు దళారీలు మునిసిపల్ ఛైర్మన్ గార్ని కలసి, ఎన్నడూ లేనిది మనపట్టణంలో యు. టి. యఫ్. ఏర్పరిచారని, అది ప్రభుత్వానికి వ్యతిరేకమని ఏవేవో చెప్పి, యు. టి. యఫ్.లో చేరినవారిని తిరిగి యూనియన్‌లో చేర్పించమని చెప్పారు. 7-2-77వ తేదీ మధ్యాహ్నం గం. 3-30 ని॥కు ఛైర్మన్ శ్రీ కృష్ణబాబుగారి అధ్యక్షతను మునిసిపల్ ఉపాధ్యాయుల సమావేశం జరగింది. శ్రీ ఛైర్మన్‌గారు మాట్లాడుతూ, యు. టి. యఫ్ అంటే ఉపాధ్యాయుల సేవాసంస్థ అని, మునిసిపల్ ఉపాధ్యాయులందరు ఒకే సంఘంలో వుండాలని కోరారు. తాను యిచ్చిన నిర్ణయానికి అందరూ కట్టుబడి వుండాలని కోరారు. ఉపాధ్యాయులంతా అంగీకరించారు. ఇరువర్గాల వాదనలువిని, చివరకు రహస్య పద్ధతిపై ఓటింగుతీసుకున్నారు. రాత్రి 7-30 గం॥ లకు తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ శ్రీ ఛైర్మన్‌గారు నూటికి మారుమంది యు టి. యఫ్‌లో చేరాలని ప్రకటించారు. ఉపాధ్యాయులు పోరాటసంస్థ యు. టి. యఫ్‌లో భాగస్వాములయినందుకు ఎంతో ఆనందించారు. ఆ విధంగా ఉద్యమాభివృద్ధికి తోడ్పడిన

చైర్మన్ కృష్ణబాబుగార్కి జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు కృతజ్ఞతలు తెల్పారు.

కాకినాడ పట్టణశాఖ : 12-2-77న కాకినాడలో శ్రీ యం. సిహెచ్. సత్యనారాయణగారి అధ్యక్షతన పట్టణశాఖ సమావేశం జరిగింది. ప్రథమంలో రాష్ట్రపతి ఫకృద్దీన్ ఆలీ అహమ్మద్ మరణానికి సభ సంతాపం తెలిపింది. పిదప కార్యదర్శి శ్రీ జి. చిట్టెయ్య యు టి యఫ్ కార్యక్రమాల్ని గురించిన ఉద్యమ నివేదిక సమర్పించారు. చర్చల్లో శ్రీ పి. వెం॥ట్రావు, శ్రీ పి. సింహాద్రి, శ్రీ పి నారాయణదాస్, శ్రీ కె. జాన్‌విక్టర్ పాల్గొన్నారు. తరువాత పనిగంటలు, పనిదినాలు దక్షిణాది రాష్ట్రాల్లోవలె తగ్గించాలని, ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి 1:30గా ఉండాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ సంక్షేమనిధి, హెచ్. ఆర్. ఎ అందరి టీచర్లవలె అమలు జరపాలని, కో ఆర్డినేషన్ మీటింగులు తప్పక జరిగేట్టు చూడాలని వివిధ తీర్మానాలు ఆమోదించారు.

## ఉపాధ్యాయునిపై దౌర్జన్యం-క్షమార్పణ

తూ. గో. జిల్లా కొత్తపేట సమితి గంటిపెదపూడి సమితి ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న శ్రీ సిహెచ్. వీర్రాజుగారిపై సదరు గ్రామస్తుడు డి. వెంకట్రావు 9-7-77న స్కూలుకువెళ్ళి అక్రమంగా చేయిచేసుకోవటమేగాక దుర్భాషలాడటం జరిగింది. ఫలితంగా ఆరోజురాత్రి పోలీసులు అతన్ని అరెస్టుచేశారు. చివరికి ముద్దాయి క్షమార్పణ లిఖితపూర్వకంగా వ్రాసి యివ్వగా రిపోర్టు ఉపసంహరించుకొనబడింది.

అమలాపురం సమితి శాఖ : తూ. గో. జిల్లా, అమలాపురం సమితిశాఖకార్యవర్గ విస్తృతసమావేశం 30-1-77న అమలాపురం ఎంప్లాయిస్ హోంలో ఉత్సాహ పూరిత వాతావరణంలో శ్రీ పెనుమాల వీరన్నగారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. నాగభూషణంగారు నివేదిక ప్రవేశపెడుతూ సమితిలో 410 సభ్యత్వం 100 పత్రిక చందాలు చేర్పించినట్లు వివరించారు. జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ జి. శ్రీరామమూర్తిగారు జిల్లా, రాష్ట్ర సంఘాల కార్యకలాపాలను వివరించారు. ముమ్మిడివరం సమితిశాఖ అధ్యక్షులు శ్రీ కె. గంగిశెట్టిగారు సందేశమిచ్చారు. పిదప సమితిలో నిర్మాణం పూర్తిచేయటానికి, జె.సి టి. ఎ. కార్యక్రమం జయప్రదం చేయటానికి ఉత్తేజితులయిన కార్యకర్తలు పని విభజన చేసుకొన్నారు.

రాజమండ్రి పట్టణశాఖ : రాజమండ్రిపట్టణశాఖ కార్యవర్గ సమావేశం 30-1-77న లూథరన్‌హైస్కూలు, జాంపేటలో శ్రీ యస్. వి. ప్రసాదరాజుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ కె.ఎ. సాల్మన్‌రాజుగారు కార్యదర్శి నివేదిక సమర్పించారు. పిదప ఎయిడెడ్ పాఠశాలల టీచర్లకు ఇతర టీచర్లకువలె హెచ్. ఆర్. ఎ. వర్తింపజేయాలని, ఎయిడెడ్ పాఠశాలలకు ప్రతినెలా పేరోల్‌నుబట్టి గ్రాంటు మంజూరుచేయాలని, ధవళేశ్వరం లూథరన్ హైస్కూలు టీచర్లకు పూర్తిజీతాలిచ్చు ఏర్పాటుచేయాలని వివిధ తీర్మానాలు ఆమోదించాయి.

కృతజ్ఞత : ధవళేశ్వరం, లూథరన్ హైస్కూలు మేనేజిమెంటువారికి రికవరీ ఉన్నందున అక్టోబరు 76నుండి వాయిదాలవారీగా టీచింగ్ గ్రాంటునుండి మినహాయించుచున్నారు. అందువలన టీచర్లకు మూలవేతనం మాత్రమే యిస్తున్నారు. ఆ విషయాన్ని పట్టణ U.T.F. శాఖ కార్యదర్శి ఆ పాఠశాల మేనేజిమెంటుతో చర్చించి టీచర్ల బకాయిలు చెల్లించుటకు రు 10 వేలు వెంటనే మంజూరుకావటానికి కృషిచేశారు. చర్చి అధ్యక్షులు ఇకముందుకూడా తమ పూర్తి సహకారాన్ని వెల్లడించినందుకు వారికి పట్టణ U.T.F. తమ కృతజ్ఞతల్ని తెలియజేస్తున్నది.

రాయవరంసమితి శాఖ : 6-2-77న సమితిశాఖ కార్యవర్గ సమావేశం శ్రీ కె. నరసింహమూర్తిగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వి.సూర్యనారాయణరాజుగారు దానికి హాజరై సందేశమిచ్చారు. పిదప వివిధ సమస్యలపై శ్రీయుతులు కె. బలరామమూర్తి, యం. వెంకట్రావు, పి. జానకిరాం, జి. చిట్టిబాబు, తె. శామ్యూల్, వై. సూర్యనారాయణ, యు. అమ్మిరాజు ప్రభృతులు మాట్లాడారు. తర్వాత శ్రీ యం. సత్యనారాయణమూర్తి (సమితి ఎంప్లాయీస్ కో ఆపరేటివ్ సొసైటీ సెక్రటరీ) మాట్లాడుతూ, 23 వేలు మిస్ ఎప్రోప్రియేషన్‌ను రాబట్టి యీనాటికి నాల్గువేలు వికరాదాయంతో సాఫీగా సొసైటీ నడచుటకు U.T.F. కార్యకర్తలు సహకరించారని వివరించారు. పిదప ప్రధానకార్యదర్శి శ్రీ యన్.వెంకటరత్నం వందన సమర్పణ చేశారు.

ఆకివీడు సమితి: శ్రీ విద్యాశాఖామంత్రి ప॥గో॥జిల్లా ఆకివీడు విచ్చేసిన సందర్భాన సమితి యు.టి.యఫ్ పక్షాన కార్యదర్శి శ్రీ జి. రాఘవరావుగారు సమితి టీచర్లకు, ఎయిడెడ్ టీచర్లకు చెందిన 20 సమస్యల్ని విజ్ఞాపన పత్రరూపంలో సమర్పించి సత్వరంగా వాటిని పరిష్కరింపవలసిందిగా కోరారు.

కృష్ణాజిల్లాశాఖ: ది 22-1-77న యు. టి. యఫ్ కృష్ణా జిల్లాశాఖ తరపున జిల్లా అధికార్లవద్దకు రాయబారం వెళ్ళి ఇటీవల కృష్ణాజిల్లా పరిషత్ సెకండరీస్కూళ్ళలో ప్రభుత్వ ఉత్తరువులకు భిన్నముగా జరిగిన అక్రమ బదిలీల విషయములో న్యాయ విచారణ జరపాలనియు, అందుకు జిల్లాకలెక్టరు అధ్యక్షతన జిల్లాకో ఆర్డినేషన్ మీటింగు యేర్పాటుచేయాలనియు కృష్ణాజిల్లా డి.ఇ.ఒ గారిని, జిల్లాపరిషద్ సెక్రటరీగారిని రిప్రజెంటు చేశారు. ఈ ప్రతినిధి వర్గములో శ్రీయుతులు యం. ఏసురత్నంగారు (జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి), సిహెచ్. శ్రీరాములు (బందరు సమితి కార్యకర్త) గార్లు కలరు. ఫిబ్రవరి నెలలో కోఆర్డినేషన్ మీటింగు ఏర్పాటుచేయుటకు ప్రయత్నించగలమని జిల్లాపరిషత్ సెక్రటరీగారు హామీ యిచ్చారు.

ఎయిడెడ్ టీచర్లకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు బట్వాడా చేయాలని, జగ్గయ్యపేట రేంజిలోని ఆర్.సి.యం పాఠశాలలలో పనిచేస్తున్న శ్రీ జి. వెంకట్రామయ్య, కె. శౌరిగార్లకు గత 15 నెలల జీతభత్యాలు బట్వాడా చేయాలని డి.ఇ.ఒ గారిని కోరుతూ, జిల్లాకలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటుచేయాలని, జిల్లా పరిషత్‌లో జరిగిన అక్రమ బదిలీలను రద్దుచేయాలని కోరుతూ 13-2-77న విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో శ్రీ పి. సోమయ్యగారి అధ్యక్షతన జరిగిన జిల్లాశాఖ కార్యవర్గ విస్తృత సమావేశం తీర్మానించింది.

**కైకలూరు సమితి:** జనవరి 27, 28, 29 తేదీలలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఏసురత్నం సమితి కార్యకర్త శ్రీ పి.డి.విక్టర్‌గార్ల నాయకత్వాన శ్రీయుతులు జి. జకరయ్య, వై. వెంకటేశ్వరరావు, యన్. శౌరి, యస్. జాన్‌మాథ్యూపెల్, బి. సుబ్బారావు, ఎ. కటాచారి, సిహెచ్. ఆరన్, ఎ. ప్రసాదరావు, యన్. కోటేశ్వరరావు, యం. జాన్ చింతయ్యగార్లు దళంగా బయలుదేరి సమితిలోగల వివిధ సెంటర్లను, పాఠశాలల్ని సందర్శించి 70మంది సభ్యుల్ని చేర్పించారు. కార్యకర్తలు ఆ సంఖ్యను ఇప్పటి ముప్పటి చేయాలని ఉత్సాహంతో కార్యక్రమం తీసుకొన్నారు. జిల్లాలో క్రొత్తగా ఉద్యమం వ్యాపిస్తున్న సమితి ఇది.

గన్నవరం సమితిశాఖ: 18-2-77న శ్రీ విద్యాశాఖ మంత్రి గన్నవరం విచ్చేసిన సందర్భాన వారికి కృష్ణాజిల్లా శాఖ తరపున, గన్నవరం సమితిశాఖ తరపున 10 సమస్యలతో కూడిన విజ్ఞప్తి పత్రం సమర్పించబడింది. ఆ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు యం. ఏసురత్నం, పి. శ్రీరాములు, బి. యేసుపాదం, జి. సుబ్బారావు, బి. రాజేంద్రప్రసాద్‌గార్లు ఉన్నారు. సమస్యల్ని పరిశీలింవగలనని, జిల్లాలో ఎయిడెడ్ టీచర్లకు బట్వాడా కావలసిన డిశంబరు, జనవరి గ్రాంట్సు విషయం డి.ఇ.ఒ గారితో మాట్లాడగలనని శ్రీ మంత్రిగారు హామీ ఇచ్చారు. అంతకుముందు 17-2-77న జిల్లాశాఖ పై జీతాల విషయమై డి. ఇ. ఒ గారికి టెలిగ్రాం యిచ్చింది.

సమితి యునైటెడ్ యాక్షన్ కమిటీ తరపున 270 సంతకాలతో ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై స్పెషల్ ఆఫీసర్‌గార్కి మార్చి 2న విజ్ఞాపన పత్రం యిచ్చారు. ఆ ప్రతినిధివర్గంలో సర్వశ్రీ పి.వి. రత్నం, శ్రీ పి. శ్రీరాములు, డి. ప్రేమానందం మొదలగువారు పాల్గొన్నారు.

మొవ్వసమితి: కృష్ణాజిల్లా, మొవ్వసమితిలో జిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పి. సోమయ్యగారు విస్తృత పర్యటన జరిపి 13 సెంటర్ క్లాసులు, 15 హైస్కూళ్ళు దర్శించి జె.సి.టి.ఎ కార్యక్రమాల్ని వివరించారు. సమస్యల సాధనకై యు టి యఫ్ సాగిస్తున్న కృషిని ఉపాధ్యాయుల ముందుంచారు. ఫలితంగా శ్రీకాకుళం, పెడసనగల్లు మంగళాపురం హైస్కూళ్ళలో టీచర్లు సంఘ సభ్యులుగా చేరారు. కొడాలి, గోగినేనిపాలెం, పెడసనగల్లు, భట్ల పెనుమర్రు, మొవ్వ, ఘంటసాల, చినముత్తేవి హైస్కూళ్ళలో విరాళాలిచ్చి యు టి యఫ్ కార్యక్రమాలకు తమ హర్షామోదాలు తెలిపారు.

వింజమూరు సమితి : వింజమూరు సమితి అధికారులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని అందువలన అవి పేరుకొని పోతున్నవని జిల్లాలో పరిషత్తు, అనేక ఇతర సమితులు సి. డి. మొదటి వాయిదా చెల్లింపు జనవరి నెలలోనే జరుపగా, ఆ సమితి అధికారులు మాత్రం ఇంతవరకు చెల్లింపలేదని, అక్టోబర్ 1976 లో పెంచబడిన ఎ. డి. పై ఇంతవరకు చెల్లింపకుండుట దారుణమని, ప్రతినెలా 1 వ తారీఖున జీతాలు చెల్లించాలని జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ యం. పోతురాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కొండాచారిగార్లు కోరుతున్నారు.

## శ్రద్ధాంజలి



ప. గో జిల్లా, మొగల్తూరు సమితిలో యు.టి.యఫ్.యువ కార్యకర్త శ్రీ డి. వెంకట్రాజు 23-1-77 న ఆకస్మికంగా మరణించారు. వీరు యు.టి.యఫ్. కార్యక్రమాలలో అత్యంత ఉత్సాహంగా పాల్గొనేవారు. వీరి మరణం మొగల్తూరు సమితి శాఖకు తీరని లోటు. వీరికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి కుటుంబానికి తమ సంతాప సానుభూతుల్ని తెలియజేస్తూ సమితిశాఖ ఆయనకు జోహార్లు అర్పించుతున్నది.

త్యాజ్యూరు సమితిశాఖ : 27-2-77 న సమితి శాఖ కార్యవర్గ సమావేశం శ్రీ వి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన సత్తెనపల్లిలో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. రామన్న కృషి నివేదిక సమర్పించారు. సభ్యులు చర్చలలో పాల్గొని జె.సి.టి.ఎ. కార్యక్రమాలను దిగ్విజయం చేయటానికి సభ్యత్వ, పత్రికా క్యాంపెయిన్లను పూర్తిచేయటానికి పని విభజన చేసుకొన్నారు. పిదప ఎయిడెడ్ స్కూళ్ళ టీచర్లకు 1976 ఫైనల్ గ్రాంటునందు జరిగిన జీతాల కోతలను నివారించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

## ఐక్య ఉపాధ్యాయ

(వార్తాపత్రికల రిజిస్ట్రేషన్ 4వ ఫారం 8వ నిబంధన ననుసరించి)

1. ప్రచురణస్థలం-విజయవాడ
2. మాసపత్రిక
3. ముద్రాపకునిపేరు-మైనేని వెంకటరత్నం
   జాతి-భారతీయుడు
   చిరునామా ఆకులవారివీధి, విజయవాడ-2.
4. ప్రచురణకర్తపేరు-మైనేని వెంకటరత్నం
   జాతి భారతీయుడు
   చిరునామా-ఆకులవారివీధి, విజయవాడ-2.
5. సంపాదకునిపేరు-మైనేని వెంకటరత్నం
   జాతి-భారతీయుడు
   చిరునామా-ఆకులవారివీధి, విజయవాడ-2.
6. భాగస్వాములు - ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, విజయవాడ-2 పక్షాన నడుపబడుతున్నది.

పైన పేర్కొన్న విషయములన్నియు యథార్థములు.

విజయవాడ
1-3-77

(సం) మైనేని వెంకటరత్నం,
ప్రచురణకర్త.

# ప్రభుత్వ ఉత్తర్వులు

(పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు కుటుంబ నియంత్రణ సౌకర్యముల వర్తింపు)

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

**FAMILY PLANNING PROGRAMME :—** Adoption of incentives/dis-incentives to the Government Servants as well as to the general public to gear up the Family Planning Programm in the State–Orders–Issued–Extension of the orders to teaching staff working in Panchayat Samithis and Zilla Parishads–Orders–Issued.

PANCHAYATI RAJ (ESTT. VI) DEPARTMENT

G. O. Ms. No. 141 Dated 19th February, 1977.

Read the following :–

G. O. Ms. No. 943. Medical and Health Department 27—9—1976.

ORDER:

In the Government Order read above, orders were issued adopting incentives and dis-incentivs to the State Government employees as well to the general public to gear up the Family Planning Programme in the State. The question of adopting similar incentives and dis-incentives to the teaching staff working in Panchayat Samithis and Zilla Parishads in the State has been examined and the Government issue the following orders.

Teaching staff working in Panchayat Samithis and Zilla Parishads :

INCENTIVES :

All the members of the teaching staff working in Panchayat Samithis and Zilla Parishads having two or less living children, who themselves or whose spouses undergo sterlisation operation will be given two advance increments from the date of sterlisation. Those having three or more living children who themselves or their spouses undergo sterlisation operation will be given one advance increments from the date of sterlisation.

DIS-INCENTIVES :

(1) Loans and advances to which such teaching staff are eligible will hereafter be given only to those who have two or less living chiidren and those who have more than two living children only when they or their spouses undergo sterlisation operation.

(2) The teaching staff will not be entitled to any travelling allowance in respect of any child born after 1—9—1977 if he has already got 2 or more living children.

(3) No medical reimbursement charges where they are now eligible for such reimbursement will be paid to any such teaching staff in respect of any child born after 1—2—1977 if he has already got two or more living children.

(4) No educational cash concession where they are now eligible for such concession, will be given to any such teaching staff in respect of any child born after 1—9—1977 if he has already got two or more living children.

(5) No maternity leave will be given to any such female member of the teaching staff if she has already got two living children.

2. Increments as envisaged under the incentives above will be granted on production of a certificate from the Medical Officer not below the rank of Civil Assistant Surgeon.

3. If the Certificate is proved false, the Medical Officer and the teaching staff concerned of the Zilla Parishads and Panchayat Samithis who produce the certificate will be severely dealt with.

4. (i) The increments sanctioned in para I above will not have any effect on one's normal increment as they are a sort of an incentive.

(ii) In case, where the member of the teaching staff has reached the maximum of the scale, he/she wil be given the increment or increments over and above the maximum and it will be treated as personal pay to be reckoned as basic pay for purposes of pension etc.,

(iii) The advanne increment or increments will be allowed from the date of sterlisation only but it would no affect the date of normal increment.

5 All the Collectors and Special Officers of Zilla Parishads and the Special Officers of Panchayat Samithis are requested to adhere to the above instructions scrupulously while sanctioning advance increments to the teaching staff working in Zilla Parishads and Panchayat Samithis and to make necessary entries in the service registers of the teaching staff concerned. They are also requested to bring the contents of this G. O. to the notice of all the members of the teaching staff concerned.

6. The expenditure to be incurred towards grant of incentives detailed in para 1 above shall be met from the grant-in-aid being released by Government towards salaries of the teaching staff

7. These orders shall take effect from 20th August, 1976.

8 This order issues with the concurrence of the Education (TI) Department and Finance and Planning (Expenditure–Educatio ) Department vide their U. O. No. 5108/TI/76–1 Education Department dated 3—1—1977 and U O. No 451/329/EE/77-1 Finance and Planning Department dated 10—2—1977 respectively.

N. K. SETH,
Secretary to Government.

---

( కొన్ని శలవుపై వివరణ 1-9-77 నుండి వర్తింపు )

Government of Andhra Pradesh
Abstract

Family Planning Programme–Adoption of Incentives/disincentives to the Government Servants as well as to the general public to g up the Family Planning Programme in the State– Certain amendment Issued.

Medical and Health Department.

G. O. Rt. No. 125, M & H (D2)

Dated the 27th January, 1977

Read the following :.

from the DM & HS, D. O. No. 1031 43/TBI/76–

G. O. Ms. No. 943, M & H dated 27–9–1976, dated 5—1—1977.

ORDER

The Government direct that the disincentives (item No. 5 in para 2 of the G. O. cited) Viz., " no female Government servant will be given maternity leave if she has already got 2 living children" shall take effect from 1–9–1977.

By order and in the name of the Governor of Andhra Pradesh)

P. Ramakrishna,
Deputy Secretary to Government.

(శాపిరాజు ధర్మసంస్థల పాఠశాలల ప్రభుత్వ స్వాధీనపు ఉత్తర్వు)

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

EDUCATION-Educational Institutions under the Management of Sri Chintalapati Bapiraju Dharma Samastha, Chinanindrakolanu, West Godavari District-Taken over by Government Orders–Issued.

Education Department

G. O. Ms. No. 142. Dated : 25th Feb. 1977,

Read the following :-

1. From the Director of School Education A. P. Hyderabad letter No. 7400/D1/74, Dt. 28—5—1976
2. From Sri Prabhakarjee, President, Sri Chintalapati Bapiraju Dharma Samastha, Lr. dated 13—9—76.

ORDER

Sri Chintalapati Bapiraju Dharma Samstha, Chinanindrakolanu, West Godavari District is maintaining several educational institutions in the Districts of West Godavari, East Godavari, Kurnool, Anantapur and also in Hyderabad city. Numerous and persistent complaints were received by the Government from the employees of the educational institutions run by the Samstha from teacher M. L. Cs. and several other Associations about the mis-management of the educational institutions. In G. O. Ms. No. 551, Education, dated 14—4—1975, Government deputed Sri P. Adinarayana, the then Joint Director of Public Instructions, and at present Director of School Education, to conduct an enquiry into the affairs of the Samstha. The Enquiry Report revealed that the management was not paying salaries of the teachers in full and in time, that the teachers were indiscriminately transferred contrary to the instructions issued by the Government and that proper accounts were not being maintained by the Educational Institutions. Subsequently a Senior Officer of the rank of Joint Director of Public Instruction was appointed as Special Officer vide G. O. Rt. No. 1619, Edn. dated 25—10—1975 to manage the educational institutions under the Samastha and to Submit a report on the following three issues:—

a) Whether the institutions of the Dharma Samastha should be taken over by the Government.
b) Whether they should be handed over to the concerned Zilla Parishads and other local bodies (who are already running educational institutions), or
c) Whether they should be restored to the Dharma Samstha.

The Special Officer, Sri Chintalapati Bapiraju Dharma Samstha submitted his report. Government have examined the report and held discussions with the representatives of the Dharma Samstha. The Dharma Samstha authorities have agreed to the taking over of the educational institutions run by the Samstha by Zilla Parishads, Municipalities or Government as the case may be, vide their letter dated 13—9—76. In the circumstances, Government have decided to hand-over the educational institutions under the management of Sri Ch. Bapiraju Dharma Samstha to the various authorities mentioned below: Accordingly, Government order that the institutions under the management of Sri Ch. Bapiraju Dharma Samstha mentioned in Annexure I to this order shall be taken over and managed by the Government.

3. Government have also decided to hand over with grant-in-aid the general and Oriental Secondary Schools as indicated in the Annexure II to this order for future management to the Municipalities concerned in which the schools are located. Government have also decided to hand over the general and Oriental Secondary Schools with grant-in-aid as indicated in the Annexure III to this order for management by the Zilla Parishads of the districts concerned where the institutions are located. The Zilla Parishads and Municipalities will be required to pass the required resolutions before taking over these institutions.

4. The Government direct that the 110 teaching and non-teaching posts which are not admitted to aid so far according to the report of the Special Officer, Bapi Raju Dharma Samstha, are admitted to aid with effect from the date of issue of these orders as shown in the annexure IV. The additional amount required for this purpose will be included by the Director of School Education in the plan for 1977–78 at the appropriate time.

5. Government also direct that the vacant posts in the educational institutions of the Samstha shall not be filled up and the surplus personnel if any, from the Government/Zilla Parishad/Municipal Schools with uneconomic strength be re-deployed wherever found necessary.

6. The Director of School Education/Director of Higher Education, is requested to issue necessary instructions to the concerned District Educational Officers to take over the educational institutions referred to in para 2 above to be run as Government institutions and hand over, with aid, the institutions mentioned in Annexure–II and III to this order for management by the

Municipalities and Zilla Parishads as the case may be.

7. Government also direct that the three Oriental Colleges i e., (1) L. B. S. Oriental College, Chinanindrakolanu, West Godavari District, (2) C. B. R. Oriental College, Eluru, West Godavari District and (3) C. B. R. Oriental College, Lepakshi, Anantapur District may be entrusted to local committees for future management under the same terms and conditions as mentioned in G. O. Ms. No. 921, Edn. Date 28-9-1976 relating to the management of Degree and Junior Colleges under the Samastha. Director of Higher Bducation is requested to take necessary action in this regard.

8. The expenditure shall be debited to the relevant Sub-heads of account under M. H 277, Education. The Director of School Education, is requested to meet the additional expenditure involved from the provision in the Budjet for 1976-77 and obtain supplementary grant at the appropriate time.

9 The Director of School Education/Director of Higher Education is requested to review the student strength in all the educational institutions taken over from the management of Sri Ch. Bapiraju Dharma samstha during April-May 1977 and these institutions with un-economic strength should be merged with the nearby institutions under the managements Government/ Zilla Parishad/Municipalities as the case may be, after obtaining the orders of the Government

10. The Director of School Education/ Director of Higher Education is requested to take necessary action in regard to the absorption of the existing staff working in the educational institutions under the Samstha referred to in para (2) and taken over by Government service according to the rules in force. The existing staff in the institutions which are handed over to the Zilla Parishads and Municipalities concerned shall be absorbed in the concerred Zilla Parishads/Municipalities, subject to the rules in force.

11. It is reported by the Special Officer, that an amount of Rs. 49 34,583-62 given to the Chintalapati Bapiraju Dharma Samstha over a number of years as grant-in-aid for the management of the educational institutions has not been properly utilised for purpose other than those for which the grant-in-aid has been given and whether any amount has to be recovered from the management of the Chintalapati Bapiraju Dharma Samstha will be considered separately.

12. This order issues with the concurrence of Secretary of Finance & Planning vide U. O. No. 563/FPSP, dated 24-2-1977.

(By order and in the name of the Governor of Andra Pradesh)

C. Srinivasa Sastry,
Secretary to Government.

---

(ఓరియంటల్ కాలేజీ అధ్యాపకులకు రిటయిరుమెంటు వయఃపరిమితి 65 కు పొడిగింపు)

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

Oriental Institutions-Age of retirement of teachers working under private aided managements Re-employment beyond the age of 55 years Orders Issued.

EDUCATION (E1) DEPARTMENT

G. O. Ms. No. 112 Edn. Dated: 14-2-1977

Read:

1. G. O. Ms. No. 584 Edn. Dated 25-5-1976
2. From the Director of Higher Education letter Rc. No 617-K. II-4/76 Dt 6-10-76.

ORDER :

In the Government Order first read above orders have been issued reducing the age of retirement of teachers working in the Colleges under private aided managements to 55 years as in the case of teachers working in private aided managment schools.

2. Aggerieved by these orders, the teachers in non-Government Oriental Schools and Colleges represented to the Government for extension of their services till they attain the age of 60 years on the following grounds·

(a) The Oriental School and Colleges were started only recently and these teachers could not put in the requisite period of service to entitle them for retirement benifits;

(b) because of the nature of the special study required by them, they are to study for long years to acquire the the required level of proficiency in Sanskrit, Vedas etc, and

(c) the Universities have started the required courses of studies only during the last 10-15 years and they could get quallfied only since then.

3. In view of the peculiar circumstances facing these teachers and that adequate teachers are not available in certain subjects connected with Oriental studies and in view of the fact that it will take time to organise the required courses of studies in these subjects for training qualified personnel, Government have reconsidered the matter. In relaxation of the general policy, Government direct that the teachers in the Oriental Institutions be allowed to continue beyond the age of 55 years, with aid till they complete the age of 65 years, subject to their being physically fit. The continuance beyond the normal age of superannuation shall be under re-employment terms and the Pay and allowances during this period shall be regulated accordingly.

4. This order issues with the concurrence of Finance and Planning Department vide their U O No. 452-A/33/Exp. Exn./77-1 dated 14 2-77.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNMENT OF ANDHRA PRADESH)

C. SRINIVASA SASTRY,
Secretary to Governmement.

(హిందీ పండితుల పోస్టు కంటిన్యూ చేయుట)

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

**Hindi Pandits–400 Hindi Pandits' posts created during 1974-75 under Centrally Sponsored Scheme (Fifth Plan) – Further continuance of the posts from 1-11-1976 to 28-2-1977 – Orders – Issued.**

EDUCATION (E 1) DEPARTMENT

G. O. Ms. No. 93 Dated 5-2-1977.

Read the following:

1) G. O. Ms No. 876 Edn, at 8-9-1976
2) From the Director of School Education, Lr. Rc. No. 598-S2/76, at 18-10-1976

ORDER:

Sanction is accorded to the continuance of 400 Hindi Pandits' posts (150 Grade I) Rs. 320-580 and 250 Grade II (Rs. 290-520) as shown in the annexure-I to this order for a further period from 1-11-1976 to 28-2-1977. These posts were last continued in the Government Order first read above. The posts shall carry the usuel allowances admissible under the rule in force.

2. The posts are eligible for 100% Central assistance under Plan. The Director of School Education shall claim central assistance from the Government of India at the appropriate stage after obtaining necessary certificate from the Accountant General Andhra Pradesh about the actual expenditure incurred.

3. The expenditure on continuence of the posts shall be debited to the heads of account shown in the Annexure - II to this order.

4. This order issues with the concurrence of Finance and Planning (Fxpr Edn.) Department, vide their U. O. No. 248 / 187 / EE / 77-1, dated 2-2-1977.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
R.V.KRISHNA, Joint Secretary to Government.

(ఇన్ సర్వీసు టీచర్లకు ప్రమోషన్‌లో ప్రాధాన్యత యివ్వాలి.)

Proceedings of the Director of School Education. A. P. Hyderabad.

Rc. No. 11023/G4/76 Dated 18-9-1976

Subj. Education Secondary. Z P. Hyderabad Dist. clarification Regarding filling up of B Ed.. Assts. Posts by in service teachers Requested Regarding.

Read: 1 from the Dy. Secretary (edun) Z P.Hyd Dist. D. O Lr. No EI/2530/76 dt 10-9-76
2 O. Ms. No. 1946 Edn. Dt. 30 10-68.

With reference to the D. O. Letter cited the Secretary Z. P. Hyderabad district is informed that all the vacancies which ever arise in the cader of B. Ed., Assts. have to be filled in by the inservice teachers only and as per the provisions laid down in G.O. 2nd read above the management has to resort to direct recruitment only, when the in service Qualified teachers are not available.

Regarding mode of promotion of Secondary grade teachers of Z. P. Establishment, Secretary is informed that the Seniority in the cader of Secondary grade teacher has to be taken as criteria but not the date of acquiring B. Ed. Qualifieation for purpose of promotion.

V. V. Sharada H. Rao, for Director of School Edn.

( 14 వ పేజీ నియమ నిబంధనలకు అనుబంధం )

(పుట్టినతేదీ మార్పు దరఖాస్తులు)

ANEXURE I

(Declaration regarding the extract of the date of birth)

I ..............................

Parent/Guardian of ..............................

do Solemnly and Sincerely affirm/Swear that the extract of the date of Birth dated .................. issued by ★ the.............................. relates to my son / daughter / ward only and non else.

Station: Signature/thumb
Date: impression of father/ Mother/guardian

Solemnly affirmed/Sworn this day..................
Before me.

★ The contents of this affidavit / Solemn affirmation have been first truly andible read over to the parent/guardian in.................... language, he she being unacquainted with the language/being blind, who appeared perfectly to understand the same and made his mark there to/ Signed the same in my presence.

Signature and designation of the officer or other person before whom this is affirmed/Sworn

★ Here Stato the office which issued the birth extract.

★★ This has to be used when the deponent is unacqndianted with the languagc of the affidavint or is blind or illiterate

ANNEXURE II

(Decleration regarding the total number of children born to the parent)

I.............................. parent / guardian of .............................. on whose behalf an application has been preferred for the correction of his/her date of birth do herely Solemnly and Sincerely affirm/Swear that the list of children mentioned in the Schedule appended here unto comprises the total number of children born to me/to★ Sri .............................. as on ..................

SCHEDULE

| S N. | Name of the child | Date of birth |
|---|---|---|

Station: Signature/thumb impression of
Date: father/mother/guardian

Solemnly affirmed/Sworn this day ..................
before me.

★★The contents of this affidavit / Solemn declaration have been first truly and andibly read over to the parent/guardian in .................. language, he/she being unacqmainted with the language/being blind, who appeare perfectly to understand the same and made his mark there to/ Signed the same in my presence.

Signature and designation of the officer or other person before whom this is affirmed/Sworn.

★Here state the name of the prrent if the declaration is signed by the gardian

★★This has to be used when the deponent is unacquainted with the language of the affidavit or is blind or illiterate.

# పాఠకుల అభిప్రాయాలు

'మనమూ-మన ఆరోగ్యమూ' శీర్షిక ఎంతో ఉపయోగకరంగా ఉంది. అదే శీర్షిక క్రింద ఆరోగ్యాన్ని గురించిన 'సందేహాలు-సమాధానాలు'కూడా ఉంటే ఇంకా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

కె. శేషయ్య, చేగొమ్మ.

'పాఠ్యగ్రంథాలు-తీరుతెన్నులు' శీర్షికలో 4 వ త. సాం॥ శా॥లో కార్డుల ధరా కవర్ల ధరా పాత ఎడిషన్‌ను బట్టి వ్రాసి ఉంటారు. కాని 75 క్రొత్త ప్రచురణలో అవి సవరింపబడ్డాయి.

ఉపాధ్యాయ బృందం, దొంకరాయి.

'మన రాజ్యం' గేయం బాగుంది. కాని ఆ రూల్సు ఎలిమెంటరీ విద్యకా .... సెకండరీ విద్యకా .... దేనికి వర్తిస్తాయి? మనమూ మన ఆరోగ్యమూ శీర్షికలో కామెర్ల లక్షణాలు-చికిత్స-నివారణోపాయాలు, వేసవి వస్తుంది గనుక ఎలా తట్టుకోవాల్సిందీ వ్రాస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

బి. డి. కె. ఆర్, దొంకరాయి.

ఫిబ్రవరి సంచికలో డబులెమ్మే వ్యంగ్య రచన పత్రిక స్పిరిట్‌ను పెంచింది.

కె. చిన్నారావు, నెల్లిపాక.

పత్రిక నేటి వాస్తవ విషయాల్ని నిర్మొగమాటంగా విపులీకరిస్తూ చైతన్యాన్ని పెంపొందిస్తున్నది.

కె. దుర్గయ్య, కవిటం.

---

## ఉన్నతార్హతలు సంపాదించుకోవటమే పాపమా?

నేను 1955 సం॥లో ఇంటర్మీడియట్ (బి. పి. సి.) చదివి, సెకండరీగ్రేడ్ టీచర్‌గా (54,98½ పోస్టులో) నియుక్తుడనైతిని. అంతకుముందే 1950లో డ్రాయింగ్‌హైయర్ ప్యాసయి యుండుట వలన కొన్నాళ్ళకు డి.యి.ఓ.గారు డ్రాయింగ్ పోస్టులో (42-54 స్కేలు) బదిలీచేశారు. 1-11-56 పిదప నాకు తెలంగాణా సేఫ్ గార్డ్సు ప్రకారం ప్రమోషన్‌కూడా లభించలేదు. 1958లో నేనొక సంవత్సరం 'డ్రాయింగ్ అండ్ మ్యాన్యువల్ టీచర్స్ ట్రైనింగ్' పూర్తిచేసుకోగా మళ్ళీ 54-98½ గ్రేడు లభించింది. ఇది అంతకు పూర్వమే నాకు లభించాల్సిన స్కేలు. ఇదొక అన్యాయం.

తర్వాత నేను శలవుగైకొని ఫైన్ ఆర్ట్సు కాలేజీ, హైద్రాబాదులోచేరి 5 సం॥ల డిప్లొమా పొందితిని. హిందీ యోగ్యతలుకూడా (విశారదవరకు) పెంచుకున్నాను. ఫ్రెంచి భాషలో యోగ్యతాపత్రాలు పొందితిని. 1965లో 'ఎథిక్స్'లో డి. యం. యల్.ఇ.డి. డిప్లొమా (ఢిల్లీనుండి) పొందితిని. 1965లో బి. ఏ. ఇంగ్లీషు లిటరేచర్‌లో ప్యాసయ్యాను. ఇప్పుడు యం. ఏ. అయ్యాను. కాని నా కిచ్చిన ప్రోత్సాహం ఏమిటి? నేను 1964 నుండి 70 వరకూ కేంద్ర విద్యాలయం, సికింద్రాబాద్‌లో 6సం॥లు డిప్యుటేషన్‌పై పనిచేసియుంటిని. 1970లో పేరెంట్ డిపార్టుమెంట్‌కు వచ్చాను. ఆ కాలంలో (1964-70) పేరెంట్ డిపార్టుమెంట్‌లో నా సీనియారిటీని నిర్లక్ష్యంచేసినందునే నాకంటె జూనియర్లు ప్రమోషన్లు (స్కూల్ అసిస్టెంట్స్‌గా) పొందినారు. యఫ్. ఆర్ 113 ప్రకారం ఫారెన్ సర్వీసు నిబంధన ననుసరించి నా లీవ్‌తోపాటు సీనియారిటీకూడా భద్రపరచి యుండవలసింది. కాని అట్లు జరగలేదు. ఇది నామీద జరిగిన మరొక దురన్యాయం.

నాకు 21సం॥ల సర్వీసు పూర్తియైనప్పటికి ఇంకా సెకండరీ గ్రేడ్ స్కేలులోనే ఉన్నాను కనీసం యస్. జి. బి. టి సెలక్షన్ గ్రేడ్‌కూడా లభించలేదు. ప్రస్తుత యోగ్యతల్నిబట్టి నాకు స్కూలు అసిస్టెంట్‌గా, తెలుగుపండితునిగా, అఫీషియేటింగ్ లెక్చరర్‌గా, ఫైన్ ఆర్ట్సు లెక్చరర్‌గా, సీనియర్‌గ్రేడ్ ఆర్టు టీచర్‌గా (480-90॥ గ్రేడులో) ప్రమోషన్ పొందు అర్హతలున్నాయి. కాని ఇప్పటికి కేవలం సెకండరీగ్రేడు స్కేలులోనే ఉన్నాను.

గత సంవత్సరం యం. ఎ. (ఇంగ్లీషులో) IIIశ్రేణియందు ఉత్తీర్ణులైనవారికి ప్రమోషన్ లభించింది. కాని అంతకుముందు ప్యాసయిన నాకు ఆ యోగం లేకపోయింది. డ్రాయింగ్ మాస్టర్ని కావటం దానికి అడ్డంకిగా వచ్చింది. పోనీ 1970 నుండి బి.ఇ.డి ట్రయినింగు పొందుదామనుకుంటే టీచర్లకు ఆ అవకాశంలేదు. మరి మేమేమి పాపం చేశామో!

ఒక టీచర్ కేడర్‌నుండి మరో టీచర్ కేడర్‌కు మారటానికి డ్రాయింగ్ మాస్టర్లకు అర్హతలేవట! యల్.డి.సి.లు, అటెండర్లు టీచర్లుగా మారటానికి వీలున్నదట. మరి ఇదేం వివక్ష! ఇలా మొదట సెకండరీ గ్రేడ్‌టీచర్‌గావుండి మధ్యలో డ్రాయింగ్ మాస్టర్‌గా నియమింపబడుట నా పాలిట శాపమంది. మా శాసన మండలి సభ్యులకు ఎన్ని విన్నపాలు పంపుకున్నా చెవిటివాని ముందు శంఖం వూదినట్లే అయింది.

ఉన్నతార్హతలకు తగిన ప్రోత్సాహంలేదు.
కుంటిరూల్సు సవరించే పరిపాలనలేదు.
అడుగడుగునా ఆటంకాలే!
ఎప్పుడు నాకు ముక్తి?
ఇదీ నా బ్రతుకు సమస్య. వెతలపాలు చేస్తున్న సంకట సమస్య.

పి. యల్. మోహన్
గవర్నమెంటు జూనియర్ కాలేజి, నిజామాబాద్

## బి.ఓ.ఎల్. వారికి గ్రేడ్ I పండిట్ స్కేలు ఇవ్వాలి

మెమో నెం 2156/ యి 3 / 75 5, ఎడ్యు, తేదీ, 2-2-76 ప్రకారం డిప్.ఓ.యల్. పండితులకు 130-230 స్కేలు సాధింపబడినది. దానికి సమానమైన డి. ఏ. మెర్జడ్ స్కేలు రు. 290/- బేసిక్ ప్రకారం నేడు డిప్.ఓ.యల్. పండితులు పొందుతున్నారు.

కాని బి.ఓ.యల్. డిగ్రీ పొందిన వారికికూడ రు. 290/- బేసిక్ స్కేలు మాత్రమే ఇచ్చుచున్నారు. డిప్.ఓ.యల్. తర్వాత 3 సం. చదివి డిగ్రీ పొందిన వారికికూడ అదే స్కేలు ఇచ్చుట న్యాయమా? డిప్. ఓ. యల్. గ్రేడ్ II పండితులకు, బి.ఓ.యల్. గ్రేడ్ I పండితులకు అర్హతలుగ నిర్ణయింపబడెనవి గదా! కాన బి.ఓ.యల్. పండితులకు గ్రేడ్ I పండితుల స్కేలు ఇప్పింప ప్రభుత్వమును కోరుచున్నాను. దానికి సంఘములు కృషి చేయ గోరుతున్నాను.


వై. వి. రమణమూర్తి, చెయ్యేరు.

# KIRAN IS RELIABLE AND NEEDFUL

KIRAN CHIT FUNDS

28-7-37 Main Road
KAKINADA-1.

Fear Details Contact Branch Manager




lished by M. Venkateratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. office
Akularam Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2